VELTHURU TELUGU DAILY

# వెలుతురు

తెలుగు దిన పత్రిక

రంగారెడ్డి, నల్గొండ : గురువారం 25.06.2026
సంపుటి : 08 సంచిక : 16 , పేజీలు : 12 , వెల:రూ . 5/-

SRI SHANTHI PUBLICATIONS PUBLISHED FROM TELANGANA | ANDHRAPRADESH

www.velthuru.com



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారితో మేఘాలయ ముఖ్యమంత్రి కాన్రాడ్ కె. సంగ్మా, మేఘాలయ సీఎం సతీమణి మెహతాబ్ చండీ అగిటోక్ సంగ్మా, ఉప ముఖ్యమంత్రులు స్నియావ్‌భలాంగ్ ధర్ ,ప్రెస్టోన్ టిన్సాంగ్.
హైదరాబాద్ వెలుతురు జూన్ 24:

# తుంగభద్ర జలాలపై కేంద్రం జోక్యం చేసుకోవాలి: సీఎం రేవంత్ రెడ్డి

- తెలంగాణ వాటా 15.9 టీఎంసీలు రావడం లేదు
- తుంగభద్ర బోర్డును పటిష్టం చేయాలని కేంద్రానికి విజ్ఞప్తి

**హైదరాబాద్ వెలుతురు జూన్ 24:**



తుంగభద్ర జలాల్లో తెలంగాణకు రావాల్సిన నికర వాటా నీటిని పూర్తిస్థాయిలో వినియోగించుకునేందుకు, భాగస్వామ్య రాష్ట్రాల మధ్య సమన్వయం సాధించేందుకు కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకోవాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి కోరారు. తుంగభద్ర డ్యామ్, నది ప్రవాహం నుంచి తెలంగాణకు హక్కుగా 15.9 టీఎంసీల నీరు రావాల్సి ఉండగా, ప్రస్తుతం ఐదు నుంచి ఆరు టీఎంసీలకు మించి అందడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు.జలసౌధలో బుధవారం తుంగభద్ర ప్రాజెక్టు, రాజోలిబండ డైవర్షన్ స్కీమ్ (ఆర్డీఎస్), అంతర్రాష్ట్ర జల వివాదాలపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో ముఖ్యమంత్రి మాట్లాడారు. మూడు రాష్ట్రాల భాగస్వామ్యం ఉన్న నేపథ్యంలో కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ) ఆధ్వర్యంలో తుంగభద్ర బోర్డును మరింత పటిష్టం చేసి, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల నీటి వాటాల సమర్థ వినియోగానికి చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఆర్డీఎస్ కింద జోగులాంబ గద్వాల జిల్లాలోని 75 గ్రామాలకు చెందిన 83,987 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందాల్సి ఉందన్నారు. అయితే పలు సమస్యల కారణంగా ఆశించిన మేర నీటి వినియోగం జరగడం లేదని పేర్కొన్నారు.ఆర్డీఎస్ ఆనకట్ట ప్రమాదకర స్థితిలో ఉందని, భద్రతాపరంగా చేపట్టాల్సిన పనులను అత్యవసరంగా గుర్తించాలని అధికారులను ఆదేశించారు. రాజోలిబండ డైవర్షన్ కెనాల్ ఆధునికీకరణ కోసం తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే రూ.59 కోట్లు డిపాజిట్ చేసినప్పటికీ పనులు పూర్తి కాలేదన్నారు. ప్యాకేజీ-1, ప్యాకేజీ-2 పనులు ఇంకా ప్రారంభం కాకపోగా, ప్యాకేజీ-3, ప్యాకేజీ-4 పనులు మాత్రమే పూర్తయ్యాయని అధికారులు వివరించారు.నిలిచి పోయిన మొదటి రెండు ప్యాకేజీల పనులను వెంటనే చేపట్టాలని, కేంద్ర జలశక్తి మంత్రి ఆధ్వర్యంలో మూడు రాష్ట్రాల ముఖ్యమంత్రులతో జరగనున్న సమావేశంలో ఈ అంశాన్ని ప్రధానంగా ప్రస్తావించాలని నిర్ణయించారు.ఆర్డీఎస్ వద్ద తెలంగాణ భూభాగం వైపు భారీగా పూడిక పేరుకుపోవడంతో నీటి మళ్లింపు ఆశించిన స్థాయిలో జరగడం లేదని ఇంజినీర్లు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు.

▶ మిగతా 9లో



2

## అంగరంగ వైభవంగా బోనాలు నిర్వహించాలి

- బోనాల నిర్వహణకు ప్రభుత్వం 20 కోట్లు మంజూరు
- తెలంగాణ అంటే బోనాలు.. బోనాలు అంటే తెలంగాణ
- అధికారులు సమన్వయంతో కలిసి పని చేయాలి.
- బోనాల ఉత్సవాలను భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఘనంగా నిర్వహించాలి :
- హైదరాబాద్ ఇన్చార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్

## భారత్ సుంకాలపై ట్రంప్ అసహనం

- కొత్త పుస్తకంలో ఆసక్తికర వివరాలు
- సొంత అధికారులపైనే ఆగ్రహం
- భారత్ గణాంకాలపై అభ్యంతరం
- 'తప్పుడు సమాచారం' అంటూ వ్యాఖ్యలు
- వాణిజ్య మంత్రితో వాగ్వాదం
- చైనాపైనా ట్రంప్ అసంతృప్తి

2

## రేవంత్ రెన్యువల్ సీఎం



2

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- సత్తుపల్లిలో కేటీఆర్ విమర్శలు
- కాంగ్రెస్ పాలనపై ధ్వజం
- కేసీఆర్‌కే ప్రజల మద్దతు
- ఢిల్లీ పర్యటనలపై ప్రశ్నలు

## ఎస్ఐఆర్‌పై నిర్లక్ష్యాన్ని సహించను

- నేతలు, క్యాడర్ కు సీఎం సీరియస్ వార్నింగ్
- పని చేయకపోతే చర్యలు
- పది రోజుల గడువు
- గ్రామస్థాయిలో ప్రచారం
- సర్పంచ్‌లకూ బాధ్యతలు
- బూత్ స్థాయిలో అప్రమత్తత
- ఓటర్ల హక్కుల పరిరక్షణ
- ఓటు తొలగింపులపై ఆందోళన
- పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం
- ప్రత్యేక సవరణపై ఫోకస్



2

**హైదరాబాద్ వెలుతురు జూన్ 24:**

రాష్ట్రంలో ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం (ఎస్ఐఆర్) ప్రారంభానికి ముందు కాంగ్రెస్ పార్టీ పూర్తిస్థాయిలో అప్రమత్తమైంది. ఓటరు జాబితా ప్రక్రియను అత్యంత కీలకంగా పరిగణిస్తూ పార్టీ శ్రేణులు గ్రామస్థాయి నుంచి బూత్ స్థాయి వరకు చురుకుగా పనిచేయాలని నాయకత్వం స్పష్టం చేసింది.

## మాదకద్రవ్యాల రహిత తెలంగాణకు సమిష్టి కృషి

- డ్రగ్ ఫ్రీ తెలంగాణే లక్ష్యం... గవర్నర్‌తో మంత్రి అడ్లూరి కీలక భేటీ"
- నషా ముక్త్ భారత్ అభియాన్, వృద్ధుల సంక్షేమం, దివ్యాంగుల సాధికారతపై
- గవర్నర్ శ్రీ శివ్ ప్రతాప్ శుక్లతో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కీలక చర్చలు

▶ మిగతా 2లో

## ప్రజా సమస్యలపై మంత్రి పొన్నం స్పందన

- ఇందిరా భవన్‌లో ముఖాముఖి
- ప్రజల నుంచి వినతుల స్వీకరణ
- భూ సమస్యలపై దృష్టి
- డబుల్ బెడ్‌రూమ్ ఫిర్యాదుల పరిశీలన
- అధికారులకు తక్షణ ఆదేశాలు

9

## రూ.వెయ్యి కోట్ల భూమిని కాపాడిన హైడ్రా



9

- ఐటీ కారిడార్ ఖానామెట్‌లో హైడ్రా యాక్షన్ 5 ఎకరాల ప్రభుత్వ భూమి స్వాధీనం
- ఆక్రమణలపై ఉక్కుపాదం తాత్కాలిక నిర్మాణాల తొలగింపు
- ఫెన్సింగ్ వేసిన హైడ్రా ప్రభుత్వ భూమిగా బోర్డుల ఏర్పాటు

## ఎల్‌పీఏఐ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించిన కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

**న్యూఢిల్లీ, వెలుతురు జూన్ 24, 2026:**

కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి శ్రీ బండి సంజయ్ కుమార్ బుధవారం సాయంత్రం న్యూఢిల్లీలోని లోక్ నాయక్ భవన్‌లో ఉన్న ల్యాండ్ పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎల్‌పీఏఐ) ప్రధాన కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఎల్‌పీఏఐ ఛైర్మన్ శ్రీ జయంత్ సింగ్, కేంద్ర హోం మంత్రిత్వ శాఖ బోర్డర్ మేనేజ్మెంట్ , జాయింట్ సెక్రటరీ శ్రీ పసుమి బసు, ఎల్‌పీఏఐ సభ్యురాలు



(ఫైనాన్స్) శ్రీమతి రేఖా రాయ్కర్ కుమారి మంత్రికి స్వాగతం పలికారు.ఎల్‌పీఏఐ ఛైర్మన్ జయంత్ సింగ్ సంస్థ కార్యకలాపాలు, గత కొన్నేళ్లలో సాధించిన పురోగతి, అంతర్జాతీయ సరిహద్దుల్లో సమగ్ర చెక్‌పోస్టుల (ఐసీపీలు) అభివృద్ధి మరియు నిర్వహణలో సంస్థ నిర్వహిస్తున్న బాధ్యతల గురించి వివరించారు.మంత్రి బండి సంజయ్ కుమార్ ఎల్‌పీఏఐ ప్రధాన కార్యాలయంలో ప్రదర్శించిన వివిధ సమగ్ర చెక్‌పోస్టుల నమూనాలను పరిశీలించారు.

▶ మిగతా 9లో

## నిరుద్యోగులపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉందా? : ఏలేటి మహేశ్వర్‌రెడ్డి

- ఉద్యోగాలపై బీజేపీ ప్రశ్నలు
- ఖర్చుల ప్రాధాన్యంపై విమర్శలు
- ఉద్యోగాలపై బీజేపీ ప్రశ్నలు
- ఖర్చుల ప్రాధాన్యంపై విమర్శలు

9

## ధర్మపురి విద్యా అభివృద్ధికి HAL చేయూత

- CSR నిధులతో రూ.10 కోట్ల డిగ్రీ కళాశాల నిర్మాణం
- సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కృషికి ఫలితం

9

**హైదరాబాద్, వెలుతురు జూన్ 24:**

జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గంలో ఉన్నత విద్యా అవకాశాల విస్తరణకు మరో కీలక అడుగు పడింది.

## అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు: మంత్రి జూపల్లి



9

## విద్యార్థులను అభినందించిన గవర్నర్

- 'ఏక్ పెడ్ మా కే నామ్'లో భాగస్వామ్యం
- లోక్ భవన్‌లో మొక్క నాటిన గవర్నర్
- అంగన్‌వాడీ కేంద్రం సందర్శన
- విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ
- ప్రతిభావంతులకు ప్రత్యేక అభినందనలు

**హైదరాబాద్ వెలుతురు జూన్ 24:**



'ఏక్ పెడ్ మా కే నామ్' కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని పిలుపునిచ్చారు.

## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్ రావు తో మెర్ల వీరయ్య చౌదరి భేటీ

**హైదరాబాద్ వెలుతురు జూన్ 24:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రోటోకాల్, ప్రజాసంబంధాల సలహాదారు హర్కర వేణుగోపాల్ రావును తూర్పు గోదావరి జిల్లా వేలంగి గ్రామానికి చెందిన మాజీ సమితి అధ్యక్షుడు మెర్ల వీరయ్య చౌదరి బుధవారం సచివాలయంలోని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా మెర్ల వీరయ్య చౌదరిని హర్కర వేణుగోపాల్ రావు శాలువాతో సత్కరించి అభినందించారు. ప్రజాసేవా రంగంలో ఆయన అందించిన సేవలను కొనియాడారు. అనంతరం సామాజిక అంశాలు, ప్రజా సేవకు సంబంధించిన పలు విషయాలపై ఇరువురు స్నేహపూర్వకంగా చర్చించారు.



# అంగరంగ వైభవంగా బోనాలు నిర్వహించాలి

**హైదరాబాద్ వెలుతురు జూన్ 24:**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత రాష్ట్ర ప్రభుత్వం బోనాల పండుగకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, విశ్వాసాలు, ఆధ్యాత్మిక వారసత్వానికి ప్రతీకగా నిలిచిన బోనాల ఉత్సవాలను ఈ ఏడాది మరింత ఘనంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు. జూలై 16 నుంచి ఆగస్టు 13 వరకు హైదరాబాద్ జిల్లా, రంగారెడ్డి, మేడ్చల్–మల్కాజిగిరి జిల్లాల్లో దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్న బోనాల ఉత్సవాల ఏర్పాట్లపై బుధవారం జూబ్లీహిల్స్‌లోని డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలోని దాశరథి ఆడిటోరియంలో వివిధ శాఖల అధికారులతో నిర్వహించిన ఉన్నతస్థాయి సమీక్ష సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ బోనాలు కేవలం ఒక మతపరమైన పండుగ మాత్రమే కాదని, తెలంగాణ ఆత్మను ప్రతిబింబించే సాంస్కృతిక చిహ్నమని అన్నారు. ఆషాఢ మాసం సందర్భంగా రాష్ట్రం నలుమూలల నుంచి లక్షలాది మంది భక్తులు హైదరాబాద్‌కు తరలివస్తారని, అమ్మవారి దర్శనం కోసం వివిధ దేవాలయాలను సందర్శిస్తారని చివరి భక్తునికి కూడా అమ్మవారి దర్శనాన్ని కల్పించాలని దేవదాయ శాఖ అధికారులను మంత్రి ఆదేశించారు . బోనాలు, గణేష్ ఉత్సవాలు, రంజాన్, మొహర్రం వంటి భారీ మతపరమైన, సాంస్కృతిక కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించిన అనుభవం హైదరాబాద్ యంత్రాంగానికి ఉందని, అదే సమన్వయం, ప్రణాళిక, అంకితభావంతో బోనాల ఉత్సవాలను నిర్వహించాలని సూచించారు. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, మంత్రులు, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు, లక్షలాది మంది భక్తులు వివిధ కార్యక్రమాల్లో పాల్గొనే అవకాశం ఉన్నందున అన్ని శాఖలు తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు.బోనాల ఉత్సవాల నిర్వహణ కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.20 కోట్లు కేటాయించిందని మంత్రి తెలిపారు.ఆలయాలకు ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వం నిరంతరం పెంచుతూ వస్తోందని పేర్కొన్నారు. 2021లో 1,028 ఆలయాలకు, 2022 మరియు 2023లో చెరో 1,073 ఆలయాలకు, 2024లో 1,253 ఆలయాలకు, 2025లో రికార్డు స్థాయిలో 3,026 ఆలయాలకు రూ.5.80 కోట్ల ఆర్థిక సహాయం అందించిందన్నారు. అర్హత కలిగిన ఆలయాల గుర్తింపు ప్రక్రియ పారదర్శకంగా ఉండాలని, భక్తుల రద్దీ, ఆలయ అవసరాలు, స్థానిక పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని సహాయం అందించాలని హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా యంత్రాంగాలకు, దేవాదాయ శాఖ అధికారులకు సూచించారు.భక్తుల సౌకర్యాలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని స్పష్టం చేసిన మంత్రి, ప్రధాన ఆలయాల వద్ద నిరంతర విద్యుత్ సరఫరా, ప్రత్యేక విద్యుద్దీపాలంకరణలు, పుష్పాలంకరణలు, తాగునీటి సౌకర్యం, ప్రసాదాల పంపిణీ, పారిశుద్ధ్య నిర్వహణ, క్యూ లైన్లు, సీసీ కెమెరాల పర్యవేక్షణ, వైద్య శిబిరాలు, అత్యవసర స్పందన వ్యవస్థలు, అగ్నిమాపక భద్రతా ఏర్పాట్లు సమగ్రంగా ఉండాలని ఆదేశించారు. మహిళల ఉచిత బస్సు ప్రయాణ పథకాన్ని వినియోగించుకునే భక్తుల సంఖ్య అధికంగా ఉండే అవకాశమున్నందున టీజీఎస్ఆర్టీసీ ప్రత్యేక బస్సు సర్వీసులు నడపాలని సూచించారు.

గోల్కొండ, బాల్కంపేట, ఉజ్జయిని మహంకాళి, సబ్జీ మండి, అక్కన్న మాదన్న ఆలయాల వద్ద అధిక సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున పోలీసులు, ట్రాఫిక్, ఇంటెలిజెన్స్, జీహెచ్ఎంసీ, ఇతర పౌర శాఖలు సమగ్ర భద్రతా, ట్రాఫిక్ నియంత్రణ, జనసమ్మర్థ నిర్వహణ ప్రణాళికలను సిద్ధం చేయాలని ఆదేశించారు. మహిళా భక్తులు, విధుల్లో పాల్గొనే మహిళా సిబ్బంది భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని, ముందస్తు ప్రణాళికల ద్వారా సాధారణ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని సూచించారు.బోనాల పండుగ విశిష్టత, చరిత్ర, సంప్రదాయాలు, కార్యక్రమాల షెడ్యూల్, ట్రాఫిక్ ఆంక్షలు, ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలపై విస్తృత ప్రచారం నిర్వహించాలని సమాచార, పౌర సంబంధాల శాఖను మంత్రి ఆదేశించారు. బోనాల విశిష్టతపై ప్రసార మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం గావించాలని సూచించారు. ఉత్సవాల నిర్వహణ సందర్భంగా అధికారులందరూ సమన్వయంతో కలిసి పనిచేయాలని మంత్రి సూచించారు. గోల్కొండ బోనాల చారిత్రక ప్రాధాన్యతను ప్రస్తావిస్తూ, ఆషాఢ మాసం సందర్భంగా గోల్కొండ కోటను సందర్శించే భక్తులకు పురావస్తు శాఖ ఉచిత ప్రవేశాన్ని కొనసాగించాలని మంత్రి సూచించారు. తెలంగాణ సంస్కృతి, విశ్వాసాలకు ప్రతీకగా నిలిచిన బోనాల ఉత్సవాలను శాంతియుతంగా, భక్తిపూర్వకంగా, వైభవోపేతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు, ఆలయ కమిటీలు, ప్రజాప్రతినిధులు, ప్రజలు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.జూలై 16 నుంచి ఆగస్టు 13 వరకు నిర్వహించనున్న బోనాల ఉత్సవాల్లో భాగంగా జూలై 16న గోల్కొండ శ్రీ జగదాంబ మహంకాళి దేవస్థానంలో జాతర తో ఉత్సవాలు ప్రారంభమవుతాయి. ఆషాఢ మాసంలోని ఐదు గురువారాలు, నాలుగు ఆదివారాల్లో గోల్కొండలో జాతర ఉత్సవాలు నిర్వహించబడతాయి మరియు రాష్ట్ర ప్రభుత్వం జూలై 16న పట్టు వస్త్రం సమర్పించనుంది. జూలై 21న బాల్కంపేట శ్రీ ఎల్లమ్మ పోచమ్మ దేవాలయంలో కళ్యాణోత్సవం, పట్టు వస్త్రాల సమర్పణ, జూలై 22న రథోత్సవం జరుగుతాయి. ఆగస్టు 2న సికింద్రాబాద్ శ్రీ ఉజ్జయిని మహంకాళి దేవాలయంలో ప్రధాన బోనాల ఉత్సవాలు, పట్టు వస్త్రాల సమర్పణ నిర్వహించబడగా, ఆగస్టు 3న రంగం కార్యక్రమం, అంబారీ ఊరేగింపు నిర్వహించబడతాయి. ఆగస్టు 9న ఇతర ప్రధాన ఆలయాల్లో ప్రభుత్వ తరపున పట్టు వస్త్రాల సమర్పణ జరగనుంది. అదే రోజు సబ్జీ మండి, కార్వాన్ ప్రాంతాల్లో బోనాల ఉత్సవాలు నిర్వహించబడగా, ఆగస్టు 10న హరిబౌలిలోని శ్రీ అక్కన్న మాదన్న మహంకాళి దేవాలయంలో ఉత్సవాలు నిర్వహించబడతాయి. ఉత్సవాల కాలమంతా ఘటోత్సవం, బోనం సమర్పణ, తొట్టెల ఊరేగింపులు, పోతురాజు విన్యాసాలు, శివసత్తుల కార్యక్రమాలు, రంగం, తదితర సాంప్రదాయ కార్యక్రమాలు నిర్వహించబడతాయి.

అంతకుముందు దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ వర్చువల్ విధానంలో సమావేశంలో పాల్గొని అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి బోనాలఉత్సవాలను విజయవంతం చేయాలని సూచించారు. అనంతరం మైనారిటీల సంక్షేమ, ప్రభుత్వ రంగ సంస్థల శాఖ మంత్రి మహమ్మద్ అజారుద్దీన్ మాట్లాడుతూ ఈ చారిత్రాత్మక, ఆధ్యాత్మిక ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు పకడ్బందీ ప్రణాళికలు, సమర్థవంతమైన అమలు అవసరమని అన్నారు. రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్, మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కూడా సమావేశంలో బోనాల విశిష్టత గురించి మాట్లాడారు.

సమావేశంలో దేవాదాయ శాఖ ప్రధాన కార్యదర్శి శైలజా రామయ్యర్, దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, డీజీపీ సీవీ ఆనంద్, ట్రాఫిక్ జాయింట్ కమిషనర్ జోయెల్ డేవిస్, హెచ్ఎండీఏ మెట్రోపాలిటన్ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్, మేడ్చల్–మల్కాజిగిరి మున్సిపల్ కమిషనర్ సృజన, టీజీఎన్‌పీడీసీఎల్ మేనేజింగ్ డైరెక్టర్ జితేష్ వి. పాటిల్, తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ గౌతమి, హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బీ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ మయాంక్ మిట్టల్, సమాచార పౌరసంబంధాల శాఖ కమిషనర్ జి ముకుంద రెడ్డి, భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ ఏనుగు నర్సింహారెడ్డి, అగ్నిమాపక శాఖ డైరెక్టర్ జనరల్ వై. నాగిరెడ్డి, రోడ్లు భవనాల శాఖ, రవాణా, టీజీఎస్ఆర్టీసీ, వైద్య ఆరోగ్య, రెవెన్యూ, దేవాదాయ శాఖల అధికారులు, ఉమ్మడి ఆలయ కమిటీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# భారత్ సుంకాలపై ట్రంప్ అసహనం

- సుంకాలే ప్రధాన వివాదం
- వ్యవసాయ రంగంపై పాత విమర్శలు
- ఆటోమొబైల్ దిగుమతుల ప్రస్తావన
- వాణిజ్య యుద్ధానికి దారితీసిన అంశం

**అమెరికా వెలుతురు జూన్ 24:**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్ విధిస్తున్న దిగుమతి సుంకాల అంశాన్ని ఎంత సీరియస్‌గా తీసుకున్నారో తాజాగా వెలుగులోకి వచ్చిన ఒక పుస్తకం వెల్లడించింది. విదేశీ దేశాలు అమెరికా ఉత్పత్తులపై విధిస్తున్న సుంకాలకు సంబంధించిన వివరాలను సమీక్షించే సమయంలో, భారత్‌పై అందించిన గణాంకాలు వాస్తవ పరిస్థితిని ప్రతిబింబించడం లేదని భావించిన ట్రంప్.. తన సొంత అధికారులపైనే తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసినట్లు ఆ పుస్తకంలో పేర్కొన్నారు.ఇటీవల విడుదలైన 'రెజీమ్ ఛేంజ్' అనే పుస్తకంలో ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు చోటు చేసుకున్నాయి. అధ్యక్ష పదవిని చేపట్టిన అనంతరం అమెరికా వాణిజ్య ప్రతినిధి కార్యాలయం వివిధ దేశాలు అమెరికా వస్తువులపై విధిస్తున్న సుంకాల వివరాలను ట్రంప్‌కు సమర్పించినట్లు అందులో వెల్లడించారు.అయితే ఆ గణాంకాల్లో భారత్ అమెరికా ఉత్పత్తులపై విధిస్తున్న సుంకాలు తక్కువగా చూపించారని ట్రంప్ భావించినట్లు పుస్తక రచయిత పేర్కొన్నారు. భారత్ వాస్తవానికి అమెరికా వస్తువులపై చాలా అధిక సుంకాలు విధిస్తోందని, అందిస్తున్న సమాచారం పూర్తి స్థాయిలో లేదని ట్రంప్ అభ్యంతరం వ్యక్తం చేసినట్లు వివరించారు.ఈ అంశంపై అమెరికా వాణిజ్య మంత్రి హోవార్డ్ లుట్నిక్ వివరణ ఇవ్వడానికి ప్రయత్నించినప్పటికీ, అందించిన గణాంకాలను ట్రంప్ అంగీకరించలేదని పుస్తకంలో ప్రస్తావించారు. భారత్, చైనా వంటి దేశాల సుంకాల విధానాలపై సమగ్ర సమాచారం అందడం లేదని, అసలు పరిస్థితి కంటే తక్కువగా చూపుతున్నారని ట్రంప్ అభిప్రాయపడినట్లు పేర్కొన్నారు.ఆ సమయంలో అమెరికా వాణిజ్య విధానాలను మరింత కఠినతరం చేసే దిశగా వైట్ హౌస్‌లో చర్చలు జరుగుతున్నాయని తెలుస్తోంది. విదేశీ దిగుమతులపై అధిక సుంకాలు విధించే ప్రతిపాదనలను ట్రంప్ బృందం పరిశీలిస్తున్న సమయంలో ఈ సంఘటన చోటుచేసుకున్నట్లు పుస్తకం వెల్లడించింది.భారత్‌పై ట్రంప్ గతంలో కూడా పలుమార్లు విమర్శలు చేశారు. ముఖ్యంగా అమెరికా వస్తువులకు భారత మార్కెట్లో తగిన అవకాశాలు లభించడం లేదని, అధిక దిగుమతి సుంకాలు అడ్డంకిగా మారుతున్నాయని ఆయన వాదించారు. భారత్‌ను "హై టారిఫ్ కంట్రీ"గా అభివర్ణిస్తూ అనేక సందర్భాల్లో వ్యాఖ్యలు చేశారు.వ్యవసాయ ఉత్పత్తులపై భారత్ అమలు చేస్తున్న సుంకాల వ్యవస్థను కూడా ట్రంప్ గతంలో ప్రస్తావించారు. అమెరికా రైతుల ఉత్పత్తులకు భారత మార్కెట్లో సమాన అవకాశాలు లభించడం లేదని, కొన్ని వస్తువులపై అమలులో ఉన్న సుంకాలు అధికంగా ఉన్నాయని అభ్యంతరం వ్యక్తం చేశారు.

# రేవంత్ రెన్యువల్ సీఎం

- రైతుబంధుపై అసంతృప్తి
- ఉద్యోగాల భర్తీలో వైఫల్యమని ఆరోపణ
- అన్ని వర్గాలు ఇబ్బందుల్లోనే
- అక్రిడిటేషన్ల అంశంపై ఆగ్రహం
- బీఆర్ఎస్ శ్రేణులకు సూచనలు
- మళ్లీ కేసీఆర్ రావాలని ప్రజలు అనుకుంటున్నారన్న కేటీఆర్

**ఖమ్మం జిల్లా వెలుతురు జూన్ 24:**

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ తీవ్ర విమర్శలు గుప్పించారు. రేవంత్‌రెడ్డి రెగ్యులర్ ముఖ్యమంత్రి కాదని, "రెన్యువల్ సీఎం" అని వ్యాఖ్యానించారు. రాష్ట్ర ప్రజలు మళ్లీ కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని, కాంగ్రెస్ పాలనపై అన్ని వర్గాల్లో అసంతృప్తి పెరుగుతోందని అన్నారు. ఖమ్మం జిల్లా సత్తుపల్లి పర్యటన సందర్భంగా పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ఆయన మీడియాతో మాట్లాడారు.

కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రాష్ట్రం ఇబ్బందుల్లో పడుతుందని కేసీఆర్ గతంలోనే హెచ్చరించారని కేటీఆర్ గుర్తుచేశారు. బీఆర్ఎస్ ఓటమి వల్ల రాష్ట్రం నష్టపోయిందని, ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలు అదే విషయాన్ని నిరూపిస్తున్నాయని వ్యాఖ్యానించారు. తెలంగాణలో ఎక్కడికి వెళ్లినా ప్రజలు కాంగ్రెస్ పాలనపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారని, మళ్లీ కేసీఆర్ పాలన రావాలని కోరుకుంటున్నారని చెప్పారు.

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తరచూ ఢిల్లీ పర్యటనలు చేస్తున్నారని పేర్కొన్న కేటీఆర్, ఇప్పటివరకు అనేకసార్లు ఢిల్లీ వెళ్లి రాష్ట్రానికి ఏం సాధించారో చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం కేంద్రం నుంచి తీసుకొచ్చిన ప్రత్యేక నిధులు, ప్రాజెక్టులు ఏమిటో ప్రజలకు వివరించాలని అన్నారు.

రాష్ట్రంలో రైతుల పరిస్థితి ఆశాజనకంగా లేదని కేటీఆర్ ఆరోపించారు. రైతుబంధు పథకం అమలులో ప్రభుత్వం పూర్తి స్థాయిలో చిత్తశుద్ధి చూపడం లేదని విమర్శించారు. రైతులకు అందాల్సిన ప్రయోజనాలు ఆలస్యమవుతున్నాయని, వ్యవసాయ రంగంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని సూచించారు.

నిరుద్యోగ యువతకు ఉద్యోగాల కల్పనలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని కేటీఆర్ ఆరోపించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా యువతను నిరాశపరుస్తోందని అన్నారు. ఉద్యోగాల భర్తీ ప్రక్రియ ఆశించిన స్థాయిలో ముందుకు సాగడం లేదని విమర్శించారు.

ప్రస్తుతం రాష్ట్రంలో ఏ వర్గాన్ని తీసుకున్నా అసంతృప్తితోనే ఉందని కేటీఆర్ పేర్కొన్నారు. రైతులు, నిరుద్యోగులు, ఉద్యోగులు, మహిళలు, వ్యాపారులు ఇలా అన్ని వర్గాల ప్రజలు ప్రభుత్వ తీరుపై ప్రశ్నలు లేవనెత్తుతున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల అంచనాలను అందుకోవడంలో వెనుకబడిందని విమర్శించారు.

సత్తుపల్లి ప్రాంతానికి చెందిన విలేకరులకు అక్రిడిటేషన్ల విషయంలో అన్యాయం జరిగిందని కేటీఆర్ ఆరోపించారు. జిల్లా స్థాయి గుర్తింపులు ఇవ్వాల్సిన వారికి మండల స్థాయి అక్రిడిటేషన్లు జారీ చేయడం సరికాదని అన్నారు. జర్నలిస్టుల సమస్యల పట్ల ప్రభుత్వం మరింత సానుకూలంగా వ్యవహరించాలని సూచించారు.

ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలను ప్రస్తావించిన కేటీఆర్, కల్లూరు మున్సిపాలిటీలో బీఆర్ఎస్ విజయం సాధించే పరిస్థితి ఉందని, సత్తుపల్లిలో కూడా స్వల్ప ఓట్ల తేడాతో అవకాశం చేజారిందని పేర్కొన్నారు. అయితే ఎన్నికల ఫలితాలను పార్టీ శ్రేణులు సమతుల్యంగా తీసుకోవాలని సూచించారు.

గెలిచినప్పుడు అతిగా సంబరాలు చేసుకోవద్దని, ఓడినప్పుడు నిరాశ చెందవద్దని కార్యకర్తలకు కేటీఆర్ సూచించారు. ప్రజల మధ్య నిరంతరం ఉండి పార్టీని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. రాజకీయాల్లో గెలుపోటములు సహజమని, వాటిని అధిగమిస్తూ ముందుకు సాగాలని అన్నారు.

తెలంగాణ రాష్ట్ర నిర్మాణం తర్వాత తొలి పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం అభివృద్ధికి బలమైన పునాదులు వేసిందని కేటీఆర్ పేర్కొన్నారు. రాష్ట్రంలో మళ్లీ అభివృద్ధి వేగం పెరగాలంటే కేసీఆర్ నాయకత్వం అవసరమని ప్రజలే చెబుతున్నారని అన్నారు. తెలంగాణ ప్రయోజనాల కోసం బీఆర్ఎస్ పోరాటం కొనసాగుతుందని, ప్రజల సమస్యలపై పార్టీ గళం వినిపిస్తూనే ఉంటుందని స్పష్టం చేశారు.

# ఎస్ఐఆర్‌పై నిర్లక్ష్యాన్ని...

(మొదటి పేజీ తరువాయి)

ఈ నేపథ్యంలో నిర్వహించిన విస్తృత స్థాయి ఆన్‌లైన్ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ తెలంగాణ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సావంత్, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, నియోజకవర్గ ఇన్‌ఛార్జులు పాల్గొన్నారు.సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పార్టీ నేతలకు స్పష్టమైన సందేశం ఇచ్చారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో నిర్లక్ష్యం ప్రదర్శించే వారికి ఎలాంటి మినహాయింపులు ఉండబోవని హెచ్చరించారు. పార్టీకి నష్టం కలిగించే విధంగా వ్యవహరించే వారిని చూస్తూ ఊరుకునే పరిస్థితి లేదని పేర్కొన్నారు. బాధ్యతలు అప్పగించిన తర్వాత కూడా ఆశించిన స్థాయిలో పని చేయని వారికి కొంత సమయం ఇచ్చి పరిస్థితిని సమీక్షిస్తామని, అయినా మార్పు కనిపించకపోతే వారి స్థానంలో కొత్తవారికి బాధ్యతలు అప్పగించే నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేశారు.ఓటరు జాబితా సవరణ కార్యక్రమం కేవలం ఎన్నికల కమిషన్ నిర్వహించే పరిపాలనా ప్రక్రియ మాత్రమే కాదని, ప్రజాస్వామ్య వ్యవస్థకు ఇది అత్యంత కీలకమని సీఎం అభిప్రాయపడ్డారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా చూడాల్సిన బాధ్యత పార్టీ నాయకులు, కార్యకర్తలపై ఉందన్నారు. గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించేందుకు సర్పంచ్‌లు, స్థానిక ప్రజాప్రతినిధుల సహకారం కూడా తీసుకోవాలని సూచించారు.ప్రత్యేక సవరణ కార్యక్రమంపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు గ్రామాలు, వార్డులు, బూత్‌ల స్థాయిలో ప్రచారం నిర్వహించాలని పార్టీ నాయకత్వం నిర్ణయించింది. కొత్త ఓటర్ల నమోదు, పేర్ల సవరణ, చిరునామా మార్పులు, తొలగింపుల అంశాలపై ప్రజలకు స్పష్టమైన సమాచారం అందించాలని సూచించింది. ఓటు హక్కు వినియోగానికి అవసరమైన ప్రతి అవకాశాన్ని ప్రజలకు అందించడమే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చింది.సమావేశంలో మాట్లాడిన టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కూడా ఎస్ఐఆర్ ప్రక్రియను అత్యంత ప్రాధాన్యంతో తీసుకోవాలని సూచించారు. ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌ఛార్జులు, మండల నాయకులు, బూత్ స్థాయి కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని చెప్పారు. ఓటరు జాబితాలో ఎలాంటి పొరపాట్లు చోటుచేసుకోకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఓటర్ల హక్కుల పరిరక్షణలో పార్టీ శ్రేణులు కీలక పాత్ర పోషించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, అర్హులైన ఓటర్ల పేర్లు జాబితాలో ఉండేలా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. ప్రత్యేకంగా బూత్ లెవల్ ఏజెంట్లు క్షేత్రస్థాయిలో పరిస్థితులను ఎప్పటికప్పుడు పరిశీలించాలని సూచించారు.దేశ రాజకీయ పరిస్థితులను కూడా ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకత్వం ప్రస్తావించింది. పలు రాష్ట్రాల్లో ఓటరు జాబితాల నిర్వహణకు సంబంధించిన అంశాలు వివాదాస్పదంగా మారిన సందర్భాలను గుర్తు చేసింది. ఎన్నికల ప్రక్రియపై ప్రజల్లో నమ్మకం నిలవాలంటే ఓటరు జాబితాలు ఖచ్చితంగా ఉండటం అత్యంత అవసరమని అభిప్రాయపడింది.కొన్ని ప్రాంతాల్లో ఓటర్ల పేర్ల తొలగింపు, నమోదు ప్రక్రియలపై గతంలో వచ్చిన ఫిర్యాదులను దృష్టిలో ఉంచుకుని తెలంగాణలో అలాంటి పరిస్థితులు తలెత్తకుండా అప్రమత్తంగా ఉండాలని సమావేశంలో నాయకులు సూచించారు. ప్రతి అర్హత కలిగిన పౌరుడు ఓటరు జాబితాలో నమోదై ఉండేలా క్షేత్రస్థాయిలో పరిశీలన జరగాలని పేర్కొన్నారు.బూత్ స్థాయిలో పార్టీ యంత్రాంగం మరింత చురుకుగా పనిచేయాలని, ప్రతి కుటుంబాన్ని సంప్రదించి ఓటరు వివరాలను ధ్రువీకరించాలని సమావేశంలో సూచనలు జారీ అయ్యాయి. కొత్త ఓటర్లను గుర్తించడం, అర్హులైన వారిని నమోదు చేయించడం,

తప్పులుంటే వెంటనే సరిచేయించడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని నిర్ణయించారు.రాష్ట్రంలో రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంటున్న సంకేతాలు ఈ సమావేశం ద్వారా స్పష్టమయ్యాయి. పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేస్తే ప్రతి అర్హత కలిగిన ఓటరు పేరు జాబితాలో ఉండేలా చూడగలమనే అభిప్రాయం నాయకత్వం వ్యక్తం చేసింది. ఎస్ఐఆర్ ప్రక్రియ విజయవంతం కావాలంటే గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు ప్రతి నాయకుడు బాధ్యతగా వ్యవహరించాలని పార్టీ అధిష్ఠానం స్పష్టం చేసింది.



# మాదకద్రవ్యాల రహిత తెలంగాణకు సమష్టి కృషి

**హైదరాబాద్, వెలుతురు జూన్ 24:**

మాదకద్రవ్యాల నిర్మూలన, వృద్ధుల సంక్షేమం, దివ్యాంగులు మరియు ట్రాన్స్‌జెండర్ వ్యక్తుల సాధికారతకు సంబంధించిన పలు కీలక అంశాలపై తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శ్రీ శివ్ ప్రతాప్ శుక్ల గారితో షెడ్యూల్డ్ కులాలు, గిరిజన సంక్షేమం, దివ్యాంగులు, వయోవృద్ధులు & ట్రాన్స్‌జెండర్ వ్యక్తుల సాధికారత శాఖ మంత్రి శ్రీ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారు బుధవారం లోక్‌భవన్‌లో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు.సమావేశంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న "నషా ముక్త్ భారత్ అభియాన్" కార్యక్రమం, రాష్ట్రంలో చేపడుతున్న మాదకద్రవ్యాల నిరోధక చర్యలు, యువతలో అవగాహన కల్పించేందుకు నిర్వహిస్తున్న ప్రత్యేక కార్యక్రమాలపై మంత్రి గారు గవర్నర్‌కు వివరించారు.ఈ నెల 26న నిర్వహించనున్న అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా నిరోధక దినోత్సవం సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా చేపడుతున్న అవగాహన కార్యక్రమాలు, ర్యాలీలు, ప్రతిజ్ఞా కార్యక్రమాలు, యువజన చైతన్య కార్యక్రమాల వివరాలను మంత్రి గారు గవర్నర్‌కు తెలియజేశారు.రాష్ట్ర స్థాయి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరు కావాల్సిందిగా గవర్నర్ గారిని మంత్రి ఆహ్వానించారు. అయితే జూన్ 26న ముందస్తు కార్యక్రమాల కారణంగా అందుబాటులో లేనందున, జూలై 2న వరంగల్ జిల్లాలో నిర్వహించనున్న ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొనేందుకు గవర్నర్ గారు సానుకూలంగా స్పందించారు.ఈ సందర్భంగా గవర్నర్ గారు రాష్ట్రంలో అమలవుతున్న నషా ముక్త్ భారత్ అభియాన్ పురోగతిని సమీక్షించారు. యువతను మాదకద్రవ్యాల బారిన పడకుండా కాపాడేందుకు విద్యాసంస్థలు, తల్లిదండ్రులు, స్వచ్ఛంద సంస్థలు, పోలీసు శాఖ సమన్వయంతో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.అదేవిధంగా వృద్ధుల సంక్షేమం, ఒంటరిగా జీవిస్తున్న సీనియర్ సిటిజన్ల సమస్యలు, "ప్రణామ్" డే కేర్ కేంద్రాల సేవలు, వృద్ధుల హక్కుల పరిరక్షణకు ప్రభుత్వం చేపడుతున్న చర్యలపై కూడా చర్చ జరిగింది.దివ్యాంగుల సాధికారతకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న "బాల భరోసా", సహాయక పరికరాల పంపిణీ, స్వయం ఉపాధి పథకాలు, దివ్యాంగుల వసతి గృహాలు, ప్రత్యేక పాఠశాలల నిర్వహణ, విద్యా అవకాశాల విస్తరణ తదితర అంశాలపై మంత్రి గారు గవర్నర్‌కు వివరించారు.ట్రాన్స్‌జెండర్ వ్యక్తుల సామాజిక, ఆర్థిక సాధికారత కోసం ప్రభుత్వం చేపడుతున్న చర్యలు, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు, ఉపాధి అవకాశాల కల్పన, ఆరోగ్య సేవల విస్తరణ వంటి అంశాలు కూడా సమావేశంలో ప్రస్తావనకు వచ్చాయి.సమాజంలోని అత్యంత బలహీన వర్గాల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను గవర్నర్ గారు అభినందిస్తూ, మాదకద్రవ్యాల రహిత సమాజ నిర్మాణం, వృద్ధుల గౌరవప్రద జీవనం, దివ్యాంగులు మరియు ట్రాన్స్‌జెండర్ వ్యక్తుల సాధికారతకు ప్రభుత్వం మరింత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.ఈ సమావేశంలో గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. దాన కిషోర్, ఐఏఎస్, మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రభుత్వ కార్యదర్శి శ్రీమతి అనితా రామచంద్రన్, దివ్యాంగులు, వయోవృద్ధులు మరియు ట్రాన్స్‌జెండర్ వ్యక్తుల సాధికారత శాఖ సంచాలకురాలు శ్రీమతి బి. శైలజ తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల విద్యలో రేవంత్ సర్కార్ సంచలనం

- 133 గురుకులాలకు శాశ్వత సొంత భవనాల నిర్మాణం
- అణగారిన వర్గాలకు ప్రపంచ స్థాయి చదువులు..
- ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కోర్సులు, సరికొత్త 'ఫోన్ మిత్ర'
- విద్యా రంగమే సామాజిక మార్పుకు ప్రధాన ఆయుధం
- డిగ్రీ అధ్యాపకులకు యూజీసీ స్కేల్..
- ప్రత్యేక అడ్మినిస్ట్రేటివ్ వింగ్ ఏర్పాటు
- జాతీయ పోటీ పరీక్షల కోసం కొత్తగా 9 కేంద్రాలు

**హైదరాబాద్ వెలుతురు జూన్ 24:**

తెలంగాణ రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం గురుకుల విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకత్వంలో తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ (టీజీఎస్‌డబ్ల్యూఆర్ఈఐఎస్) మూడవ బోర్డ్ ఆఫ్ గవర్నర్స్ సమావేశంలో పలు చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధ్యక్షతన ఈ ఉన్నత స్థాయి భేటీ జరిగింది. 2017 తర్వాత దాదాపు తొమ్మిదేళ్ల సుదీర్ఘ విరామం అనంతరం ఈ బోర్డు సమావేశం జరగడం, ఇందులో విద్యార్థులు, అధ్యాపకుల సంక్షేమమే ధ్యేయంగా నిర్ణయాలు తీసుకోవడం గమనార్హం.సమాజంలో వెనుకబడిన, అణగారిన వర్గాల పిల్లలకు నాణ్యమైన చదువులను అందించడం ద్వారానే నిజమైన సామాజిక సాధికారత సాధ్యమవుతుందని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ స్పష్టం చేశారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా రంగానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. కేవలం సాధారణ చదువులకే పరిమితం కాకుండా, గురుకుల విద్యార్థులను గ్లోబల్ లీడర్లుగా మార్చేందుకు అవసరమైన అన్ని రకాల మౌలిక వసతులు, అధునాతన డిజిటల్ విద్యా విధానాలను అందుబాటులోకి తెస్తున్నట్లు ఆయన ప్రకటించారు.గురుకుల డిగ్రీ కళాశాలల విద్యా ప్రమాణాలను పెంచడంతో పాటు, అక్కడ పనిచేస్తున్న అధ్యాపకులకు (లెక్చరర్లకు) యూజీసీ వేతన స్కేలును అమలు చేసేందుకు బోర్డు సానుకూల నిర్ణయం తీసుకుంది. డిగ్రీ కళాశాలల పర్యవేక్షణ, సజావుగా నిర్వహణ కోసం ప్రత్యేకంగా ఒక పరిపాలనా విభాగాన్ని (అడ్మినిస్ట్రేటివ్ వింగ్) ఏర్పాటు చేయనున్నారు. అలాగే, ఈ కళాశాలలకు జాతీయ స్థాయిలో ప్రతిష్టాత్మకమైన 'న్యాక్' గుర్తింపు సాధించేలా ప్రణాళికలు రూపొందించడానికి ఒక ప్రత్యేక నిపుణుల కమిటీని ఏర్పాటు చేస్తూ తీర్మానించారు.మారుతున్న సాంకేతిక కాలానికి అనుగుణంగా విద్యార్థులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం సరికొత్త విద్యా విధానాన్ని తెస్తోంది. ఇందులో భాగంగా గురుకుల డిగ్రీ కళాశాలల్లో



రాబోయే రోజుల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (కృత్రిమ మేధస్సు) వంటి అధునాతన కోర్సులను ప్రవేశపెట్టాలని బోర్డు కీలక నిర్ణయం తీసుకుంది. దీనితో పాటు, హైదరాబాద్ నగరంలో టీజీఎస్‌డబ్ల్యూఆర్ఈఐఎస్ ఆధ్వర్యంలో ఒక నూతన ఫార్మసీ కళాశాల (ఫార్మసీ కాలేజ్) స్థాపనకు ఈ సమావేశంలో సూత్రప్రాయంగా ఆమోదం లభించింది.ఉన్నత చదువుల కోసం దేశంలోని ప్రతిష్టాత్మక ఐఐటీలు, ఐఐఎంలు లేదా విదేశీ విశ్వవిద్యాలయాలకు ఎంపికయ్యే ప్రతిభావంతులైన ఎస్సీ విద్యార్థులకు ప్రభుత్వం అండగా నిలవనుంది. వారికి డిజిటల్ చదువుల కోసం ఉచితంగా అధునాతన ల్యాప్‌టాప్‌లతో పాటు, అవసరమైన ప్రత్యేక ఆర్థిక సహాయాన్ని అందించే ప్రతిపాదనకు బోర్డు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అలాగే, గురుకులాల్లో పనిచేస్తున్న క్రాఫ్ట్, ఆర్ట్ టీచర్లను ఇకపై టీజీటీలు గా గుర్తిస్తూ, పార్ట్-టైమ్ ఉపాధ్యాయుల పారితోషికాలను పెంచేందుకు అంగీకారం తెలిపారు.గ్రామీణ ప్రాంత విద్యార్థులు జాతీయ స్థాయి విద్యా సంస్థల్లో సీట్లు సాధించాలనే లక్ష్యంతో ప్రభుత్వం శిక్షణను మరింత బలోపేతం చేస్తోంది. విద్యార్థులను 9వ తరగతి నుంచే నీట్ , జేఈఈ వంటి కఠినమైన జాతీయ స్థాయి పోటీ పరీక్షలకు సిద్ధం చేసేందుకు రాష్ట్రంలో కొత్తగా మరో 9 సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్ (సీఓఈ) ప్రారంభించాలని బోర్డు నిర్ణయించింది. పాఠశాల స్థాయిలోనే ఫౌండేషన్ సెంటర్లను బలోపేతం చేస్తూ, గణితం, సైన్స్ వంటి సబ్జెక్టులలో అదనపు నిపుణులను (సబ్జెక్ట్ ఎక్స్‌పర్ట్స్) నియమించనున్నారు.గురుకులాల్లో ఉంటూ చదువుకునే విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురికాకుండా ఉండేందుకు, సెలవు రోజుల్లో తమ తల్లిదండ్రులతో స్వేచ్ఛగా మాట్లాడేందుకు వీలుగా 'ఫోన్ మిత్ర' అనే సరికొత్త వినూత్న సదుపాయాన్ని తీసుకురానున్నారు. అయితే, డిగ్రీ చదువుతున్న విద్యార్థులు చదువుపైనే పూర్తి ఏకాగ్రత ఉంచేలా క్యాంపస్‌లలో మొబైల్ ఫోన్ల వినియోగంపై ప్రస్తుతం అమలులో ఉన్న కఠినమైన నిబంధనలను యథావిధిగా కొనసాగించాలని బోర్డు స్పష్టం చేసింది.గురుకుల విద్యార్థులకు నాణ్యమైన చదువుతో పాటు పోషకాహార ప్రమాణాలతో కూడిన భోజనాన్ని అందించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది. రాష్ట్రంలోని అన్ని సంక్షేమ గురుకుల పాఠశాలలు, వసతి గృహాలలో ఒకే రకమైన నాణ్యమైన ఆహారాన్ని అందించేలా 'ఉమ్మడి మెనూ' (కామన్ మెనూ) విధానాన్ని కచ్చితంగా అమలు చేయాలని నిర్ణయించారు. క్రీడలు, వృత్తి విద్యా కోర్సుల అభివృద్ధిని కాపాడేందుకు గాను ప్రస్తుతం సేవలందిస్తున్న స్పోర్ట్స్ కోచ్‌లు, వొకేషనల్ లెక్చరర్ల కాంట్రాక్టులను యథావిధిగా కొనసాగించనున్నారు.రాష్ట్రవ్యాప్తంగా ప్రస్తుతం అద్దె సొంత భవనాల్లేక ప్రైవేటు ఇళ్లలో నడుస్తున్న 133 గురుకుల విద్యాసంస్థలకు శాశ్వత ప్రభుత్వ భవనాలను యుద్ధప్రాతిపదికన నిర్మించాలని బోర్డ్ ఆఫ్ గవర్నర్స్ తీర్మానించింది. ఈ నిధుల మంజూరుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మంత్రి ప్రత్యేకంగా చర్చించనున్నారు. ఈ ప్రతిష్టాత్మక బోర్డు సమావేశంలో విద్యాశాఖ కమిషనర్ నవీన్ నికోలస్, సాంఘిక సంక్షేమ శాఖ కార్యదర్శి విజయేంద్ర బోయి, విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ వెంకటేష్ ధోత్రే, ప్రొఫెసర్ కాశీం మరియు ఇతర ఉన్నతాధికారులు పాల్గొని తమ అమూల్యమైన సూచనలు అందించారు.

# మధ్యప్రదేశ్ సీఎం భూకొనుగోళ్లపై కాంగ్రెస్ ఆరోపణలు

- మోహన్ యాదవ్‌పై పవన్ ఖేరా విమర్శలు
- కుటుంబం పేరిట భూముల కొనుగోలు?
- సింహస్థ కుంభమేళా ప్రాంతంలో పెట్టుబడుల ఆరోపణ
- మాస్టర్ ప్లాన్ ప్రాంతాల్లో భూముల కొనుగోళ్లు ప్రధాని స్పందించరని కాంగ్రెస్ విమర్శ
- ఢిల్లీలో మీడియా సమావేశం

**ఢిల్లీ వెలుతురు జూన్ 24:**



మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్‌పై కాంగ్రెస్ పార్టీ తీవ్ర ఆరోపణలు చేసింది. ముఖ్యమంత్రి పదవిలోకి వచ్చిన తర్వాత ఆయన కుటుంబ సభ్యులు ఉజ్జయినిలో వందల ఎకరాల భూములు కొనుగోలు చేశారని ఏఐసీసీ మీడియా, ప్రచార విభాగం చైర్మన్ పవన్ ఖేరా ఆరోపించారు.ఢిల్లీలో మీడియాతో మాట్లాడిన పవన్ ఖేరా, ముఖ్యమంత్రి అయిన తర్వాత కొనుగోలు చేసిన 168 ఎకరాల భూమిలో 111 ఎకరాలు రానున్న సింహస్థ కుంభమేళా జరగనున్న ప్రాంతంలోనే ఉన్నాయని పేర్కొన్నారు. దీంతో భూముల కొనుగోళ్ల వెనుక ప్రయోజనాలపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయని అన్నారు.అంతేకాకుండా ఉజ్జయిని 2035 మాస్టర్ ప్లాన్ కింద అభివృద్ధి పనులు జరగనున్న ప్రాంతాల్లో కూడా మోహన్ యాదవ్ కుటుంబ సభ్యులు భూములు కొనుగోలు చేశారని ఆరోపించారు. ఈ అంశంపై సమగ్ర దర్యాప్తు జరగాల్సిన అవసరం ఉందని డిమాండ్ చేశారు.ఈ వ్యవహారంలో ప్రధాని నరేంద్ర మోదీ ఎలాంటి చర్యలు తీసుకుంటారనే ఆశ లేదని పవన్ ఖేరా విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిపై కూడా ఆయన ప్రశ్నలు లేవనెత్తారు.మధ్యప్రదేశ్‌లో భూముల కొనుగోళ్లకు సంబంధించి కాంగ్రెస్ చేస్తున్న ఆరోపణలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. అయితే ఈ ఆరోపణలపై ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ లేదా బీజేపీ నుంచి అధికారిక స్పందన వెలువడాల్సి ఉంది.

# నేటి నుంచి ఎస్టీ ప్రజాప్రతి నిధుల బస్సుయాత్ర

- రిజర్వేషన్ స్వర్ణోత్సవ వేడుకలలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా పర్యటన
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి యాత్ర ఉద్దేశాన్ని వివరించిన నాయకులు

**హైదరాబాద్ వెలుతురు జూన్ 24:**



తెలంగాణలో లంబాడి, ఎరుకల, యానాది తెగలకు రిజర్వేషన్లు అమలై 50 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా నిర్వహించనున్న స్వర్ణోత్సవ వేడుకల్లో భాగంగా ఆ వర్గాలకు చెందిన కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు నేటి నుంచి రాష్ట్రవ్యాప్తంగా బస్సు యాత్ర చేపట్టనున్నారు.ఈ నేపథ్యంలో ఎంపీ బలరాం నాయక్, ప్రభుత్వ విప్ రామచంద్ర నాయక్, ఎమ్మెల్యే బాలు నాయక్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, మాజీ ఎంపీ రవీంద్ర నాయక్‌లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి బస్సు యాత్ర ఉద్దేశాన్ని వివరించారు. రిజర్వేషన్ల వల్ల గిరిజన సమాజానికి కలిగిన ప్రయోజనాలను ప్రజలకు తెలియజేయడంతో పాటు, సామాజిక చైతన్యం పెంపొందించే లక్ష్యంతో యాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కూడా పాల్గొన్నారు.

# నాన్‌స్టాప్ సింగింగ్‌తో అంతర్జాతీయ గుర్తింపు పొందిన సింగర్ లావణ్య సంజయ్ గుప్తా

**హైదరాబాద్ జూన్ 24 ( వెలుతురు ):**




సోషియల్ జస్టిస్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ హైదరాబాద్ వైస్ ప్రెసిడెంట్ , ప్రముఖ గాయని లావణ్య సంజయ్ గుప్తా హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్ రోడ్డు లోని సిటీ కల్చర్ వేదికపై ఈ అరుదైన ఘనతను సొంతం చేసుకున్నారు. నాన్‌స్టాప్‌గా 4 భాషల పాటలు , 40 హీరోహిన్ల పాటలు 4 గంటల్లో ఆలపించి విశేష ప్రతిభ కనబరిచినందుకు ఆమెకు యూనివర్సల్ బుక్ ఆఫ్ గోల్డెన్ రికార్డ్స్ మరియు ఇంటర్నేషనల్ ఐకానిక్ అవార్డు ప్రదానం చేశారు. విభిన్న భాషల్లో నిరాటంకంగా పాటలు పాడుతూ సంగీతంపై తనకున్న అంకితభావాన్ని, ప్రతిభను చాటుకున్న లావణ్య సంజయ్ గుప్తా ఈ ఘనతతో అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందారు. ఈ సందర్భంగా సంగీతాభిమానులు, పలువురు ప్రముఖులు ఆమెకు అభినందనలు తెలియజేస్తూ, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఇదే వేదికపై ఇంటర్ మొదటి సంవత్సరంలో రాష్ట్ర స్థాయి మార్కులు (468/470 ) సాధించిన ప్రభుత్వ కళాశాల విద్యార్థిని సాయి వర్షిణికి యూనివర్సల్ బుక్ ఆఫ్ గోల్డెన్ రికార్డ్స్ , ఇంటర్నేషనల్ ఐకానిక్ అవార్డ్ , హ్యూమన్ రైట్స్ అచీవ్మెంట్ అవార్డులు ప్రధానం చేశారు.

# తెలంగాణ ప్రభుత్వం నుండి బీరప్ప మల్టీ పర్పస్ హాల్ నిర్మాణానికి రూ.1 కోటి నిధులు మంజూరు

**కుత్బుల్లాపూర్ (వెలుతురు ప్రతినిధి) జూన్ 24:**


తెలంగాణ ప్రభుత్వం నుండి బీరప్ప మల్టీ పర్పస్ హాల్ నిర్మాణానికి రూ.1కోటి నిధులు, జిల్లా ఇన్చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ద్వారా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి సహకారంతో మంజూరు కావడం పట్ల, బుధవారం బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి కుర్మ సంఘం కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా అవసరాల కోసం సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తుందని ఆయన తెలిపారు.ఈకార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కె.ఎం. గౌరీష్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కుర్మ సంఘ అధ్యక్షులు బట్ట బాలకృష్ణ, సూరారం విలేజ్ చైర్మన్ బట్ట నర్సింహా, ఆలయ అధ్యక్షులు బాలయ్య, పెంటయ్య, సెల్విమోజి సత్తయ్య, చిన్న సత్తయ్య, బాలరాజ్, కుమార్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.






# చిరునామా ఏదైనా... చేరే ఇల్లు మనసే !

ఈ భూగోళంపై మనిషి అడుగుపెట్టినప్పటి నుంచి మొదలైన ప్రయాణం నేటికీ సాగుతూనే ఉంది. రూపాంతరాలు మారవచ్చు, కానీ ప్రయాణాల పరమార్థం మారదు. జీవితమనే ఈ అనంత మహా ప్రయాణంలో మనలో చాలామంది ఒకచోట పుట్టి, మరొకచోట పెరిగి, ఇంకొకచోట బతుకు పోరాటాన్ని సాగిస్తున్నాం. ఉద్యోగ వేటలో ఒక మెట్రో నగరం, ఉన్నత చదువుల కోసం ఒక సరిహద్దు రాష్ట్రం, వైవాహిక బంధంతో ఏడు సముద్రాల అవతల ఇంకో దేశం ఇలా కాలగమనంలో మన తాత్కాలిక చిరునామాలు నిరంతరం మారుతూనే ఉంటాయి. కానీ, ఆధునిక జీవన వేగంలో ఎప్పుడైనా ఒక్క క్షణం ఆగి, గుండెపై చేయి వేసుకుని ఆలోచించారా? ఈ దేశాలూ, జిల్లాలూ, గల్లీలూ, ఊళ్ళు ఎన్ని మారినా, లోపల అల్లకల్లోలం అవుతున్న మనల్ని మనమిగా నిలబెట్టే అంతఃచేతన ఏమిటో అని? ఆ ప్రశ్న ఎంత జటిలమైనదో, దాని జవాబు అంతకంటే సరళంగా ఉంటుంది అదే మన మనసు . మనసు మాత్రమే మనిషికి నిజమైన దిక్సూచి.పచ్చని పల్లెటూరి మట్టిలో పుట్టి, పారే ఏటి ఒడ్డున ఆడుకున్న ఒక పసివాడు నగరపు కాంక్రీట్ అడవుల్లో, మురికివాడల సందుల్లో పెరిగి, ఒకరోజు తన స్వయంకృషితో ఆకాశాన్ని తాకే ఎత్తుకు చేరుకోవచ్చు. అలాగే, అమెరికాలోని అత్యున్నత విశ్వవిద్యాలయాల్లో చదువుకున్న ఒక ఆధునిక తరం అమ్మాయి, ప్రెసిడెన్షియల్ సూట్‌లో కూర్చుని కూడా తన పల్లెటూరి తల్లి నేతపని విశిష్టత గురించి, ఆ మగ్గం సృష్టించే అద్భుతాల గురించి ప్రపంచ వేదికలపై ప్రేమగా మాట్లాడవచ్చు. ఈ రెండు భిన్నమైన జీవన చిత్రాల్లోనూ ఒకే అంతస్సూత్రం దాగి ఉంది. వారు భౌతికంగా ఎక్కడ ఉన్నారనేది ముఖ్యం కాదు, ఎవరి హృదయాలకు దగ్గరగా ఉన్నారు, ఏ మనసులు వారి అంతరంగాన్ని తాకాయి అనేదే వారి అస్తిత్వాన్ని నిర్ణయిస్తుంది. పుట్టిన ఊరి మట్టి వాసన, వాన చినుకులు పడితే వచ్చే ఆ పరిమళం, అమ్మ చేతి గోరుముద్దల రుచి, బాల్య స్నేహితుల కల్మషం లేని గొంతుక ఇవేవీ గూగుల్ మ్యాప్స్‌లో దొరికే అడ్రస్‌లతో పనిలేనివి. ఇవి మన మనసు పొరల్లో శాశ్వతంగా ముద్రపడిన అమూల్యమైన అనుభవాలు. కాలం ఎంత గడిచినా, ఈ అనుభూతుల సామ్రాజ్యం మనతోనే ప్రయాణిస్తుంది.ఒక్కసారి మీ జీవితమనే పుస్తకాన్ని వెనక్కి తిరగేసి, ఆ పేజీలను సునిశితంగా పరిశీలించండి. మీ ప్రయాణంలో పరిచయమయిన ప్రతి ఒక్క మనిషీ, మీ ఎదుగుదలలో ఒక అదృశ్య హస్తమై మిమ్మల్ని ఒక మెట్టు పైకి తీసుకెళ్ళాడు లేదా మీకు తెలియకుండానే మీలో నిద్రపోతున్న ఒక గొప్ప శక్తిని మేల్కొల్పాడు. సాయంత్రం వేళ ఆదరంగా పలకరించే పక్కింటి పెద్దమ్మ, అక్షరాల వెనుక ఉన్న బతుకు పాఠాన్ని నేర్పిన బడి పంతులుగారు, లోకల్ బస్సులో రోజూ ఎదురై నవ్వులు పూయించే తోటి ప్రయాణికుడు వీళ్ళంతా మన జీవన ప్రయాణంలో కొంతకాలం పాటు మనతో నడిచిన తోడు నీడలు, మరుపురాని జ్ఞాపకాలు.అందుకే పెద్దలు ఒక అద్భుతమైన మాట చెబుతారు.ఏ ఊరిలో పుట్టావో అది నీ గత జన్మ ఋణం, ఏ మనసులో స్థానం సంపాదించి నిలిచావో అది నీ ఈ జన్మ పుణ్యం.కొన్నేళ్ళ క్రితం ఒక తెలుగు యువకుడు ఉద్యోగ నిమిత్తం పంజాబ్‌లోని ఒక సుదూర గ్రామానికి వెళ్ళాడు. అక్కడి స్థానిక మనుషులతో మాట్లాడటానికి అతనికి వారి భాష రాదు, వారికి ఇతని భాష అర్థం కాదు. శూన్యత ఆవరించిన వేళ, ఒకరోజు ఒక వృద్ధ రైతు ఆ యువకుడి కళ్ళల్లోని ఒంటరితనాన్ని గమనించాడు. ఏమీ మాట్లాడకుండానే ఆ వృద్ధుడు ఆప్యాయంగా నవ్వి, తన పొలంలో వండుకున్న వేడి వేడి రొట్టె ముక్కను అతనికి అందించాడు. ఆ ఒక్క చేతి వేడిమిలో, ఆ ఆదరణలో ఆ యువకుడికి వేల మైళ్ళ దూరంలో ఉన్న తన అమ్మ జ్ఞాపకం వచ్చింది.నిజమే కదా! హృదయాల అనుబంధాలకు ఎటువంటి భాషా అనువాదాలు అవసరం లేదు. ఒక ఆర్ద్రతతో కూడిన చూపు, ఒక నిష్కల్మషమైన చిరునవ్వు, ఆపదలో ఆదుకునే ఒక స్పర్శ ఇవే విశ్వవ్యాప్తమైన నిజమైన భాషలు. ఇవి ఏ ప్రదేశంలోనైనా, ఏ భౌగోళిక సరిహద్దుల్లోనైనా, ఏ సంస్కృతిలోనైనా ఒకే ఒక పరమార్థాన్ని స్పష్టం చేస్తాయి.నేను నీకోసం ఉన్నాను. ఆ నమ్మకమే మనుషులను కలిపే బలమైన అనుబంధం. ఆ అనుబంధాల కలయికే అసలైన మానవ జీవనం.మనం ఆధునిక ప్రపంచంలో ఎంత దూరం వెళ్ళినా, సాంకేతిక రంగంలో ఎంతటి ఎత్తుకు ఎదిగినా, మనల్ని మనుషులుగా నిలిపే ప్రాణవాయువు లాంటి వేళ్ళు ఎక్కడో మన పుట్టిన ఇళ్ళలో, మన అమ్మ ఒళ్ళో, చిన్నప్పుడు అమ్మమ్మ, నాయనమ్మ చెప్పిన చందమామ కథల్లోనే దాగి ఉంటాయి. ఆ సాంస్కృతిక, మానవీయ వేళ్ళను మనం నిర్లక్ష్యంతో వదలుకుంటే, మనం ఒక నిర్జీవమైన ఎండిపోయిన చెట్టులా మారిపోతాం. ఆ చెట్టు ఎంత ఎత్తుగా, ఆడంబరంగా కనిపించినా, లోపల మాత్రం బోలుగా, నిస్సారంగా ఉంటుంది. అదే మన సంస్కారమనే వేళ్ళు భూమిలోకి బలంగా పాతుకుపోతే, జీవితంలో ఏ రకమైన మహా తుఫానులు వచ్చినా మనం విరిగిపోకుండా నిలబడతాము. అమ్మ ఇచ్చిన గుర్తింపు, నాన్న నేర్పిన బతుకు పాఠాలు, బాల్య మిత్రుల నిఖార్సైన స్నేహం ఇవే మన జీవన సౌధానికి గట్టి పునాదులు. పై అంతస్తులు ఎంత విలాసవంతంగా, రంగురంగుల మార్బుల్స్‌తో కట్టినా, పునాది గట్టిగా లేకపోతే కాలగమనంలో అన్నీ ఒకరోజు కుప్పకూలక తప్పదు.ప్రస్తుత ఆధునిక యువతరం అద్భుతమైన, ఊహించని వేగంతో కెరీర్ రేసులో దూసుకుపోతోంది. రోబోటిక్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యుగంలో ప్రపంచాన్నే శాసిస్తోంది. కానీ, ఆ ఉరుకుల పరుగుల వేగంలో కొన్నిసార్లు అమూల్యమైన మానవ అనుబంధాలు చాలా వెనకపడిపోతున్నాయి. ఈ రోజుల్లో స్మార్ట్‌ఫోన్ స్క్రీన్‌పై, సోషల్ మీడియా అకౌంట్లలో వందల, వేల సంఖ్యలో వర్చువల్ స్నేహితులు నవ్వుతూ కనిపిస్తున్నా, రాత్రి వేళ మనసు భారమైనప్పుడు కాస్త



ఒంటరితనం వేస్తే, గుండె విప్పి మాట్లాడగలిగే నమ్మకమైన మనిషి ఒక్కడూ లేడన్న నిగూఢ వేదన నేటి తరం గుండెల్లో దాగి ఉంది.డిజిటల్ విప్లవ యుగంలో భౌతిక సంబంధాలు కనుమరుగవుతున్నట్టు పైకి కనిపించినా, నిజమైన మనసుల సంగమానికి, ఆత్మీయ పలకరింపుల కోసం మనిషి నేటికీ లోలోపల అర్రులు చాస్తూనే ఉన్నాడు. కాబట్టి యువతీ యువకులారా! కాసేపు మీ చేతిలోని ఫోన్‌ను పక్కన పెట్టండి. మీ పక్కనే కూర్చున్న మీ కుటుంబ సభ్యులతో, తోటివారితో కళ్ళలోకి చూస్తూ నిజంగా మాట్లాడండి. బిజీ షెడ్యూల్స్ నుంచి ఒక్క ఐదు నిమిషాలు సమయం కేటాయించి, ఊళ్ళో ఉన్న వృద్ధ తల్లిదండ్రులకు ఫోన్ చేసి, ఆర్ద్రతతో అమ్మా, నాన్నా! ఎలా ఉన్నారు? అని అడగండి. ఆ మూడు ముక్కల పలకరింపులో అనేక యుగాల నాటి అనుబంధాల వెచ్చదనం దాగి ఉంది. అది వారి ఆయుష్షును మరికొన్నేళ్ళు పెంచుతుంది.ఈ సృష్టిలో ఒక గొప్ప పరమ సత్యం దాగి ఉంది. మనిషి ఏ భౌగోళిక ప్రాంతంలో ఉన్నా, ఏ పరిస్థితుల్లో ఉన్నా, అతని అంతరంగం ప్రశాంతంగా, ఆనందంగా ఉంటే ఒక చిన్న పూరి గుడిసె అయినా నందనవనమే అవుతుంది, అదే స్వర్గం. అలా కాకుండా, ఎంతటి ఆధునిక వసతులున్న కోట్లాది రూపాయల విలాసవంతమైన బంగళాలో ఉన్నా, మనసు నిరంతరం కుళ్ళుతో, ఈర్ష్యతో, తీవ్రమైన బాధలో ఉంటే అది కటకటాలు లేని నరకప్రాయమైన జైలుతో సమానం.అందుకే, కాల ప్రవాహంలో మీ అడ్రస్‌లు మారుతూ ఉండనీయండి, కొత్త కొత్త అనుభవాలను మీ ఖాతాలో సేకరిస్తూ ఉండండి కానీ మీ మనసనే ఇంటి తలుపులను మాత్రం ఎప్పుడూ తెరిచే ఉంచండి. ఒక కొత్త మంచి మనిషిని ఆహ్వానించడానికి, ఒక కొత్త పవిత్ర అనుబంధం పుట్టడానికి అది ఎంతగానో దోహదపడుతుంది. మీరు ప్రస్తుతం ఏ ఊరిలో ఉద్యోగం చేస్తున్నారో, ఏ విదేశంలో స్థిరపడ్డారో అది అస్సలు ముఖ్యం కాదు, మీ చుట్టూ ఉన్న తోటి మనుషులతో మీకున్న హృదయ బంధం ఎంత లోతైనదో, ఎంత నిస్వార్థమైనదో అదే మీ జీవితాన్ని పరిపూర్ణం చేస్తుంది.ఈ సువిశాల భూమ్మీద జీవిస్తున్న ప్రతి మనిషీ చదవాల్సిన ఒక గొప్ప కథ. ఆ కథలన్నీ వేర్వేరు నేలల్లో, వేర్వేరు సంస్కృతుల్లో పుట్టినా, వేర్వేరు ఆకాశాల కింద, భిన్నమైన వాతావరణంలో ఎదిగినా చివరికి అవన్నీ ఒకే ఒక్క పవిత్రమైన వేదిక మీద పరస్పరం కలుసుకుంటాయి. అదే అనుభవం అనే మానవీయ వేదిక. శారీరక, మానసిక నొప్పి ప్రపంచంలో అందరికీ ఒక్కటే, కన్నీటి రుచి అందరికీ ఒక్కటే, సంతోషంలో వచ్చే ఆనందం అందరికీ ఒక్కటే, అంతిమంగా ప్రేమ తత్వం కూడా అందరికీ ఒక్కటే!కాబట్టి, మీ పక్కన ఉన్న తోటి మనిషిని చూసినప్పుడు అతను వేరే రాష్ట్రం వాడు, వేరే భాష మాట్లాడేవాడు, మనవాడు కాదు అనే సంకుచిత భావనలను మీ మనసులోంచి శాశ్వతంగా తీసేయండి. దానికి బదులుగా, అతను కూడా నా లాంటి సుఖదుఃఖాలు ఉన్న ఒక సాటి మనిషే అని విశాల హృదయంతో అనుకోండి. ఆ ఒక్క ఉదాత్తమైన ఆలోచన చాలు, ఒక నూతన అనుబంధానికి పునాది వేయడానికి, సరిహద్దులు లేని ఒక కొత్త విశ్వసనీయ ఇల్లు నిర్మించడానికి! ఎందుకంటే, ఈ అనంత సృష్టిలో మనుషులను శాశ్వతంగా కలిపేది కేవలం ఆధార్ కార్డో, విజిటింగ్ కార్డో లేదా ఐడెంటిటీ కార్డుపై ఉండే అడ్రస్ కాదు కేవలం నిర్మలమైన మనసు . ఆ నిష్కల్మషమైన మనసే మన నిజమైన, శాశ్వతమైన ఇల్లు!



డా. సూర్యదేవర రామకృష్ణ ,
Moral Philosopher, 9490754169



# అబ్దుల్లాపూర్ మెట్ మండలం పలు గ్రామాల్లో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే

**గ్రామాలు పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయాలి అనే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం పాలన కొనసాగిస్తుంది**

**ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి**

**ఇబ్రహీంపట్నం వెలుతురు జూన్ 24:**

ఇబ్రహీంపట్నం అబ్దుల్లాపూర్ మెట్ మండలం పలు గ్రామాల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చే సిన ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఈసందర్భంగా మాట్లాడుతూ ఇతర నియోజ క వర్గాలు అసూయపడేలా ఇబ్రహీంపట్నం అభివృద్ధి అభివృద్ధిని అడ్డుకునే వారిని తరిమికొట్టాలి ప్ర జలకు పిలుపు15ఏళ్లలో నియోజకవర్గాన్ని ఆగంచేసి మళ్లీ ఆరోపణలా దోపిడిదారుల మాటలు ప్రజలు నమ్మే పరిస్థితి లేదు బీఆర్ఎస్ భవిష్యత్ లేని పార్టీగా అభివర్ణించిన ఎమ్మెల్యే.ఎస్ఐఆర్ పట్ల అప్రమత్తంగా ఉండాలని మల్ రెడ్డి సూచన అబ్దుల్లాపూర్ మెట్ మండలంలో అభివృద్ధి కార్య క్రమాలకు శ్రీకారం బాటసింగారంలో నూతన గోదాముకు శంకుస్థాపన ఇతర నియోజకవర్గాలు అ సూయపడేలా ఇబ్రహీంపట్నం ప్రాంతానికి నిధులు తెచ్చిఅభివృద్ధికి బాటలు వేస్తున్నట్లు ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి తెలిపారు ఊరూవాడ మెరిసేలా కేవలం రోడ్ల నిర్మాణ కోసమే ఇప్పటికేరూ 700కోట్లు కేటాయిం చినట్లు చెప్పారు రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మెట్ మండలంలో పర్యటించి న ఎమ్మెల్యే మల్ రెడ్డి వివిధ అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు ఇందులో భాగంగా బాటసింగా రం రైతు సేవాసహకార సంఘం నూతన గోదాముకు ఆయన శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా సహకార సంఘం పాలకవర్గం ఎమ్మెల్యే గారిని ఘనంగా సన్మానించారు అనంతరం ఏర్పాటు చేసి న సమావేశంలో మల్ రెడ్డి రంగారెడ్డి రైతులను ఉద్దేశించి ప్రసంగించారు రైతులకు తొలిప్రాధాన్యం దేశంలోనే అతిపెద్ద మార్కెట్ కోహెడ లో ఏర్పాటుకానుందని అన్నారుఇది పూర్తయ్యాక ఈ ప్రాం తానికి చెందిన 20వేల మందికి పైగా ప్రత్యక్షంగా పరోక్షంగా ఉపాధి అవకాశాలు లభిస్తాయని చె ప్పారు అన్నదాత సంక్షేమమే తమ ప్రభుత్వ తొలిప్రాధాన్యమని చెప్పారు అలాంటి వారిని తరిమి కొట్టండి15ఏళ్ళు నియోజకవర్గాన్ని అన్నివిధాలుగా ఆగం చేసిన వారు అభివృద్ధిని చూసి ఓర్వలే కపోతున్నారని మండిపడ్డారు.దోపిడిదారులను అడ్డాకూలీలను తెచ్చిపిచ్చి ఆరోపణలు చేయిస్తే ప్ర జలునమ్మే పరిస్థితి లేదన్నారు అభివృద్ధికి అడ్డుపడుతున్న వారిని గ్రామాలను నుంచి తరిమికొ ట్టాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే చెప్పారు పదిపదేహేనేళ్లు రేవంత్ రెడ్డే బీఆర్ఎస్ పార్టీ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ లాంటిదని ఇకదానికి భవిష్యత్ లేదని కాంగ్రెస్ పార్టీ అందరిదని ఇంకా పదిపది హేనేళ్లు ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ఉంటారని దీమావ్యక్తం చేశారు కార్యకర్తలందరికీ తాను అండగా ఉంటానన్న మల్ రెడ్డి ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలందరికీ





అందేలా కృషి చేయాలని పిలు పు నిచ్చారు ప్రజాసంక్షేమమే లక్ష్యంగా ఇళ్లు లేని వారికి ఇందిరమ్మ ఇళ్లు మహిళలకు ఉచిత బ స్సు ప్రయాణం పేదలకు సన్నబియ్యం రాయితీ పైగ్యాస్ అన్నదాతలకు రైతుభరోసాభీమా కళ్యాణ లక్ష్మి షాదీముబారక్ పెన్షన్లు ఇలా సంక్షేమ రాజ్యమే లక్ష్యంగా పథకాలు అమలుచేస్తున్నట్లు తెలి పారు నమ్మకాన్ని నిలబెట్టుకుంటా నియోజకవర్గంలో అధ్వాన పరిస్థితులను సహించలేక రాజకీ యాలక తీతంగా ప్రజలు ఏకమై తనను భారీమెజార్టీతో గెలిపించారని.వారిని నమ్మకాన్ని ని లబెట్టు కోవటమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు చెప్పారు అందుకోసమే హైదరాబాద్ లో కాకుండా తొర్రూర్ లోనే అందరికీ అందుబాటులో ఉంటున్నట్లు మల్ రెడ్డి తెలిపారు ఎస్ఐఆర్ పట్ల అప్రమ త్తత అవసరం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కాంగ్రెస్ ఓట్ల తొలగింపు కుట్రచేస్తోందని ఈక్రమంలోనే చేపట్టిన ఎస్ఐఆర్ పట్ల అప్రమత్తంగా ఉండా లని పార్టీ కార్యకర్తలకు పిలుపుని చ్చారు. అర్హులైన వారి ఒక్కఓటు కూడా తొలగించకుండా చూసే బాధ్యత ప్రతీ కార్యకర్త తీసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో డీసీ సీబీ ఛైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య బాటసింగారం సహకార సంఘం ఛైర్మన్ కొత్త పల్లి జైపాల్ రెడ్డి డైరెక్టర్లు గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ ఛైర్మన్ చిలుక మధుసూధన్ రెడ్డి ప్రజాప్ర తి నిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తాత్కాలిక మరియు ప్రభుత్వ ఉద్యోగులకు ఉచిత బీమా వర్తింపు..

- **తెలంగాణ ప్రభుత్వ చారిత్రాత్మక నిర్ణయం**

**మేడ్చల్ వెలుతురు జూన్ 24:**

తాత్కాలిక (కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్) ఉద్యోగులతో పాటు ప్రభుత్వ ఉద్యోగులకు కూడా ఉచిత బీమా సౌకర్యాన్ని కల్పిస్తూ తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమని తెలంగాణ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ (TGEJAC) మెడ్చల్ మల్కాజిగిరి జిల్లా చైర్మన్, తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ (TNGOs) జిల్లా అధ్యక్షులు శ్రీ బి. రవి ప్రకాష్ పేర్కొన్నారు.ప్రభుత్వ యంత్రాంగం సమర్థవంతంగా పనిచేయడంలో ప్రభుత్వ ఉద్యోగులు, తాత్కాలిక ఉద్యోగులు కీలక పాత్ర పోషిస్తున్నారని ఆయన తెలిపారు.

క్షేత్రస్థాయిలో ఎన్నో సవాళ్లు, ప్రమాదాలను ఎదుర్కొంటూ విధులు నిర్వర్తిస్తున్న ఉద్యోగులకు ఈ బీమా పథకం ఆర్థిక భద్రతతో పాటు మానసిక ధైర్యాన్ని కూడా కల్పిస్తుందన్నారు. ప్రమాదవశాత్తు మరణించినా లేదా ప్రమాదాలకు గురైనా వారి కుటుంబాలకు ఈ పథకం అండగా నిలిచి, భవిష్యత్తుకు భరోసా కల్పిస్తుందని పేర్కొన్నారు.

ఉద్యోగుల సంక్షేమానికి సంబంధించిన ఈ ప్రతిష్టాత్మక బీమా పథకానికి సంబంధించి 25-06-2026న హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో తెలంగాణ ప్రభుత్వం మరియు భాగస్వామ్య బ్యాంకుల మధ్య బీమా ఒప్పందాల (Signing Ceremony) కార్యక్రమం నిర్వహించబడనుంది. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి A. Revanth Reddy ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు.ఈ సందర్భంగా మెడ్చల్ మల్కాజిగిరి జిల్లా నుండి



తెలంగాణ ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో వివిధ ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ సంఘాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు మరియు ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని శ్రీ బి.

రవి ప్రకాష్ కోరారు.అదేవిధంగా, ఈ బీమా పథకం ప్రయోజనాలు ప్రతి అర్హ ఉద్యోగికి పూర్తిస్థాయిలో అందేలా ప్రభుత్వం అవసరమైన చర్యలు చేపట్టాలని, తాత్కాలిక ఉద్యోగులకు కూడా సమాన రక్షణ, భద్రత కల్పించడంలో ఈ పథకం ఒక మైలురాయిగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు.

ఉద్యోగుల సంక్షేమం పట్ల తెలంగాణ ప్రభుత్వం చూపుతున్న చిత్తశుద్ధికి, అలాగే తాత్కాలిక ఉద్యోగులకు కూడా ఈ బీమా పథకం వర్తించేలా కృషి చేసిన తెలంగాణ ఉద్యోగుల జేఏసీ రాష్ట్ర నాయక త్వానికి శ్రీ బి. రవి ప్రకాష్ హృదయపూర్వక అభినం దనలు తెలిపారు.

# ప్రభుత్వ భూమిలో మైసా కన్స్ట్రక్షన్ కోసం అక్రమ రహదారి?

**కుత్బుల్లాపూర్ (వెలుతురు ప్రతినిధి) జూన్ 24:**


పేట్ బషీర్‌బాద్ పరిధిలోని సర్వే నంబర్ 23లో ఉన్న విలువైన ప్రభుత్వ భూమిని మైసా కన్స్ట్రక్షన్ ప్రాజెక్టుకు అప్రోచ్ రోడ్డుగా వినియోగిస్తున్నారనే అంశంపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని సామాజిక కార్యకర్త ఆకుల సతీష్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన క్షేత్రస్థాయి పరిశీలన అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధి పేట్ బషీర్‌బాద్ సర్వే నంబర్ 23లో సుమారు 5.25 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని తెలిపారు. ఇందులో ఒక ఎకరా ప్రభుత్వ పాఠశాల కోసం, మరో భాగం పేదల అవసరాల కోసం, సుమారు రెండు ఎకరాలు ట్రాఫిక్ డీసీపీ జోనల్ కమాండ్ కంట్రోల్ రూమ్ నిర్మాణం కోసం (No.LC3/2550/2007) కేటా యించబడినట్లు పేర్కొన్నారు. ఈభూమికి ఆనుకుని ఉన్న సర్వే నంబర్లు 12, 24లో మైసా కన్స్ట్రక్షన్ (మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి భాగస్వామ్య సంస్థ అని ఆరోపిస్తూ) భారీ నిర్మాణ పనులు చేపట్టిందని, సరైన 60 అడుగుల అప్రోచ్ రోడ్ లేకపోయినా జీహెచ్ఎంసీ అనుమతులు (No. 1/C25/03336/2020) మంజూరు చేసినట్లు ఆరోపించారు. 2021లో హెచ్ఎండిఏ మాస్టర్ ప్లాన్ రోడ్డు (560, 561, 562) పేరుతో GO No.117/2021 ద్వారా ఉత్తర్వులు జారీ చేశారని, అనంతరం ప్రభుత్వ భూమిలో నిర్మించిన ట్రాఫిక్ డీసీపీ కార్యాలయం 25-06-2023న కూల్చివేయబడిందని పేర్కొన్నారు. దీనిపై అప్పటి పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ పాత్రపై విచారణ జరగాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా సంబంధిత నిర్మాణానికి సరైన అప్రోచ్ రోడ్ లేకపో వడంతో హైకోర్టులో WP No.17205/2024 పెండింగ్‌లో ఉండగా, కలెక్టర్, రెవెన్యూ, మున్సిపల్ అధికారుల పూర్తి అనుమతులు లేకుండానే ప్రభుత్వ







భూమిలో తారు రోడ్డు నిర్మించారనే ఆరోపణలు చేశారు. మైసా కన్స్ట్రక్షన్ ప్రాజెక్టు వద్ద సుమారు 1200 గజాల ప్రభుత్వ భూమి ఆక్రమణ జరిగిందని గతంలో పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ అధికారులు సరైన చర్యలు తీసుకో లేదని ఆరోపించారు.ఇటీవల ప్రజావాణిలో చేసిన ఫిర్యాదు మేరకు, సంబంధిత ప్రభుత్వ భూమికి ఫెన్సింగ్ ఏర్పాటు చేసి రక్షించాలని హైడ్రా కమిషనర్ కార్యాలయం నుంచి LR No. B/152/2026, Dt: 02-03-2026 ద్వారా లేఖ పంపినట్లు తెలిపారు. ఈనేపథ్యంలో ప్రభుత్వ భూమిలో నిర్మించిన రహదారిపై విచారణ జరపాలి.ప్రభుత్వ భూమిని రక్షించాలని డిమాండ్ చేశారు. అవసరమైతే పార్క్ లేదా ట్రాఫిక్ డీసీపీ కార్యాలయానికి కేటాయించాలని కోరారు.



మైసా కన్స్ట్రక్షన్‌కు ఇచ్చిన అనుమతులపై సమీక్ష చేయాలని, గతంలో తీసుకున్న పరిపాలనా నిర్ణయాలపై విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో నల్ల జై శంకర్ గౌడ్, పులి బలరామ్, ఎల్లస్వామి, అంకం సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించి, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

- **జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం నాడు 1 సంవత్సరం నుండి 19 సంవత్సరంలో వయసు గల పిల్లలకు నులిపురుగుల నివారణ మందు (ఆల్బెండజోల్) మాత్రమేయించండి**
- **స్టాప్ డయేరియా కాంపెయిన్ విజయవంతం చేయండి**
- **జి.జితేందర్ రెడ్డి అడిషనల్ కలెక్టర్ (స్థానిక సంస్థలు) హైదరాబాద్**

హైదరాబాద్ వెలుతురు జూన్ 24:

బుధవారం రోజున కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో పల్స్ పోలియో వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం, జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం మరియు స్టాప్ డైరీ క్యాంపెయిన్ పై జిల్లా టాస్క్ ఫోర్స్ సమావేశము జరిగింది. ఈ కార్యక్రమంలో స్వాగత ఉపన్యాసం చేస్తూ డా: పుట్ల శ్రీనివాస్ జిల్లా వైద్య& ఆరోగ్యశాఖ అధికారి, జిల్లాలో ఈ మూడు కార్యక్రమాల గురించి సవివరంగా వివరిస్తూ కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా అధికారులకు, ప్రోగ్రామ్ ఆఫీసర్స్ కు, సీనియర్ పబ్లిక్ హెల్త్ ఆఫీసర్స్ కు, స్వచ్ఛంద సంస్థలకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో శ్రీ జితేందర్ రెడ్డి గారు అడిషనల్ కలెక్టర్ (స్థానిక సంస్థలు) పాల్గొని జిల్లాలో ఈ మూడు కార్యక్రమాల గురించి ,చేస్తున్న ఏర్పాట్ల గురించి వివరించారు. పల్స్ పోలియో కార్యక్రమాన్ని అన్ని డిపార్ట్మెంట్ అధికారుల సమన్వయంతో వారి సిబ్బందితో కలిసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.జిల్లా విద్యాశాఖ అధికారి పల్స్ పోలియో బూతులున్న పాఠశాలను ఆదివారం రోజున తెరిచి ఉంచాలని ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొనాలని కోరారు. విద్యుత్ శాఖను ఈ సందర్భంగా విద్యుత్




సరఫరాకు అంతరాయం కలగకుండా నిరంతరంగా సరఫరా చేయాలని సూచించారు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖకు అన్ని కోఆర్డినేషన్ డిపార్ట్మెంట్ సహకారం అందించి , అందరూ కలిసి సమన్వయంతో పోయే కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు.స్టాప్ డయేరియా క్యాంపెయిన్ పై మాట్లాడుతూ నీళ్ల విరేచనాల నివారణ ప్రాముఖ్యత గురించి అవగాహన కార్యక్రమాలు జిల్లాలో చేపట్టాలని డయేరియా నుండి పిల్లలను రక్షించి మరణాల సంభవించకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని , ఆరోగ్య సేవలు అందించాలను కోరారు. చేతుల శుభ్ర పరుచుకోవడం, వ్యక్తిగత పరిశుభ్రత, హాస్టల్లో వంట చేసే సిబ్బంది వ్యక్తిగత పరిశుభ్రత, వంటగది శుభ్రత, టాయిలెట్స్, పరిసరాల పరిశుభ్రత గురించి ప్రతి ఒక్కరు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. హైరిస్క్ ఏరియాస్ , మురికి వాడలో నివసించే పిల్లల గురించి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని వైద్య సేవలు క్రమం తప్పకుండా అందించాలని కోరారు. జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం నాడు 19 సంవత్సరాల లోపు పిల్లలందరికీ ఆల్బెండజోళ్ళు మాత్రలు వేయించాలని కోరారు. క్యాంపెయిన్ మోడ్ ద్వారా మొదటి రోజె అందరికీ మాత్రలు వేయించాలని వేయించాలని. దీనిపై ప్రజల్లో అవగాహన కల్పించాలని వైద్య ఆరోగ్యశాఖను కోరారు. ఈ కార్యక్రమాన్ని కూడా వైద్య ఆరోగ్యశాఖతోపాటు వివిధ అనుబంధ శాఖల అధికారుల సమన్వయంతో కలిసి కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు.డా: పుట్ల శ్రీనివాస్ , జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి మాట్లాడుతూ పల్స్ పోలియో 0 నుండి ఐదు సంవత్సరాలలోపు పిల్లలం



దరికీ పోలియో చుక్కలు వేయడానికి అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి అయినవి అని , వైద్యులకు, పారామెడికల్ సిబ్బందికి ఈ కార్యక్రమం పై శిక్షణ పూర్తయిందని , ఈ కార్యక్రమంలో పాల్గొని సిబ్బంది అందరూ ఆదివారము 28--6-2026 రోజున ఉదయం ఏడు గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు పోలియో బూతులలో పోలియో చుక్కలు వేస్తారని ప్రతి తల్లిదండ్రులు తమ ఐదు సంవత్సరాలు లోపు పిల్లలందరినీ బూతుకు తీసుకెళ్లి పోలియో చుక్కలు వేయించాలని కోరారు. బూతు రోజు ఏదైనా అత్యవసర పని ఉండి పిల్లలను బూతుకు తీసుకురాని వారికోసం తేదీ 29, 30, సిబ్బంది గృహ దర్శనం చేసి చుక్కలు వేసుకొని పిల్లలకు చుక్కలు వేస్తారని తెలియజేశారు. మూడు రోజులలో మన హైదరాబాద్ జిల్లాను ఒక పిల్లవాడు కూడా తప్పిపోకుండా అందరికీ పోలియో చుక్కలు వేస్తామని వేసి 100% లక్ష్యాలను చేరుకుంటామని అందుకు జిల్లా అంతర్ శాఖల అధికారుల సమన్వయంతో, సహకారంతో కార్యక్రమాన్ని విజయవంతం చేస్తామని, అధికారులను ఈ కార్యక్రమానికి సహకరించాలని కోరారు. స్టాప్ డయేరియా కాంపెయిన్ పై క్లుప్తంగా వివరించారు. పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత, పరిశుభ్రమైన ఆహారము, పరి శుభ్రమైన కూరగాయలు, ద్వారా నీళ్ల విరోచనాలు అరికట్టవచ్చని, ముఖ్యంగా హాస్టల్ లో వంట చేసే వారు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని తెలియజేశారు. అన్ని ఆరోగ్య కేంద్రాల్లో, అంగన్వాడి కేంద్రాలలో ఓఆర్ఎస్ జింకు కార్నర్స్ ఏర్పాటు చేశామని ఈ సందర్భంగా తెలియజేశారు. నులి పురుగుల నివారణ దినోత్సవం తేదీ 13-6-2026 రోజున 1సంవత్సరం నుండి 19 సంవత్సరాల లో పిల్లలందరికీ ఆల్బెండజోల్ మాత్రలు పిల్లలం దరికీ అందిస్తామని, తెలియజేశారు. ఈ మాత్రలను స్వయంగా మా సిబ్బంది పిల్లలకు వేయిస్తారని తెలియజేశారు.ప్రజాలకు ఈ కార్యక్ర మాలపై అవగాహన కనిపిస్తున్నామని తెలియజేశారు.జిల్లా సంక్షేమ అధికారి (మహిళ మరియు శిశుసంక్షేమ శాఖ) అక్కేశ్వరరావు మాట్లాడుతూ పల్స్ పోలియో కార్యక్రమంలో సూపర్వైజర్ స్టాప్, అంగన్వాడి సిబ్బంది అందరూ పాల్గొంటారని తెలియజేశారు. అంగన్వాడి కేంద్రాలలో ఓఆర్ఎస్ జింకు కార్నర్ ఏర్పాటు చేశామని తెలియజేశారు. జాతీయ నులిపురుగుల దినోత్సవం పై మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలు ఉన్న పిల్లలందరికీ మరియు బడికి వెళ్ళని 19 సంవత్సరంలోపూ పిల్లలం దరికీ ఆల్బెండజోళ్ళు మాత్రం అందజేస్తామని తెలిపారు.జిల్లా విద్యాశాఖ అధికారి యాదయ్య ఈ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ పల్స్ పోలియో కార్యక్రమంలో మా పాఠశాల సిబ్బంది, పోలియో భూతులుగా ఉన్న పాఠశాలను తెలిసి ఉంచుతామని తెలియజేశారు. పాఠశాలలో నీళ్ల విరోచనాల నియంత్రణపై, విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు చేపడ తామని కోరారు. జాతీయ నులిపురుగుల దినోత్సవం నాడు అన్ని స్కూళ్లలో ఆల్బెండజోల్ మాత్రలు వేయడానికి అన్ని చర్యలు తీసుకుంటామని కోరారు. డా: సుధీర్ ప్రోగ్రామ్ ఆఫీసర్/హాస్పిటల్స్ ఇన్స్పెక్షన్(DCH) మాట్లాడుతూ ఆల్బెండజోళ్ళు మాత్రలు వేసుకుంటే ఇలాంటి దుష్పరి ణామాలు ఉండవని, ఏదైనా కేసులు నమోదైతే చికిత్స చేయడానికి వైద్యులు సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలియజేశారు. ఓఆర్ఎస్ మరియు జింకు కార్నర్ ప్రాముఖ్యత గురించి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి వైద్యాధికారులు, సిబ్బంది కూడా పాల్గొంటున్నారు.ఈ సమావేశంలో పల్స్ పోలియో కార్యక్రమం యొక్క వాల్ పోస్టర్ ను ఆవిష్క రించారు.ఇంకా ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు , స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్, ఇతర వెల్ఫేర్ అధికారులు, డా: శ్రీధర్ జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి, సీనియర్ పబ్లిక్ హెల్త్ ఆఫీసర్, జిల్లా మాస్ మీడియా అధికారి జక్కుల రాములు, సిబ్బంది పాల్గొన్నారు.

# హెల్త్ మరియు హైజీన్ పై విద్యార్థినులకు అవగాహనా కార్యక్రమం

**మోత్కూర్, జూన్ 24,వెలుతురు న్యూస్ :**



బుధవారం నాడు మోత్కూరు మండలం కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో యూనిసెఫ్ (UNICEF) ప్రాజెక్టులో భాగంగా మహితా సంస్థ సహకారంతో స్కోప్ సంస్థ ఆధ్వర్యంలో "హెల్త్ & హైజిన్" విషయంపై బాలికలకు అవగాహన కల్పించారు . పాఠశాల ఎస్ఓ యాదమ్మ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మోత్కూర్ PHC పరిధిలోని ఏ.ఎన్.ఎం. B.నాగమణి ఆడ పిల్లలకు వయసు రీత్యా సంభవించే మార్పులకు అనుగుణంగా పాటించవలసిన వ్యక్తిగత పరిశుభ్రత, మానసిక శారీరక మార్పుల గురించి, వాటికి అనుగుణంగా తీసుకోవలసిన పోషకాహార విలువలు, తీసుకోవల్సిన తగు జాగ్రత్తల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో స్కోప్ సంస్థ మండల కోఆర్డినేటర్ కురిమేటి యాదయ్య, నీడ్ NGO అధ్యక్షులు కానుగంటి శ్రీశైలం, ఉపాధ్యాయనీలు M. సుజాత, కే వసుంధర, పి. గాంధీ లక్ష్మి, ఏ.జ్యోతి, అనిత, లక్ష్మీదేవి, విద్యార్థినిలు పాల్గొన్నారు.

# ఈనాడు విలేఖరి సురేందర్ రెడ్డి కుమార్తె వివాహానికి హాజరైన సమ్మిగౌడ్ చిలువేరు

- **నూతన వధూవరులకు పట్టువస్త్రాలు బహుకరించి, ఆశీర్వధించిన సమ్మిగౌడ్ చిలువేరు..**

**కేసముద్రం, వెలుతురు జూన్ 24:**



'ఈనాడు' మండల రిపోర్టర్ దిమ్మిరెడ్డి సురేందర్ రెడ్డి–జ్యోతి దంపతుల కుమార్తె అక్షితారెడ్డి వివాహం రాకేష్ రెడ్డితో అమీనాపురం గ్రామంలోని MK ఫంక్షన్ హాల్ లో బుధవారం ఘనంగా జరిగింది. ఈ వేడుకకు బంధుమిత్రులు, పాత్రికేయులు,రాజకీయ ప్రముఖులు హాజరయ్యారు. ప్రత్యేక ఆహ్వానం మేరకు సమ్మి గౌడ్ ఫౌండేషన్ అధినేత సమ్మన్న విచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదించి పట్టువస్త్రాలు బహూకరించి నిండు నూరేళ్లు ,ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో ఆనందంగా గడపాలని ఆశీర్వధించారు..ఇరు కుటుంబ సభ్యులు హాజరైన అతిథులకు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రజలకు దగ్గరగా ఉండాలి ప్రజల మాటను వినాలి గౌరవించాలి



- **అప్పుడే ప్రజల్లో నాయకుడిగా మనగలుగుతాం**
- **ఓడిన గెలిచిన ప్రజల మధ్యనే ఉండాలి ఆపదొచ్చిన సాపదొచ్చిన ఆదుకోవాలి**
- **నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు అందర్నీ సమన్వయం చేసుకోవాలి**
- **పార్టీని బలోపేతం చేయాలి ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి**
- **ప్రతిపక్షంలో ఉన్న అధికార పక్షంలో ఉన్న నియోజకవర్గ అభివృద్ధిలో మాత్రం రాజీ పడలేదు పడను**
- **మండల, పట్టణ అధ్యక్షుల ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి**

**చౌటుప్పల్ వెలుతురు జూన్ 24:**

నాయకుడనే వాడు ప్రజలకు దగ్గరగా ఉండి వారి బాధలు విని, వారిని గౌరవించినప్పుడే నాయకుడిగా ప్రజల్లో మనగలుగుతాడని అన్నారు గౌరవ మునుగోడు శాసనసభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి గారు... చౌటుప్పల్ పట్టణంలోని వ్యక్తిగత క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన నూతనంగా ఎంపికైన చౌటుప్పల్ మండల అధ్యక్షుడు చౌటుప్పల్ పట్టణ అధ్యక్షుల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరై ఇరువురిని అభినందించారు... గ్రామస్థాయిలో మండల స్థాయిలో పట్టణ స్థాయిలో నియోజకవర్గస్థాయిలో అందరం కలిసికట్టుగా పనిచేస్తేనే సరైన ఫలితాలు వస్తాయని 2018 ఎన్నికల్లో మొత్తం టిఆర్ఎస్ పార్టీ గెలిస్తే మునుగోడు లో మాత్రం కాంగ్రెస్ పార్టీ గెలిచిందని గుర్తు చేశారు.. అందరూ కష్టపడతారని రాజకీయాలలో ఉండేవారు ఓపికతో పనులు చేసుకుంటూ పోతే పదవులు వస్తాయని అన్నారు.. నాయకుడనేవాడు వ్యక్తిగతంగా మంచివాడ కాదా ప్రజలకు అందుబాటులో ఉంటున్నాడా లేదా ప్రజలకు మంచి పనులు చేస్తున్నాడా లేదా అని ప్రజలు సునిశితంగా గమనిస్తున్నారని అన్నారు.. గెలిచిన తర్వాత ప్రవర్తనలో మార్పు వస్తే వచ్చేసారి ప్రజల తీర్పు వ్యతిరేకంగా ఉంటుందని గుర్తు చేశారు... ప్రతి నాయకుడు ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకోవాలన్నారు. నూతనంగా ఎన్నికైన చౌటుప్పల్ మండల అధ్యక్షుడు బోయ దేవేందర్ , చౌటుప్పల పట్టణ అధ్యక్షుడు కాసర్ల శ్రీనివాస్ రెడ్డి లు అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ రాజగోపాల్ రెడ్డి గారిని శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల ముఖ్య నాయకులు మున్సిపల్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# నల్గొండను మోడల్ సిటీగా తీర్చిదిద్దుతాం - మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి

- **రూ.1.20 కోట్లతో ఆర్టీసీ బస్ స్టాండ్ ఆధునీకరణ పనులకు శ్రీకారం - నల్గొండలో రెండు సిటీ బస్సులను ప్రారంభించిన మంత్రి**
- **ప్రజా ప్రభుత్వంలో రాష్ట్రవ్యాప్తంగా 2,815 కొత్త బస్సులు — నల్గొండకు 70కిపైగా బస్సుల కేటాయింపు**
- **మహాలక్ష్మి పథకంతో రాష్ట్రంలో 383 కోట్లకు పైగా మహిళల ఉచిత ప్రయాణాలు***
- **మహిళా సమాఖ్యల ద్వారా 553 బస్సుల నిర్వహణ — నెలకు రూ.3.84 కోట్ల ఆదాయం**
- **కాలుష్య నియంత్రణకు ఎలక్ట్రిక్ బస్సుల విస్తరణపై ప్రభుత్వం దృష్టి**

**రింగ్ రోడ్డు, ఎక్స్‌ప్రెస్ వేలు, గ్రీన్ ఫీల్డ్ హైవేలు, డ్రై పోర్ట్‌తో నల్గొండకు కొత్త రూపు**

**రోడ్లు భవనాలు శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి**

**నల్గొండ వెలుతురు జూన్ 24:**





ప్రజల అవసరాలకు అనుగుణంగా నల్గొండను ఆధునిక నగరంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర రోడ్లు, భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. నల్గొండ ఆర్టీసీ బస్ స్టాండ్‌లో రూ.1.15 కోట్ల వ్యయంతో చేపడుతున్న విస్తరణ, ఆధునీకరణ పనులకు బుధవారం ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం నల్గొండ పట్టణంలో తొలిసారిగా ప్రవేశ పెట్టిన రెండు సిటీ బస్సులను ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ఇటీవల నల్గొండ మున్సిపాలిటీ నుంచి రాష్ట్రంలో 8వ మున్సిపల్ కార్పొరేషన్‌గా ఎదగడం నగర అభివృద్ధికి కొత్త అవకాశాలు తెరిచిందన్నారు. రాబోయే రోజుల్లో నల్గొండ వాణిజ్య, విద్య, వైద్య, పారిశ్రామిక రంగాలకు కేంద్రంగా మారి రాష్ట్రంలోనే కీలక హబ్‌గా అవతరిస్తుందని పేర్కొన్నారు.పెరుగుతున్న ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని బస్టాండ్‌లో ఫౌంటెన్లు, ఆధునిక మరుగుదొడ్లు, వెయిటింగ్ గార్డెన్, కొత్త కౌంటర్లు, రెండు అదనపు ప్లాట్‌ఫారమ్‌లు, పార్కింగ్ సదుపాయాల అభివృద్ధి చేపడుతున్నట్లు తెలిపారు. ఈ పనుల కోసం అదనంగా రూ.5 కోట్ల నిధులు ఖర్చు చేస్తున్నట్లు వెల్లడించారు.నల్గొండ పట్టణ ప్రజలు, ముఖ్యంగా మహిళలు మరియు విద్యార్థుల రవాణా అవసరాలను దృష్టిలో ఉంచుకుని సిటీ బస్సు సేవలను ప్రారంభించినట్లు తెలిపారు. చెరువుగట్టు–ఎస్ఎల్‌బీసీ మార్గంతో పాటు ధరవేశిపురం–దుప్పలపల్లి మార్గంలో సిటీ బస్సులు నడిచేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. మెడికల్ కాలేజ్ విద్యార్థులు, మహిళలు ఇకపై మరింత సౌకర్యవంతంగా ప్రయాణించగలరన్నారు.ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా రూ.1,078 కోట్ల వ్యయంతో 2,815 కొత్త బస్సులను కొనుగోలు చేశామని, అందులో 70కిపైగా బస్సులు నల్గొండ జిల్లాకు కేటాయించామని మంత్రి వెల్లడించారు. పెరుగుతున్న కాలుష్యాన్ని దృష్టిలో ఉంచుకుని భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా ఎలక్ట్రిక్ బస్సులను కూడా అందుబాటులోకి తీసుకొస్తున్నామని చెప్పారు.

### మహాలక్ష్మి పథకంతో మహిళలకు భారీ లబ్ది

మహిళల ఆర్థిక సాధికారతే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్న మంత్రి, మహాలక్ష్మి పథకం కింద ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నామని గుర్తుచేశారు. ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 383 కోట్లకు పైగా ఉచిత ప్రయాణాలు నమోదయ్యాయని, దీని ద్వారా మహిళలు సుమారు రూ.10,950 కోట్ల ప్రయాణ ఖర్చును ఆదా చేసుకున్నారని తెలిపారు. నల్గొండ జిల్లాలోనే 8.21 కోట్ల మంది మహిళలు ఉచిత ప్రయాణం చేసి రూ.382.58 కోట్లు ఆదా చేసుకోగా, ఒక్క నల్గొండ డిపో పరిధిలోనే 2.47 కోట్ల మంది మహిళలు ప్రయాణించి రూ.112.45 కోట్ల ప్రయాణ ఖర్చును ఆదా చేసుకున్నారని వెల్లడించారు.

### మహిళలను ఆర్థిక భాగస్వాములుగా తీర్చిదిద్దుతున్నాం

కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో మహిళా సంఘాలను ప్రభుత్వ కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేస్తున్నామని మంత్రి తెలిపారు. మహిళలు కేవలం ప్రయాణికులుగానే కాకుండా, పెట్రోల్ బంకులు, బస్సుల యాజమాన్య బాధ్యతలు నిర్వహించే స్థాయికి ఎదుగుతున్నారని చెప్పారు.

ఇప్పటివరకు మహిళా సమాఖ్యల ద్వారా 553 బస్సులను కొనుగోలు చేయించామని, ఒక్కో బస్సుకు నెలకు రూ.70 వేల చొప్పున మొత్తం రూ.3.84 కోట్లను ప్రభుత్వం చెల్లిస్తోందన్నారు. గ్రామీణ మహిళలతో పాటు పట్టణ ప్రాంతాల మహిళా సంఘాలు, మెప్మా గ్రూపులను కూడా ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం చేయాలని తాను హైదరాబాద్‌లో జరిగిన మహిళా బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని స్వయంగా కోరినట్లు తెలిపారు. దీనివల్ల పట్టణ మహిళలకు కూడా పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తాయని చెప్పారు.

మంచి బస్సులకు మంచి రోడ్లు అవసరం

ఆర్టీసీ మరింత బలోపేతం కావాలంటే నాణ్యమైన రహదారులు అవసరమని మంత్రి పేర్కొన్నారు. ఈ నెల 28న కనగల్ లో ముఖ్యమంత్రి చేతుల మీదుగా రాష్ట్రంలో భారీ హ్యామ్ రోడ్ల ప్రాజెక్టులకు శంకుస్థాపన జరగనున్నట్లు తెలిపారు. నల్గొండ–కనగల్ మార్గంతో పాటు జిల్లాలో పలు కీలక రహదారులు ఆధునీకరణకు సిద్ధమవుతున్నాయని చెప్పారు.

నల్గొండ అభివృద్ధి వేగంగా కొనసాగుతోందని, ఇప్పటికే రింగ్ రోడ్డు నిర్మాణం కొనసాగుతోందని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఎక్స్‌ప్రెస్ వేలు, గ్రీన్‌ఫీల్డ్ హైవేలు, హైస్పీడ్ రైలు మార్గాలు, డ్రై పోర్ట్ వంటి ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులు జిల్లాకు రానున్నాయని వెల్లడించారు.

### నల్గొండతో నాకు పేగుబంధం

నల్గొండ ప్రజలు తనపై చూపుతున్న ప్రేమ, ఆదరణను ఎప్పటికీ మరువలేనని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. "నల్గొండ ప్రజలతో నాకు రాజకీయ సంబంధం మాత్రమే కాదు, పేగుబంధం ఉంది. ఈ జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి రాష్ట్రంలో ఆదర్శ జిల్లాగా నిలపడం నా బాధ్యత" అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాజీ కలెక్టర్ ఉప్పల్ గారిని మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. నల్గొండ జిల్లా కలెక్టర్‌గా పనిచేసిన సమయంలో ప్రజల పట్ల ఎంతో ఆప్యాయతతో, అంకితభావంతో సేవలందించి ప్రజల అభిమానాన్ని పొందారని కొనియాడారు. ఈ కార్యక్రమానికి విచ్చేసినందుకు నల్గొండ జిల్లా ప్రజల తరపున ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కురిసిషా ఖాన్, జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ గారు, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ గారు, మేయర్ బుర్రి చైతన్య రెడ్డి, డిప్యూటీ మేయర్ అమీర్ అలీ, రాష్ట్ర ప్రణాళిక & ఆర్థిక శాఖ కార్యదర్శి గౌరవ్ ఉప్పల్, డిప్యూటీ మేయర్ అమీర్ అలీ, ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్లు, అధికారులు, ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

# డ్రగ్స్ నియంత్రణ ప్రతి ఒక్కరి బాధ్యత

- **మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం స్వప్న.**

**మోత్కూర్, జూన్ 24,వెలుతురు న్యూస్**



డ్రగ్స్ నియంత్రణలో ప్రతి ఒక్కరు బాధ్యత వహించి ఆరోగ్యకరమైన సమాజం కోసం కృషి చేయాలని మోత్కూరు మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం స్వప్న కోరారు. బుధవారం పురపాలిక కార్యాలయం వద్ద డ్రగ్స్ నియంత్రణపై ముగ్గులు వేసి, ప్రజలకు అవగాహన కల్పించారు. ముఖ్యంగా విద్యార్థులు యువకులు మత్తుపదార్థాలకు దూరంగా ఉండి తమ జీవితాలను తీర్చిదిద్దుకోవాలని కోరారు. కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక సీఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ డ్రగ్స్ మహమ్మారికి అలవాటు పడితే జీవితాలు నాశనమైపోతాయని తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల అప్రమత్తంగా ఉండి డ్రగ్స్ జోలికి వెళ్లకుండా జాగ్రత్తగా కనిపెట్టాలని సూచించారు. కొందరు డ్రగ్స్ అలవాటు పడి తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని వీరి పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో ఏఎస్ఐ వెంకన్న మున్సిపాలిటీ సిబ్బంది కే. రేణుక సునీత,సుప్రియ, సరిత,ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# 13 వ డివిజన్ మార్కండేయనగర్‌లో ఓపెన్ జిమ్

- **1 వ డివిజన్ బృందావన్ కాలనీలో రూ.29.70 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

**కరీంనగర్ వెలుతురు జూన్ 24:**



కరీంనగర్ నగర అభివృద్ధిలో భాగంగా నగరంలోని 13వ డివిజన్ మార్కండేయనగర్‌లో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రివర్యులు శ్రీ బండి సంజయ్ కుమార్ గారి సహకారంతో మలయప్ప ఫౌండేషన్ CSR నిధుల ద్వారా ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్‌ను నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ గారు ప్రారంభించారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్య పరిరక్షణకు మరియు యువతలో ఫిట్‌నెస్‌పై అవగాహన పెంపొందించేందుకు ఓపెన్ జిమ్‌లు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. నగరంలోని ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో 13వ డివిజన్ కార్పొరేటర్ తేళ్ల లక్ష్మి రమేష్ గారు, మున్సిపల్ అధికారులు, నాయకులు, మహిళలు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.అనంతరం నగరంలోని 1వ డివిజన్ బృందావన్ కాలనీలో రూ.29.70 లక్షల మున్సిపల్ సాధారణ నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్డు మరియు డ్రైన్ నిర్మాణ పనులకు నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ గారు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, నగరంలోని ప్రతి డివిజన్‌లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ ప్రజలకు మెరుగైన రహదారులు, డ్రైనేజీ వ్యవస్థలు అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో 1వ డివిజన్ కార్పొరేటర్ భారి అపర్ణ జితేందర్ గారు, డీఈ వెంకటేశ్వర్లు గారు, మున్సిపల్ అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, మహిళలు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# మానకొండూర్ ను మాదకద్రవ్య రహిత మండలంగా మారుద్దాం

**మానకొండూరు, వెలుతురు జూన్ 24:**

యువతను, విద్యార్థులను మాదకద్రవ్యాల మహమ్మారి నుండి రక్షించి, ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించే లక్ష్యంతో మానకొండూరు మండలంలోని ఊటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అవగాహన కార్యక్రమం ఘనంగా జరిగింది. భారత ప్రభుత్వం చేపట్టిన "నషా ముక్త్ భారత్ అభియాన్" (వ్యసన రహిత భారత్) వారోత్సవాలలో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ప్రస్తుత కాలంలో సామాజిక మాధ్యమాల ప్రభావం వల్ల మాదకద్రవ్యాల వినియోగం పట్ల ఆకర్షితులయ్యే ప్రమాదం పెరిగిందని వక్తలు ఆందోళన వ్యక్తం చేశారు. ఆధునిక సాంకేతికతను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలే తప్ప, వ్యసనాలకు బానిస కావద్దని సూచించారు. మాదకద్రవ్యాల వల్ల శారీరక, మానసిక ఆరోగ్యం దెబ్బతినడమే కాకుండా, విద్యార్థుల బంగారు భవిష్యత్తుఅంధకారమవుతుందని హెచ్చరించారు. జూన్ 17 నుండి 26 వరకు జరుగుతున్న ఈ అవగాహన వారోత్సవాల్లో భాగంగా, విద్యార్థులకు మాదకద్రవ్యాల దుష్పరిణామాలపై పూర్తిస్థాయి వివరణ ఇచ్చారు. మాదకద్రవ్య రహిత మానకొండూర్" లక్ష్యంగా ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ప్రతిజ్ఞ చేశారు.వ్యసనాలకు దూరంగా ఉంటూ, క్రీడలు, చదువుపై దృష్టి పెట్టాలని విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు రమాదేవి, మిషన్ వాత్సల్య ప్రతినిధి సాదినేని రమేష్, పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులందరూ వ్యసనాలకు వ్యతిరేకంగా పోరాడతామని, సమాజంలో చైతన్యం తీసుకువస్తామని ప్రతిజ్ఞ చేశారు.



# జహీరాబాద్ డీఎస్పీ కార్యాలయాన్ని తనిఖీ చేసిన డీఐజీ ఎల్.ఎస్. చౌహాన్

- ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ, పోక్సో, అత్యాచార కేసుల్లో నాణ్యమైన దర్యాప్తుకు ఆదేశం...
- నిమ్జ్ నేపథ్యంలో ఆర్థిక నేరాలపై అప్రమత్తంగా ఉండాలని సూచన...
- సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి నేరాల నియంత్రణకు ప్రాధాన్యం....
- సరిహద్దు ప్రాంతాల్లో అక్రమ రవాణాపై కట్టుదిట్టమైన నిఘా అవసరం....

**జహీరాబాద్ వెలుతురు, జూన్ 24:**





వార్షిక తనిఖీలలో భాగంగా జోగులాంబ జోన్–7 డీఐజీ, చార్మినార్ జోన్ ఇన్‌చార్జ్ డీఐజీ ఎల్.ఎస్. చౌహాన్, ఐపీఎస్. బుధవారం సంగారెడ్డి జిల్లా లోని జహీరాబాద్ డీఎస్పీ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్., అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి, ఐపీఎస్.లతో కలిసి స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు తమ వంతు సందేశాన్ని ఇచ్చారు.అనంతరం డీఎస్పీ కార్యాలయం పరిసరాల పరిశుభ్రత, సిబ్బంది బ్యారక్స్, స్టేషన్ రికార్డుల నిర్వహణను క్షుణ్ణంగా పరిశీలించారు. స్టేషన్ రికార్డులను తనిఖీ చేసిన డీఐజీ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ, పోక్సో, అత్యాచారాలు, వరకట్న వేధింపులు, డౌరీ డెత్ వంటి సున్నితమైన కేసుల్లో నాణ్యమైన దర్యాప్తు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. సబ్ డివిజన్ పరిధిలో చోటుచేసుకుంటున్న వివిధ నేరాలను అరి కట్టేందుకు ఎప్పటికప్పుడు పోలీసు అధికారులకు తగిన సూచనలు, మార్గదర్శకాలు అందించాలని డీఎస్పీకి సూచించారు.దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న మిస్సింగ్ కేసులు, నాన్ బెయిలబుల్ వారెంట్ (ఎన్‌బీడబ్ల్యూ) కేసుల పరిష్కారానికి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి త్వరిత గతిన విచారణ పూర్తి చేయాలని ఆదేశించారు. జహీరాబాద్ వేగంగా అభివృద్ధి చెందుతున్న పట్టణమని, నిమ్జ్ (నేషనల్ ఇన్వెస్ట్‌మెంట్ అండ్ మ్యాన్యుఫ్యాక్చరింగ్ జోన్) రాకతో ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు ఆర్థిక నేరాలు కూడా పెరిగే అవకాశం ఉందని హెచ్చరించారు.ఆర్థిక నేరాలను అరికట్టేందుకు అనుమానాస్పద ప్రాంతాల్లో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమాలు నిర్వహించాలని, అనుమానిత వ్యక్తులు, వాహనాలపై ప్రత్యేక నిఘా ఉంచి చట్టవిరుద్ధ కార్య కలాపాలను నియంత్రించాలని సూచించారు. జహీరాబాద్ రాష్ట్ర సరిహద్దు ప్రాంతం కావడంతో ఇతర రాష్ట్రాల నుంచి అక్రమ రవాణా జరిగే అవకాశం ఉందని, ప్రభుత్వ ఆదాయానికి గండికొట్టేలా జరిగే అక్రమ కార్యకలాపాలను అడ్డుకునేందుకు చెక్‌పోస్టులను మరింత పకడ్బందీగా నిర్వ హించాలని ఆదేశించారు.సరిహద్దు ప్రాంతాలతో పాటు తరచుగా రోడ్డు ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్‌ల వద్ద సీసీ కెమెరాల నిఘాను కట్టుదిట్టం చేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదపూ ర్వకంగా వ్యవహరించాలని, వారి సమస్యలను ఓపికగా విని తగిన పరిష్కారం చూపుతామనే నమ్మకాన్ని కల్పించాలని సిబ్బందికి సూచించారు.ప్రతి ఫిర్యాదును ఆన్‌లైన్‌లో నమోదు చేయడంతో పాటు, అన్ని కేసుల ఫైళ్లను నిర్ణీత గడువులోగా సీసీటీఎన్ఎస్‌లో అప్‌లోడ్ చేయాలని ఆదేశించారు. స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్లు, సస్పెక్ట్ హిస్టరీ షీటర్ల వివరాలను ఎప్పటికప్పుడు సమీక్షించి ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు. పగలు, రాత్రి బీట్ విధుల్లో అనుమానిత వ్యక్తుల వేలిముద్రలను పాపిలాన్ పరికరాల ద్వారా పరిశీలించి పాత నేరస్తులను గుర్తించాలని చెప్పారు.సీసీటీఎన్ఎస్–2.0, పిటిషన్ మేనేజ్‌మెంట్ సిస్టమ్, టీఎస్–కాప్, హెచ్ఆర్ఎంఎస్, ఈ–సాక్ష్య, టెక్ డాటం, ఐరాడ్ దర్పణ్, సీఈఐఆర్, సైబర్ క్రైమ్ పోర్టల్, సీడీఆర్, పోర్టబుల్ ఫింగర్ ప్రింట్ డివైస్ వంటి ఆధునిక సాఫ్ట్‌వేర్ అప్లి కేషన్లపై పూర్తి స్థాయి అవగాహన పెంపొందించుకొని, సాంకేతికతను సమర్థవంతంగా వినియోగించి నేరాల నియంత్రణలో మరింత మెరుగైన ఫలితాలు సాధించాలని సూచించారు.సమాజంలో జరుగుతున్న నేరాలు, రోడ్డు ప్రమాదాలు, సైబర్ నేరాల నివారణ కోసం కమ్యూనిటీ పోలీసింగ్ ద్వారా విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, నేరాల నివారణలో సీసీ కెమెరాల ప్రాధాన్యతను ప్రజలకు వివరించి గ్రామాల్లో కూడా సీసీ కెమెరాల ఏర్పాటు కోసం చర్యలు తీసుకోవాలని సూచించారు.అనంతరం సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడిన డీఐజీ ఎల్.ఎస్. చౌహాన్, విధి నిర్వహణలో నిబద్ధత, పనిపట్ల అంకితభావం, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని సమర్థవంతంగా విధులు నిర్వహించినప్పుడే పోలీసు శాఖకు మంచి పేరు వస్తుందని పేర్కొన్నారు. డీఎస్పీ కార్యాలయం, పోలీస్ స్టేషన్ల నిర్వహణ, రికార్డుల నిర్వహణ సంతృప్తికరంగా ఉన్నాయని అభినందిస్తూ అధికారులు, సిబ్బందిని ప్రత్యేకంగా ప్రశంసించారు.ఈ తనిఖీలలో జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్., అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి, ఐపీఎస్., జహీరాబాద్ డీఎస్పీ సైదా నాయక్, సంగారెడ్డి డీఎస్పీ సత్యయ్య గౌడ్, ఎస్బీ ఇన్‌స్పెక్టర్ సదా నాగరాజు, వివిధ పోలీస్ స్టేషన్ల ఎస్‌హెచ్‌వోలు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కార్యకర్తలే బిఆర్ఎస్ పార్టీకి పట్టుకొమ్మలు

- టికెట్ రాకపోయినా నిరాశ చెందచొద్దు...
- కష్టపడిన ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఖాయం....
- మున్సిపల్ ఎన్నికల్లో భంగపడ్డ ఆశావహులను ఇళ్లకు వెళ్లి పరామర్శించిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నామ కిరణ్ దంపతులు....



**జహీరాబాద్ వెలుతురు జూన్ 24:**

ఇటీవల జరిగిన సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మున్సిపల్ కౌన్సిలర్ ఎన్నికల్లో పార్టీ టికెట్లు ఆశించి నిరాశకు గురైన పలువురు ఆశావహులు, పార్టీ శ్రేణులకు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నామా రవికిరణ్ దంపతులు అండగా నిలిచారు. బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని 10, 11వ వార్డులకు చెందిన నాయకులు, కార్యకర్తల ఇళ్లకు స్వయంగా వెళ్లి వారిని పరామర్శించి ధైర్యం చెప్పారు.ఈ సందర్భంగా నామా రవికిరణ్ మాట్లాడుతూ, ఏ రాజకీయ పార్టీకైనా కార్యకర్తలే అసలైన పట్టుకొమ్మలని, కార్యకర్తల కష్టాలు, త్యాగాల మీదే పార్టీ మనుగడ ఆధారపడి ఉంటుందని అన్నారు. రాజకీయ సమీకరణాలు, స్థానిక పరిస్థితులు, నాయకత్వ నిర్ణయాల కారణంగా కొందరు అర్హులైన నాయకులకు టికెట్లు దక్కకపోవచ్చని, అయితే అది వారి సామర్థ్యానికి కొలమానం కాదని పేర్కొన్నారు.టికెట్ రాకపోయిందని ఎవరూ నిరాశ చెందాల్సిన అవసరం లేదని, పార్టీ కోసం నిబద్ధతతో పనిచేసిన ప్రతి ఒక్కరినీ బీఆర్ఎస్ నాయకత్వం గుర్తిస్తుందని భరోసా ఇచ్చారు. రాబోయే రోజుల్లో పార్టీ మళ్లీ ప్రజల ఆశీర్వాదంతో అధికారంలోకి వస్తుందని, ఆ సమయంలో కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు సముచిత గుర్తింపు, అవకాశాలు కల్పించేందుకు తాము కట్టుబడి ఉంటామని స్పష్టం చేశారు.నాయకుల మధ్య ఉండే వ్యక్తిగత విభేదాలు, వ్యక్తులపై ఉండే అసంతృప్తిని పార్టీపై చూపించడం సరికాదని, పార్టీ బలోపేతమే ప్రతి కార్యకర్త లక్ష్యంగా ఉండాలని సూచించారు. ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం రాకపోతే కలిగే బాధను తాము అర్థం చేసుకోగలమని, అందుకే నిరాశలో ఉన్న నాయకులు, కార్యకర్తలను నేరుగా కలిసి ధైర్యం చెప్పేందుకు వారి ఇళ్లకు వెళ్తున్నామని తెలిపారు.నిబద్ధత కలిగిన కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకోవాల్సిన బాధ్యత స్థానిక నాయకత్వంపై ఉందని, కార్యకర్తలను నిర్లక్ష్యం చేస్తే దాని ప్రభావం పార్టీపై తీవ్రంగా పడుతుందని హెచ్చరించారు. పార్టీని బలోపేతం చేయడంలో మాజీ జిల్లా జాగృతి అధ్యక్షురాలు అనుషమ్మ ముదిరాజ్, మాజీ సర్పంచ్ సిరాజ్, టేక్మాల్ గణేష్, ఇస్మాయిల్, నజీర్ బాబు తదితరులు ఎంతో కృషి చేశారని కొనియాడారు.భవిష్యత్తులో పార్టీ కోసం అంకితభావంతో పనిచేసిన వారికి తగిన గుర్తింపు, పదవులు వచ్చేలా తాను పూర్తి స్థాయిలో అండగా ఉంటానని నామా రవికిరణ్ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నామా స్రవంతి, పాండు ముదిరాజ్, నరేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# DISHA సమావేశంలో అభివృద్ధి పనుల వేగవంతానికి ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు సూచనలు

**జహీరాబాద్ వెలుతురు జూన్ 24:**




సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ (DISHA) సమావేశంలో జహీరాబాద్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు, జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ శెట్కార్, మెదక్ ఎంపీ రఘునందన్ రావు, ఎమ్మెల్సీ అంజి రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, సంబదిత అధికారులతో కలిసి పాల్గొన్నారు.సమావేశంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో జిల్లాలో అమలవుతున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాల పురోగతిని సమీక్షించారు. ప్రజలకు ప్రభుత్వ పథకాల ఫలాలు పూర్తి స్థాయిలో అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే సూచించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాణిక్‌రావు మాట్లాడుతూ అమృత్ పథకం కింద చేపడుతున్న అభివృద్ధి పనులను నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. జహీరాబాద్ పట్టణంలోని ప్రభుత్వ కార్యాలయాలు, కొత్తగా నిర్మిస్తున్న గృహాల్లో సౌర విద్యుత్ వ్యవస్థల ఏర్పాటుకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. అలాగే భూగర్భ జలాల పరిరక్షణకు రెయిన్‌వాటర్ హార్వెస్టింగ్ వ్యవస్థలను విస్తృతంగా అమలు చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.జహీరాబాద్, కోహీర్ మున్సిపాలిటీలలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా బోర్‌వెల్‌ల నిర్వహణ, నీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని మురుగు నీటి నిల్వలు, పారిశుధ్య సమస్యలు ఉత్పన్నం కాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. కోహీర్ మున్సిపాలిటీలో సిబ్బంది కొరతను వెంటనే భర్తీ చేసి ప్రజా సేవలను మరింత సమర్థవంతంగా అందించాల్సిన అవసరం ఉందన్నారు.జిల్లాలో విద్యుత్, తాగునీరు, డ్రైనేజీ వంటి మౌలిక సదుపాయాల సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అభివృద్ధి పనుల అమలులో నాణ్యతా ప్రమాణాలను ఖచ్చితంగా పాటించడంతో పాటు ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించి పారదర్శక పాలన అందించాలని అధికారులను ఆదేశించారు.జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాల పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, ప్రజల అవసరాలకు అనుగుణంగా చర్యలు చేపట్టాలని, ప్రజాప్రతినిధులు మరియు అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి జిల్లా అభివృద్ధికి కృషి చేయాలని ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు పిలుపునిచ్చారు.

# ప్రధాన మంత్రి స్వనిధి పథకం గడువు 2030 వరకు పొడిగింపు

- చిరు వ్యాపారులు సద్వినియోగం చేసుకోవాలి: నగర మేయర్ కొలగాని శ్రీనివాస్

**కరీంనగర్ వెలుతురు జూన్ 24:**



తెల్లవారుజామున కూరగాయలు విక్రయించే వారి నుండి రాత్రివేళ టిఫిన్ బండ్లు నిర్వహించే వారివరకు ప్రజల రోజువారీ అవసరాలను తీర్చేందుకు శ్రమిస్తున్న వీధి వ్యాపారుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధాన మంత్రి స్వనిధి (PM SVANidhi) పథకం గడువును 2030 మార్చి 31 వరకు పొడిగించడం అభినంద నీయమని నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చిరు వ్యాపారులు వడ్డీ వ్యాపారుల బారిన పడకుండా స్వయం ఉపాధిని బలోపేతం చేసుకునేందుకు కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని మరింత విస్త రించిందన్నారు. ఎలాంటి గ్యారెంటీ అవసరం లేకుండా బ్యాంకుల ద్వారా అందించే రుణాల పరిమితిని కూడా పెంచినట్లు తెలిపారు.మొదటిసారి రుణం పొందే లబ్ధిదారులకు ఇప్పటివరకు రూ.10,000 అందించగా, ప్రస్తుతం దానిని రూ.15,000కు పెంచారని చెప్పారు. మొదటి రుణాన్ని సకాలంలో చెల్లించిన వారికి రెండో విడతలో రూ.20,000 స్థానంలో రూ.25,000 రుణం అందజేస్తారని వివరించారు. రెండో రుణాన్ని కూడా క్రమం తప్పకుండా చెల్లించిన వారికి మూడో విడతలో రూ.50,000 వరకు రుణం మంజూరు చేసి వ్యాపార విస్తరణకు ప్రోత్సాహం అందిస్తున్నట్లు తెలిపారు.అంతేకాకుండా, రెండో రుణాన్ని సక్రమంగా చెల్లించిన వారికి రూ.10,000 నుంచి రూ.30,000 వరకు పరిమితి గల యూపీఐ క్రెడిట్ కార్డును కూడా అందిస్తున్నారని పేర్కొన్నారు.దేశవ్యాప్తంగా ఈ పథకం ద్వారా ఇప్పటివరకు 75.5 లక్షల మంది వీధి వ్యాపారులు లబ్ధి పొందారని, సుమారు రూ.17,800 కోట్ల రుణాలు పంపిణీ అయ్యాయని తెలిపారు. వీరిలో సగానికి పైగా మహిళలు ఉండటం విశేషమని అన్నారు.తెలంగాణ రాష్ట్రం ఈ పథకం అమలులో దేశంలోనే అగ్రగామిగా నిలిచిందని, రాష్ట్రవ్యాప్తంగా సుమారు 7.68 లక్షల రుణాలు పంపిణీ అయ్యాయని తెలిపారు. వీరిలో 4.44 లక్షల మంది మొదటి విడత, 2.35 లక్షల మంది రెండో విడత, 88 వేల మందికి పైగా మూడో విడత రుణాలు పొందుతూ తమ వ్యాపారాలను విజయవంతంగా అభివృద్ధి చేసుకుంటున్నారని పేర్కొన్నారు.ఈ అద్భుత అవకాశాన్ని కరీంనగర్ నగరంలోని ప్రతి చిరు వ్యాపారి సద్వినియోగం చేసుకొని తమ వ్యాపారాలను మరింత అభివృద్ధి చేసుకోవాలని, కుటుంబాలను ఆర్థికంగా బలోపేతం చేసుకోవాలని మేయర్ కొలగాని శ్రీనివాస్ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, అడిషనల్ కమిషనర్ సువార్త, మెప్మా పీడీ స్వరూప రాణి, అధికారులు చిరు వ్యాపారులు పాల్గొన్నారు.

# పేదల గుండెల్లో నిలిచిపోయే సంక్షేమం... ఇందిరమ్మ ఇళ్లు

- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డా. సిద్ధం ఉజ్వల్ రెడ్డి...

**జహీరాబాద్ వెలుతురు జూన్ 24:**



సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం మొగడంపల్లి మండలంలోని ఇప్పేపల్లి గ్రామానికి చెందిన నరేష్, మన్నాపూర్ గ్రామానికి చెందిన రేణుక నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డా. సిద్ధం ఉజ్వల్ రెడ్డి పాల్గొని ఇళ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలియజేసి వారితో కలిసి ఆనందాన్ని పంచుకున్నారు. అనంతరం లబ్ధిదారులు డా. ఉజ్వల్ రెడ్డిని ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా డా. సిద్ధం ఉజ్వల్ రెడ్డి మాట్లాడుతూ, పేద కుటుంబాలకు సొంత ఇంటి కలను సాకారం చేయడం ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. ఎన్నో సంవత్సరాలుగా ఇల్లు లేక ఇబ్బందులు పడుతున్న నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా శాశ్వత నివాసాన్ని కల్పిస్తూ వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నారు.జహీరాబాద్ నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని, అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ పాలనకు కేంద్రబిందువని, ఇందిరమ్మ ఇళ్లు పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయే సంక్షేమ కార్యక్రమంగా నిలుస్తాయని అన్నారు.ఈ కార్యక్రమంలో సీడీసీ చైర్మన్ ముబీన్, మాజీ సొసైటీ చైర్మన్ మల్లికార్జున్ రెడ్డి, మాజీ ఎంపీపీ గుండా రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ శిరీష సురేందర్ రెడ్డి, మొగడంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు గోపాల్, సర్పంచ్‌లు రుక్కి బాయి, హరిసింగ్, బ్రహ్మానంద రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు శ్రీకాంత్ రెడ్డి, అశ్విన్ పాటిల్, ఎస్టీ సెల్ పార్లమెంట్ కో–ఆర్డినేటర్ బాణోత్ రాజు నాయక్, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

# జహీరాబాద్‌లో అందుబాటులోకి ఎముకలు, కీళ్లు, మోకాలి సమస్యల నిపుణుల సేవలు

- సిటీ సెంటర్ మల్టీ స్పెషాల్టీ హాస్పిటల్‌లో ప్రతి నెల మొదటి, మూడవ శుక్రవారాల్లో ఆర్థోపెడిక్ నిపుణుల కన్సల్టేషన్...
- హిప్ ఫ్రాక్చర్లు, మోకాలి కీళ్ల అరుగుదల, క్రీడా గాయాలకు అత్యాధునిక చికిత్సలు అందుబాటులోకి....
- వివరాలు వెల్లడించిన యశోద హాస్పిటల్స్ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ అధిత్య రెడ్డి....

**జహీరాబాద్ వెలుతురు, జూన్ 24:**




సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలోని సిటీ సెంటర్ మల్టీ స్పెషాల్టీ హాస్పిటల్‌లో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో సికింద్రాబాద్ యశోద హాస్పిటల్స్ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ అధిత్య రెడ్డి ఆధునిక ఆర్థోపెడిక్ చికిత్సలపై వివరాలు వెల్లడించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వృద్ధుల్లో ముఖ్యంగా మహిళల్లో ఆస్టియోపోరోసిస్ కారణంగా తుంటి ఎముక (హిప్) ఫ్రాక్చర్లు అధికంగా కనిపిస్తున్నాయని తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో సాధారణ చికిత్సలతో పాటు హెమీఆర్థ్రోప్లాస్టీ, జాయింట్ రీప్లేస్‌మెంట్ వంటి ఆధునిక శస్త్రచికిత్సలు అందుబాటులో ఉండటంతో రోగులు త్వరగా కోలుకునే అవకాశాలు పెరిగాయని పేర్కొన్నారు.50 సంవత్సరాలు దాటిన వారిలో మోకాలి కీళ్ల అరుగుదల (ఆస్టియోఆర్థ్రైటిస్) సాధారణ సమస్యగా మారిందని, ప్రస్తుతం పీఆర్పీ, జెల్ ఇంజెక్షన్లు, స్టెమ్ సెల్ ఆధారిత చికిత్సలు, రేడియో ఫ్రీక్వెన్సీ అబ్లేషన్ వంటి ఆధునిక వైద్య విధానాల ద్వారా నొప్పిని తగ్గించి జాయింట్ రీప్లేస్‌మెంట్ అవసరాన్ని కొంతకాలం వాయిదా వేయవచ్చని వివరించారు.క్రీడాకారులు, యువతలో లిగమెంట్ మరియు కార్టిలేజ్ గాయాలు ఎక్కువగా కనిపిస్తున్నాయని, ఆర్థ్రోస్కోపిక్ (కీహోల్) సర్జరీ, మైక్రోఫ్రాక్చర్, హైలోఫాస్ట్, ఆటోకార్ట్, ఓఏటీఎస్ వంటి అత్యాధునిక చికిత్సా పద్ధతులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ చికిత్సల ద్వారా చిన్న కోతలతోనే శస్త్రచికిత్స నిర్వహించి రోగులు త్వరగా సాధారణ జీవితానికి చేరుకునే అవకాశం ఉంటుందని చెప్పారు.యువ వయసులోనే మోకాలి కీళ్ల సమస్యలు, కాళ్ల అమరిక లోపాలతో బాధపడుతున్న వారికి హై టిబియల్ ఆస్టియోటమీ (HTO) వంటి ఆధునిక శస్త్రచికిత్సలు కూడా అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. ఆధునిక సాంకేతికతలు, మెరుగైన శస్త్రచికిత్సా విధానాలు రోగుల జీవన నాణ్యతను గణనీయంగా మెరుగుపరుస్తున్నాయని తెలిపారు.అలాగే జహీరాబాద్ ప్రాంత ప్రజలకు ఎముకలు, కీళ్లు, మోకాలి సమస్యలు, క్రీడా గాయాలకు సంబంధించిన నిపుణుల సేవలను మరింత చేరువ చేసేందుకు జహీరాబాద్ సిటీ సెంటర్ మల్టీ స్పెషాల్టీ హాస్పిటల్‌లో ప్రతి నెల మొదటి మరియు మూడవ శుక్రవారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఆర్థోపెడిక్ నిపుణుల కన్సల్టేషన్ సేవలు అందుబాటులో ఉంటాయని డాక్టర్ అధిత్య రెడ్డి తెలిపారు.

# ముంబైని ముంచెత్తిన వాన

**దేశ ఆర్థిక రాజధానిలో థాణెలో భారీ వర్షాలు**

**పలు ప్రాంతాలు జలదిగ్బంధం రహదారులపై నిలిచిపోయిన నీరు**

**మాల్షేజ్ ఘాట్‌లో స్తంభించిన ట్రాఫిక్**

**చెట్లు, కొండచరియలు విరిగిపడిన ఘటనలు**

**విద్యాసంస్థలకు సెలవులు**

**పలు ప్రాంతాలకు రెడ్ అలర్ట్ అంధేరి అండర్‌పాస్ నీటమునక**

**విమాన సర్వీసులపై ప్రభావం అప్రమత్తంగా ఉండాలన్న అధికారులు**

**మహారాష్ట్ర వెలుతురు జూన్ 24:**

మహారాష్ట్రలో వర్షాలు తీవ్ర రూపం దాల్చాయి. ముఖ్యంగా రాజధాని ముంబయితో పాటు థాణె, పాల్ఘర్ జిల్లాల్లో కురుస్తున్న భారీ వర్షాలు సాధారణ జనజీవనాన్ని అస్తవ్యస్తం చేస్తున్నాయి. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వానల కారణంగా పలు ప్రాంతాలు నీట మునిగిపోగా, ప్రధాన రహదారులపై భారీగా నీరు నిలిచిపోయింది. దీంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.భారీ వర్షాల ప్రభావం థాణె–పుణె మధ్య కీలక రవాణా మార్గమైన మాల్షేజ్ ఘాట్‌పై కూడా పడింది. వర్షాల కారణంగా చెట్లు విరిగిపడటంతో పాటు కొండచరియలు జారిపడిన ఘటనలు చోటుచేసుకున్నాయి. దీంతో ఈ మార్గంలో వాహనాల రాకపోకలు నిలిచిపోయి కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. పరిస్థితిని సాధారణ స్థితికి తీసుకురావడానికి అధికారులు సహాయక చర్యలు చేపట్టారు.వర్షాల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ప్రభావిత ప్రాంతాల్లోని పాఠశాలలు, కళాశాలలను తాత్కాలికంగా మూసివేయాలని స్థానిక యంత్రాంగం నిర్ణయించింది. విద్యార్థులు, తల్లిదండ్రులు అనవసరంగా బయటకు రావొద్దని సూచించింది.ముంబయి నగరంలోని పలు ప్రాంతాలకు భారత వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది. రానున్న గంటల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే బయటకు రావాలని సూచించింది.ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా అంధేరి ప్రాంతంలోని ప్రముఖ సబ్‌వే పూర్తిగా నీటమునిగింది. నీటి మట్టం ప్రమాదకర స్థాయికి చేరుకోవడంతో ముందస్తు జాగ్రత్తగా ఆ మార్గంలో వాహనాల రాకపోకలను బృహన్ ముంబయి మున్సిపల్ కార్పొరేషన్ (బీఎంసీ) నిలిపివేసింది. ప్రత్యామ్నాయ మార్గాలను వినియోగించాలని వాహనదారులకు సూచించింది.భారీ వర్షాల ప్రభావం విమాన రాకపోకలపై కూడా కనిపిస్తోంది. ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా ముంబయిలోని ఛత్రపతి శివాజీ మహరాజ్ అంతర్జాతీయ విమానాశ్రయంలో పలు విమాన సర్వీసులు ఆలస్యంగా నడుస్తున్నాయి. ప్రయాణికులు విమానాశ్రయానికి బయలుదేరే ముందు తమ విమానాల తాజా సమయాలను సంబంధిత ఎయిర్‌లైన్స్ లేదా విమానాశ్రయ అధికారిక వెబ్‌సైట్లలో పరిశీలించాలని అధికారులు సూచించారు.ఇక ముంబయి నగరంలో పలు లోతట్టు ప్రాంతాల్లో నీరు నిలిచిపోవడంతో మున్సిపల్ సిబ్బంది నీటి తొలగింపు చర్యలను వేగవంతం చేశారు. అత్యవసర సేవల బృందాలను అప్రమత్తంగా ఉంచారు. వర్షాల తీవ్రత మరికొన్ని రోజులు కొనసాగవచ్చని వాతావరణ శాఖ హెచ్చరిస్తుండటంతో ప్రజలు జాగ్రత్తలు పాటించాలని అధికారులు సూచిస్తున్నారు.

**వానలతో విలవిలలాడుతున్న ముంబయి**

**ముంబయి, థాణెలో భారీ వర్షాలు**

**పలు ప్రాంతాలు జలదిగ్బంధం**

**రహదారులపై నీరు నిల్వ**



## ముంబైని ముంచిత్తిన వాన

**మాల్షేజ్ ఘాట్‌లో ట్రాఫిక్ స్తంభనం**

**చెట్లు, కొండచరియలు విరిగిపడిన ఘటనలు**

**విద్యాసంస్థలకు సెలవులు**

**పలు ప్రాంతాలకు రెడ్ అలర్ట్**

**అంధేరి అండర్‌పాస్ నీటమునక**

**విమాన సర్వీసులపై ప్రభావం**

**అప్రమత్తంగా ఉండాలన్న అధికారులు**

మహారాష్ట్రలో వర్షాలు తీవ్ర రూపం దాల్చాయి. ముఖ్యంగా రాజధాని ముంబయితో పాటు థాణె, పాల్ఘర్ జిల్లాల్లో కురుస్తున్న భారీ వర్షాలు సాధారణ జనజీవనాన్ని అస్తవ్యస్తం చేస్తున్నాయి. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వానల కారణంగా పలు ప్రాంతాలు నీట మునిగిపోగా, ప్రధాన రహదారులపై భారీగా నీరు నిలిచిపోయింది. దీంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

భారీ వర్షాల ప్రభావం థాణె–పుణె మధ్య కీలక రవాణా మార్గమైన మాల్షేజ్ ఘాట్‌పై కూడా పడింది. వర్షాల కారణంగా చెట్లు విరిగిపడటంతో పాటు కొండచరియలు జారిపడిన ఘటనలు చోటుచేసుకున్నాయి. దీంతో ఈ మార్గంలో వాహనాల రాకపోకలు నిలిచిపోయి కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. పరిస్థితిని సాధారణ స్థితికి తీసుకురావడానికి అధికారులు సహాయక చర్యలు చేపట్టారు.

వర్షాల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ప్రభావిత ప్రాంతాల్లోని పాఠశాలలు, కళాశాలలను తాత్కాలికంగా మూసివేయాలని స్థానిక యంత్రాంగం నిర్ణయించింది. విద్యార్థులు, తల్లిదండ్రులు అనవసరంగా బయటకు రావొద్దని సూచించింది.

ముంబయి నగరంలోని పలు ప్రాంతాలకు భారత వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది. రానున్న గంటల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే బయటకు రావాలని సూచించింది.

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా అంధేరి ప్రాంతంలోని ప్రముఖ సబ్‌వే పూర్తిగా నీటమునిగింది. నీటి మట్టం ప్రమాదకర స్థాయికి చేరుకోవడంతో ముందస్తు జాగ్రత్తగా ఆ మార్గంలో వాహనాల రాకపోకలను బృహన్ ముంబయి మున్సిపల్ కార్పొరేషన్ (బీఎంసీ) నిలిపివేసింది. ప్రత్యామ్నాయ మార్గాలను వినియోగించాలని వాహనదారులకు సూచించింది.

భారీ వర్షాల ప్రభావం విమాన రాకపోకలపై కూడా కనిపిస్తోంది. ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా ముంబయిలోని ఛత్రపతి శివాజీ మహరాజ్ అంతర్జాతీయ విమానాశ్రయంలో పలు విమాన సర్వీసులు ఆలస్యంగా నడుస్తున్నాయి. ప్రయాణికులు విమానాశ్రయానికి బయలుదేరే ముందు తమ విమానాల తాజా సమయాలను సంబంధిత ఎయిర్‌లైన్స్ లేదా విమానాశ్రయ అధికారిక వెబ్‌సైట్లలో పరిశీలించాలని అధికారులు సూచించారు.

ఇక ముంబయి నగరంలో పలు లోతట్టు ప్రాంతాల్లో నీరు నిలిచిపోవడంతో మున్సిపల్ సిబ్బంది నీటి తొలగింపు చర్యలను వేగవంతం చేశారు. అత్యవసర సేవల బృందాలను అప్రమత్తంగా ఉంచారు. వర్షాల తీవ్రత మరికొన్ని రోజులు కొనసాగవచ్చని వాతావరణ శాఖ హెచ్చరిస్తుండటంతో ప్రజలు జాగ్రత్తలు పాటించాలని అధికారులు సూచిస్తున్నారు.

# మాదక ద్రవ్యాల వ్యతిరేక అవగాహన వారోత్సవాల్లో భాగంగా అవగాహన కార్యక్రమం





**రాయదుర్గం వెలుతురు జూన్ 24:**

అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న మాదక ద్రవ్యాల వ్యతిరేక అవగాహన వారోత్సవాల్లో భాగంగా రాయదుర్గం పోలీస్ స్టేషన్ పరిధిలోని సత్వ నాలెడ్జ్ సిటీ (Sattva Knowledge City) సాఫ్ట్‌వేర్ భవనంలో మాదక ద్రవ్యాల నివారణపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సుమారు 200 మంది సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు మరియు అధికారులు పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా హాజరైన కూకట్‌పల్లి డీసీపీ రితిరాజ్, ఐపీఎస్., మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాల గురించి వివరించి, యువత మరియు ఉద్యోగులు ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవరుచుకొని మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించి మాదక ద్రవ్య రహిత సమాజ నిర్మాణానికి సహకరించాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా “Say No to Drugs – Choose Life, Choose a Drug-Free Future” మరియు “మత్తు వద్దు... మంచి భవిష్యత్తు ముద్దు!” అనే సందేశాలను విస్తృతంగా ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో మాదాపూర్ ఏసీపీ శ్రీ సి.హెచ్. శ్రీధర్, రాయదుర్గం పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌వో సి.హెచ్. వెంకన్న, డీఐ భూపతి మరియు పోలీసు సిబ్బంది, ఐటీ ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో నేషనల్ మార్ట్ ప్రారంభం

- వ్యాపార విస్తరణకు మరో అడుగు
- స్థానిక ఉపాధికి ఊతం
- కార్యకలాపాలకు ప్రోత్సాహం
- ప్రజలకు ఆధునిక సేవలు

**ఖమ్మం వెలుతురు జూన్ 24:**

ఖమ్మం నగరంలో నేషనల్ మార్ట్ సూపర్ మార్కెట్ ప్రారంభమైంది. ఈ సందర్భంగా మాట్లాడిన ప్రజాప్రతినిధులు, నగరంలో వ్యాపార, వాణిజ్య రంగాలు మరింత విస్తరించడం అభివృద్ధికి సంకేతమని పేర్కొన్నారు. కొత్త వాణిజ్య సంస్థల ఏర్పాటుతో స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు నగర ఆర్థిక వ్యవస్థకు మరింత బలం చేకూరుతుందని అభిప్రాయపడ్డారు.ఆధునిక సదుపాయాలతో ప్రారంభమైన నేషనల్ మార్ట్ ప్రజలకు నాణ్యమైన సేవలు అందించడంతో పాటు స్థానిక మార్కెట్ వ్యవస్థను మరింత బలోపేతం చేయనున్నట్లు తెలిపారు. వ్యాపార రంగంలో పెరుగుతున్న పెట్టుబడులు ఖమ్మం నగర అభివృద్ధికి దోహదపడతాయని పేర్కొన్నారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, సుడా చైర్మన్ పువ్వాళ్ల



దుర్గాప్రసాద్, గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డీసీసీ అధ్యక్షుడు నూతి సత్యనారాయణతో పాటు పలువురు జిల్లా నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. నూతనంగా ప్రారంభమైన ఈ వాణిజ్య సంస్థ విజయవంతం కావాలని వారు ఆకాంక్షించారు.

# ఎస్ఐఆర్‌పై కాంగ్రెస్ ఫోకస్

- జూమ్ సమావేశంలో మంత్రి కోమటిరెడ్డి
- పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం
- ఓటరు జాబితాపై ప్రత్యేక దృష్టి
- క్షేత్రస్థాయిలో అప్రమత్తతకు పిలుపు



**హైదరాబాద్ వెలుతురు జూన్ 24:**

ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం (ఎస్ఐఆర్)పై ఎంపీలు, ఎమ్మెల్యేలు, పార్లమెంట్ ఇన్‌చార్జ్‌లు, ఎంపీ, ఎమ్మెల్యే నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లతో నిర్వహించిన జూమ్ సమావేశంలో రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ తెలంగాణ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్, ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సావంత్ ఎస్ఐఆర్ అంశంపై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో నిర్లక్ష్యానికి తావులేకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు.అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో ఉండేలా క్షేత్రస్థాయిలో ప్రత్యేక చర్యలు చేపట్టాలని, బూత్ స్థాయి నాయకులు చురుకుగా పనిచేయాలని సమావేశంలో పిలుపునిచ్చారు. గ్రామాలు, వార్డుల స్థాయిలో ప్రజలకు అవగాహన కల్పిస్తూ ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నాయకత్వం సూచించింది.ఓటర్ల హక్కుల పరిరక్షణకు కాంగ్రెస్ శ్రేణులు ప్రాధాన్యం ఇవ్వాలని, నియోజకవర్గ స్థాయి నుంచి బూత్ స్థాయి వరకు సమన్వయంతో పనిచేయాలని సమావేశంలో నిర్ణయించారు. ఎస్ఐఆర్ ప్రక్రియను పార్టీ ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంటోందని నాయకులు స్పష్టం చేశారు.

# EWS వల్ల 50% సీలింగ్ దాటింది ఓబీసీ లకు ఎందుకు

- 56% ఉన్న బీసీలకు 42% రిజర్వేషన్ ఇవ్వడానికి అడ్డంకి ఏంటి
- డాక్టర్ అవ్వారు వేణు కుమార్ 42% బిసి రిజర్వేషన్ పోరాట కమిటీ



**హైదరాబాద్ వెలుతురు జూన్ 24:**

ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు 10% EWS రిజర్వేషన్ ఇచ్చినప్పుడు సుప్రీంకోర్టు విధించిన 50% సీలింగ్ దాటిపోయిందని, మరి 56% జనాభా ఉన్న BCలకు 42% రిజర్వేషన్ ఇవ్వడానికి సీలింగ్ అడ్డు చెబుతుందా అని 42% బిసి రిజర్వేషన్ పోరాట కమిటీ స్టేట్ కోఆర్డినేటర్ డా. అవ్వారు వేణు కుమార్ ప్రశ్నించారు."EWSకు 10% రిజర్వేషన్ ఇచ్చి మొత్తం రిజర్వేషన్లు 60%కి చేరినప్పుడు రాజ్యాంగం ఒప్పుకుంది. సుప్రీంకోర్టు ఆమోదించింది. మరి శతాబ్దాలుగా సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడిన 56% బిసి లకు 42% బీసీ రిజర్వేషన్ ఇవ్వడం సాధ్యం కాదా?" అని ఆయన అన్నారు.103వ రాజ్యాంగ సవరణ ద్వారా EWS కోటా తీసుకొచ్చి 50% పరిమితిని కేంద్రమే దాటిందని ఆయన గుర్తు చేశారు."తెలంగాణలో 56% ఉన్న బిసి లకు జనాభా దామాషా సూత్రం ప్రకారం 42% రిజర్వేషన్ ఇవ్వడం తక్కువనే. తమిళనాడులో 69% రిజర్వేషన్ 9వ షెడ్యూల్ ద్వారా అమలవుతుంది అని అన్నారు .42 శాతం రిజర్వేషన్ బిల్లులు కూడా 9వ షెడ్యూల్లో చేర్చే అంతవరకు రేవంత్ రెడ్డి గారు బిజెపి పై బంద్ కాల్ ఇచ్చి చిత్తశుద్ధి చాటుకోవాలి. తెలంగాణలో ఉన్న బిజెపి ఎంపీలు కూడా బీసీ ఓట్లతో గెలిచారు అనే స్పృహను మర్చిపోకుండా 42 శాతం బీసీ బిల్లులని ప్రధానమంత్రి గారిని ఒప్పించి, 9వ షెడ్యూల్లో చేర్చే బాధ్యత కూడా ఉంది" అని డా. వేణు కుమార్ అన్నారు.EWSకు లేని సీలింగ్ ఓబీసీ లకు ఎందుకు అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.42% బీసీ బిల్లులు 9వ షెడ్యూల్లో చేర్చే అంతవరకు వివిధ

# గుడిబండ రామలింగేశ్వర స్వామి దేవాలయం వద్ద సిసి రోడ్డు నిర్మాణానికి 25 లక్షలు మంజూరు చేసిన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి కి ధన్యవాదాలు

- రంగాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నేనావత్ కోళి రాథోడ్

**మంచాల వెలుతురు జూన్ 24:**

మంచాల మండలం రంగాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నేనావత్ కోళి రా థోడ్ మాట్లాడుతూ.గుడిబండ రామలింగేశ్వరస్వామి దేవాలయం వద్ద సిసి రోడ్డు నిర్మాణానికి అ డగగానే 25 లక్షలు మంజూరు చేసిన ప్రియతమ అభివృద్ధి ప్రదాత ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు గ్రామంలో పార్టీలకు అతీతంగా గ్రామం అభి వృద్ధి చేయడమే లక్ష్యంగా ఎమ్మె ల్యే గారి సహకారంతో రంగాపురం గ్రామాన్ని పూర్తి స్థాయిలో అభి వృద్ధి చేయిస్తాం అని అన్నారు



రంగాపూర్ గ్రామంలో పూర్తి అయిన సీసీ రోడ్డు నిర్మాణం పనులు



రంగాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నేనావత్ కోళి రాథోడ్

# ఇందిరా మహిళా శకి చీరల పంపిణీ

**హైదరాబాద్ వెలుతురే జూన్ 24:**

తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా హిమాయత్‌నగర్ డివిజన్‌లో సోమవారం చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.మహిళలకు చీరల పంపిణీ ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, హిమాయత్‌నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ చేతుల మీదుగా మహిళలకు చీరలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. మహిళలు ప్రభుత్వ సంక్షేమ పథకాలపై పూర్తి వివరాలు తెలుసుకుని, అర్హులైన వారందరూ వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, డివిజన్‌కు చెందిన పొదుపు సంఘాల మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# రమేష్ అనే పేద విద్యార్థి ఎంబిబిఎస్ చదవాలనే కోరికని నెరవేర్చిన ఎస్ పిఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ అండ్ చైర్మన్ సొంటిరెడ్డి పున్నారెడ్డి



**కుత్బుల్లాపూర్ (వెలుతురు ప్రతినిధి) జూన్ 24:**

దాదాపుగా 5లక్షల రూపాయల ఖర్చుతో పేద విద్యార్థి రమేష్ ది నిరుపేద కుటుంబం ఇతను చదువులో బాగా రాణిస్తున్న ఆర్థికంగా వెనుకబడిన కుటుంబం అని తెలిసింది. దీంతో అతను ఎంబిబిఎస్ చదవాలన ఆశను వదులుకునే ప్రయత్నంలో ఎస్పీఆర్ ట్రస్ట్ చైర్మన్ సొంటి రెడ్డి పున్నారెడ్డి విషయం తెలుసుకొని రమేష్ ను ట్రస్టు ద్వారా దత్తత తీసుకున్నాడు. ఐదు సంవత్సరాల పాటు సొంత ఖర్చులతో చదివించడంతో ప్రస్తుతం అతను ఎంబిబిఎస్ పూర్తిచేసి బుధవారం పున్నారెడ్డి ఆశీర్వాదం తీస్తున్నారు. ఈసందర్భంగా రమేష్ మాట్లాడుతూ చదువుకునే పేద విద్యార్థికి తన వంతు సహాయంగా ప్రతి నెలలో వచ్చే వేతనంలో కొంత అందిస్తానని తెలిపారు.

## రూ.వెయ్యి కోట్ల భూమిని కాపాడిన హైడ్రా...

...(మొదటి పేజీ తరువాయి)

లోక్ భవన్ స్కూల్ ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మొక్క నాటారు.ఈ సందర్భంగా విద్యార్థులు కూడా మొక్కలు నాటడం పట్ల గవర్నర్ హర్షం వ్యక్తం చేశారు. పర్యావరణ పరిరక్షణలో యువత భాగస్వామ్యం కావడం అభినందనీయమని పేర్కొన్నారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించేందుకు మొక్కల పెంపకాన్ని అలవాటుగా మార్చుకోవాలని సూచించారు.అనంతరం లోక్ భవన్ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని గవర్నర్ సందర్శించారు. అక్కడ చిన్నారులతో ముచ్చటించి కేంద్రంలో అందుతున్న సేవల గురించి తెలుసుకున్నారు. పిల్లల సంక్షేమం, విద్య, పోషకాహార కార్యక్రమాల అమలుపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.భారత్ సేవాశ్రమ సంఘ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ చేశారు. విద్యార్థుల విద్యాభ్యాసానికి అవసరమైన సహాయ సహకారాలు అందించడం సమాజ బాధ్యత అని గవర్నర్ పేర్కొన్నారు.గత విద్యా సంవత్సరంలో పదో తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను గవర్నర్ ప్రత్యేకంగా అభినందించారు. కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులు ఇతరులకు ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో మరింత ఉన్నత లక్ష్యాలను సాధించాలని వారికి శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, సేవా సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు. పర్యావరణ పరిరక్షణ, విద్యాభివృద్ధి, విద్యార్థుల ప్రోత్సాహం వంటి అంశాలపై గవర్నర్ ప్రత్యేకంగా దృష్టి సారించారు.

## తుంగభద్ర జలాలపై కేంద్రం జోక్యం...

(మొదటి పేజీ తరువాయి)

2004లో నిపుణుల కమిటీ పూడిక తొలగించాలని సూచించినప్పటికీ ఇప్పటి వరకు ఆ సిఫార్సులు అమలు కాలేదని సమావేశంలో చర్చించారు. పూడికతీత పనులు చేపట్టేందుకు కేంద్రం, కర్ణాటక రాష్ట్ర సహకారం కోరాలని నిర్ణయించారు.

2004 నిపుణుల కమిటీ సూచనల అమలుపై సమగ్ర నివేదిక సిద్ధం చేసి కేంద్రానికి వినతిపత్రం అందించాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితులను విశ్లేషించి పూర్తి వివరాలతో నివేదిక తయారు చేయాలని సూచించారు.

తుంగభద్ర ఎత్తిపోతల పథకం ద్వారా సాధ్యమైనంత మేర నీటిని వినియోగించుకునే ప్రత్యామ్నాయాలను పరిశీలించాలని, తుమ్మిళ్లకు నీటి సరఫరాలో కీలకమైన మల్లమ్మకుంట బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ సామర్థ్యాన్ని పెంచి పనులను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు.

ఈ సమావేశంలో నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎంపీ మల్లు రవి, ప్రభుత్వ సలహాదారు జితేందర్ రెడ్డి, నీటిపారుదల శాఖ సలహాదారు ఆదిత్యనాథ్ దాస్, సీఎంఓ కార్యదర్శి మాణిక్‌రాజ్, ఇరిగేషన్ శాఖ కార్యదర్శి శ్రీధర్, ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నవీన్ మిట్టల్‌తో పాటు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఎల్‌పీఏఐ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించిన

(మొదటి పేజీ తరువాయి)

సంస్థ చేపడుతున్న మౌలిక సదుపాయాల అభివృద్ధి కార్యక్రమాలను సమీక్షించారు.ఈ సందర్భంగా ఎల్‌పీఏఐ ఛైర్మన్ మంత్రిని శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడిన బండి సంజయ్ కుమార్, దేశ సరిహద్దు ప్రాంతాల అభివృద్ధి, అంతర్జాతీయ వాణిజ్య విస్తరణ, ప్రజల మధ్య సంబంధాల బలోపేతంలో ల్యాండ్ పోర్టులు కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. ఆధునిక ల్యాండ్ పోర్టులు సరిహద్దు ప్రాంతాల్లో ఆర్థికాభివృద్ధికి, వాణిజ్యానికి, ప్రజల మధ్య సోదర భావాన్ని పెంపొందించడానికి దోహదపడతాయని ఆయన పేర్కొన్నారు.దేశ భద్రత, వాణిజ్యం, ప్రాంతీయ అభివృద్ధికి ఎల్‌పీఏఐ అందిస్తున్న సేవలను మంత్రి అభినందించారు.

## రూ.వెయ్యి కోట్ల భూమిని కాపాడిన హైడ్రా

- రెవెన్యూ ఫిర్యాదుతో రంగంలోకి అధికారులు
- ఆక్రమణ యత్నాలకు చెక్ ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణే లక్ష్యం

**హైదరాబాద్ వెలుతురు జూన్ 24:**

హైదరాబాద్ ఐటీ కారిడార్‌లో అత్యంత విలువైన ప్రభుత్వ భూమిని హైడ్రా కాపాడింది. రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం ఖానామెట్ గ్రామ పరిధిలోని 5 ఎకరాల ప్రభుత్వ భూమిపై జరుగుతున్న ఆక్రమణ యత్నాలను అడ్డుకుని, భూమిని ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకుంది. ఈ భూమి విలువ సుమారు రూ.1,000 కోట్ల వరకు ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు.ఖానామెట్‌లోని సర్వే నంబర్ 42లో మెటల్ చార్మినార్ నుంచి హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌కు వెళ్లే ప్రధాన మార్గానికి ఆనుకుని ఉన్న ఈ స్థలం ఐటీ కారిడార్‌లో అత్యంత ప్రాధాన్యమున్న ప్రాంతంగా గుర్తింపు పొందింది. ఈ భూమిని ఆక్రమించేందుకు కొందరు వ్యక్తులు ప్రయత్నించినట్లు రెవెన్యూ అధికారుల ఫిర్యాదులో వెల్లడైంది.భూమిపై రెండు తాత్కాలిక షెడ్లు నిర్మించడంతో పాటు ఒక గదిని కూడా ఏర్పాటు చేసినట్లు అధికారులు గుర్తించారు. అంతేకాకుండా మొత్తం 5 ఎకరాల స్థలాన్ని చుట్టుముట్టేలా రేకుల షీట్లతో ప్రహరీ నిర్మాణం చేపట్టినట్లు తేలింది. ఈ భూమిని తమ సొంత ఆస్తిగా చూపిస్తూ ఇతరులను అటువైపు రానీయకుండా అడ్డుకుంటున్న పరిస్థితి నెలకొన్నట్లు సమాచారం.రెవెన్యూ శాఖ ఫిర్యాదు మేరకు హైడ్రా బృందాలు మంగళవారం అక్కడికి చేరుకుని ఆక్రమణల తొలగింపు చర్యలు చేపట్టాయి. తాత్కాలిక షెడ్లు, నిర్మించిన గది, ప్రహరీ నిర్మాణాలను తొలగించి భూమిని పూర్తిగా ఖాళీ చేయించాయి.ఆక్రమణల తొలగింపు అనంతరం భూమి చుట్టూ హైడ్రా ప్రత్యేక ఫెన్సింగ్ ఏర్పాటు చేసింది. భవిష్యత్తులో మరోసారి ఆక్రమణలు జరగకుండా జాగ్రత్తలు తీసుకుంది. <

అదేవిధంగా ఆ స్థలం ప్రభుత్వ భూమి అని స్పష్టం చేస్తూ హెచ్చరిక బోర్డులను కూడా ఏర్పాటు చేసింది.ఐటీ కారిడార్‌లో భూముల విలువలు భారీగా పెరిగిన నేపథ్యంలో ప్రభుత్వ ఆస్తులపై కన్నేసే ప్రయత్నాలు పెరుగుతున్నాయని అధికారులు పేర్కొంటున్నారు. ఇలాంటి ఆక్రమణలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని, ప్రభుత్వ భూముల పరిరక్షణకు కఠిన చర్యలు కొనసాగుతాయని వెల్లడించారు.ప్రభుత్వానికి చెందిన విలువైన ఆస్తులను కాపాడేందుకు హైడ్రా చేపడుతున్న చర్యలు కొనసాగుతాయని అధికారులు స్పష్టం చేశారు. ఖానామెట్‌లోని ఈ 5 ఎకరాల భూమిని రక్షించడం ద్వారా భారీ ప్రజా ఆస్తిని కాపాడినట్లయిందని పేర్కొన్నారు.

## ప్రజా సమస్యలపై మంత్రి పొన్నం స్పందన

- ఇందిరా భవన్‌లో ముఖాముఖి
- ప్రజల నుంచి వినతుల స్వీకరణ
- భూ సమస్యలపై దృష్టి
- డబుల్ బెడ్‌రూమ్ ఫిర్యాదుల పరిశీలన
- అధికారులకు తక్షణ ఆదేశాలు

**హైదరాబాద్ వెలుతురు జూన్ 24:**

గాంధీ భవన్‌లోని ఇందిరా భవన్‌లో నిర్వహించిన ప్రజలతో ముఖాముఖి కార్యక్రమంలో హైదరాబాద్ ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలను కలిసి వారి సమస్యలను స్వయంగా తెలుసుకుని వినతిపత్రాలు స్వీకరించారు.ఈ సందర్భంగా భూ వివాదాలు, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపులు, ఉద్యోగ అవకాశాలు, ప్రభుత్వ పథకాల అమలుకు సంబంధించిన పలు సమస్యలను ప్రజలు మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. ఒక్కో వినతిని పరిశీలించిన మంత్రి సంబంధిత అధికారులతో నేరుగా మాట్లాడి సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ప్రజలకు ప్రభుత్వం మరింత చేరువ కావాలనే లక్ష్యంతో ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు సాధ్యమైనంత త్వరగా పరిష్కారం చూపేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.వినతిపత్రాలపై సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ప్రాధాన్యమని, అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా కృషి చేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

## నిరుద్యోగులపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉందా? : ఏలేటి మహేశ్వర్‌రెడ్డి

- విద్యార్థుల సమస్యలపై ఆందోళన
- దిల్‌సుఖ్‌నగర్‌లో పర్యటన
- యువతకు అండగా ఉంటామన్న బీజేపీ

**హైదరాబాద్ వెలుతురు జూన్ 24:**

రాష్ట్రంలో నిరుద్యోగ యువత ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వం స్పష్టమైన వైఖరి వెల్లడించాలని బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఉద్యోగాల భర్తీ విషయంలో ప్రభుత్వం బడ్జెట్ లేదనే కారణాలు చెబుతుండటం సమంజసం కాదని విమర్శించారు.ప్రభుత్వ ప్రాధాన్యాలపై ప్రశ్నలు లేవనెత్తిన ఆయన, కొన్ని కార్యక్రమాల నిర్వహణకు కోట్లాది రూపాయలు ఖర్చు చేసే పరిస్థితి ఉన్నప్పుడు నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించడంలో మాత్రం నిధుల కొరతను సాకుగా చూపడం సరైన విధానం కాదన్నారు. యువత భవిష్యత్తుకు సంబంధించిన అంశాల్లో ప్రభుత్వం మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.

రాష్ట్రంలోని విద్యార్థులు, నిరుద్యోగులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని మహేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. ఉద్యోగ నియామకాల ప్రక్రియ వేగవంతం చేయడంతో పాటు ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. యువతలో పెరుగుతున్న ఆందోళనలను ప్రభుత్వం గుర్తించి తగిన చర్యలు చేపట్టాలని అన్నారు.

ఈ నేపథ్యంలో దిల్‌సుఖ్‌నగర్ ప్రాంతానికి వెళ్లి విద్యార్థులు, ఉద్యోగార్థులను నేరుగా కలుసుకుని వారి సమస్యలను తెలుసుకోనున్నట్లు వెల్లడించారు. విద్యా, ఉద్యోగ రంగాలకు సంబంధించిన ఇబ్బందులపై అభిప్రాయాలు సేకరించి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు.

విద్యార్థులు, నిరుద్యోగుల సమస్యల విషయంలో భారతీయ జనతా పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని మహేశ్వర్‌రెడ్డి స్పష్టం చేశారు. యువత హక్కులు, ఉపాధి అవకాశాల కోసం తమ పార్టీ నిరంతరం పోరాడుతుందని పేర్కొన్నారు.

ప్రభుత్వం ఉద్యోగాల కల్పన, నియామక ప్రక్రియలు, నిరుద్యోగుల సంక్షేమానికి సంబంధించిన అంశాలపై మరింత దృష్టి సారించాలని ఆయన కోరారు. రాష్ట్ర యువత ఆకాంక్షలను నెరవేర్చే దిశగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి సూచించారు.

## అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు: మంత్రి జూపల్లి

- ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశ వేడుకలో మంత్రి

**పెద్దకొత్తపల్లి, వెలుతురు జూన్ 24:**

అర్హులైన ప్రతి పేద కుటుంబానికి రాజకీయాలకు అతీతంగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా పెద్దకొత్తపల్లి మండలం గంట్రావుపల్లి, చెన్నపురావుపల్లి గ్రామాల్లో నిర్వహించిన ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం లబ్ధిదారులకు నూతన వస్త్రాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కొత్త ఇంటిలో కుటుంబ సభ్యులు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ తొలి విడతలో రూ.22,500 కోట్ల వ్యయంతో రాష్ట్రవ్యాప్తంగా 4.50 లక్షల ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసిందన్నారు.

ప్రతి నియోజకవర్గానికి 3,500 చొప్పున ఇండ్లు కేటాయించినట్లు తెలిపారు. రెండవ విడతలో రాష్ట్ర వ్యాప్తంగా 2.50 లక్షల ఇండ్ల నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించిందని, నియోజకవర్గానికి 2 వేల ఇండ్ల చొప్పున మంజూరు చేసినట్లు చెప్పారు. కులం, మతం, వర్గం, రాజకీయ అనుబంధం చూడకుండా అర్హులైన ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇల్లు అందజేస్తున్నామని చెప్పారు. ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ప్రభుత్వం వెచ్చిస్తోందన్నారు. ఇండ్ల నిర్మాణం చేపడుతున్న లబ్ధిదారులకు ప్రతి సోమవారం దశలవారీగా బిల్లులు చెల్లిస్తూ నిర్మాణ పనులు వేగవంతం చేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు.పేదల సొంతింటి కలను సాకారం చేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని, ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా వేలాది కుటుంబాలకు శాశ్వత గృహ భద్రత కల్పిస్తున్నామని మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు.

## ధర్మపురి విద్యా అభివృద్ధికి...

(మొదటి పేజీ తరువాయి)

కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (HAL) తన కార్పొరేట్ సామాజిక బాధ్యత (CSR) నిధుల కింద రూ.10 కోట్ల వ్యయంతో ధర్మపురిలో నూతన డిగ్రీ కళాశాల భవన నిర్మాణానికి ముందుకు వచ్చింది.సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి శ్రీ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రత్యేక చొరవ ఫలితంగా బుధవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో HAL ప్రతినిధులు, జగిత్యాల జిల్లా యంత్రాంగం మధ్య అవగాహన ఒప్పందం (MoU) కుదిరింది.జగిత్యాల జిల్లా కలెక్టర్ శ్రీ బి. సత్యప్రసాద్, HAL హైదరాబాద్ చీఫ్ ఆఫ్ ప్రాజెక్ట్స్ శ్రీ ఎ.వి. మురళీకృష్ణ, డీజీఎం (హెచ్‌ఆర్) శ్రీ సూర్యకాంత్ రౌత్, సీనియర్ మేనేజర్ (హెచ్‌ఆర్) శ్రీ ఎస్. సత్యనారాయణ సమక్షంలో ఈ ఒప్పందంపై సంతకాలు జరిగాయి.ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ విద్యాభివృద్ధే సమాజ అభ్యున్నతికి మూలాధారమని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు నాణ్యమైన ఉన్నత విద్య అందుబాటులోకి తీసుకురావడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం విద్య, వైద్యం, సంక్షేమ రంగాలకు అత్యున్నత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. వెనుకబడిన ప్రాంతాల్లో విద్యా మౌలిక వసతుల కల్పన ద్వారా సామాజిక, ఆర్థిక అసమానతలను తగ్గించవచ్చని పేర్కొన్నారు.ధర్మపురి, వెల్గటూరు, పెగడపల్లి, గొల్లపల్లి తదితర మండలాలకు చెందిన వేలాది మంది విద్యార్థులకు ఈ డిగ్రీ కళాశాల వరంగా మారనుందని తెలిపారు. ముఖ్యంగా గ్రామీణ, పేద, బడుగు బలహీన వర్గాల విద్యార్థులు ఉన్నత విద్య కోసం ఇతర పట్టణాలకు వెళ్లాల్సిన అవసరం గణనీయంగా తగ్గుతుందని అన్నారు.నూతన కళాశాల భవనం ఆధునిక తరగతి గదులు, ప్రయోగశాలలు, గ్రంథాలయం, డిజిటల్ లెర్నింగ్ సదుపాయాలతో నిర్మించబడేలా చర్యలు తీసుకోవాలని జిల్లా యంత్రాంగాన్ని సూచించారు. ఈ ప్రాజెక్టు ద్వారా ప్రాంతీయ యువతలో ఉన్నత విద్యపై ఆసక్తి పెరిగి, ఉపాధి అవకాశాలు కూడా మెరుగుపడతాయని పేర్కొన్నారు.

## రూ.వెయ్యి కోట్ల భూమిని కాపాడిన హైడ్రా

- ఐటీ కారిడార్ ఖానామెట్‌లో హైడ్రా యాక్షన్ 5 ఎకరాల ప్రభుత్వ భూమి స్వాధీనం
- ఆక్రమణలపై ఉక్కుపాదం తాత్కాలిక నిర్మాణాల తొలగింపు
- ఫెన్సింగ్ వేసిన హైడ్రా ప్రభుత్వ భూమిగా బోర్డుల ఏర్పాటు
- రెవెన్యూ ఫిర్యాదుతో రంగంలోకి అధికారులు
- ఆక్రమణ యత్నాలకు చెక్ ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణే లక్ష్యం

**హైదరాబాద్ వెలుతురు జూన్ 24:**



హైదరాబాద్ ఐటీ కారిడార్‌లో అత్యంత విలువైన ప్రభుత్వ భూమిని హైడ్రా కాపాడింది. రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం ఖానామెట్ గ్రామ పరిధిలోని 5 ఎకరాల ప్రభుత్వ భూమిపై జరుగుతున్న ఆక్రమణ యత్నాలను అడ్డుకుని, భూమిని ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకుంది. ఈ భూమి విలువ సుమారు రూ.1,000 కోట్ల వరకు ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు.ఖానామెట్‌లోని సర్వే నంబర్ 42లో మెటల్ చార్మినార్ నుంచి హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌కు వెళ్లే ప్రధాన మార్గానికి ఆనుకుని ఉన్న ఈ స్థలం ఐటీ కారిడార్‌లో అత్యంత ప్రాధాన్యమున్న ప్రాంతంగా గుర్తింపు పొందింది. ఈ భూమిని ఆక్రమించేందుకు కొందరు వ్యక్తులు ప్రయత్నించినట్లు రెవెన్యూ అధికారుల ఫిర్యాదులో వెల్లడైంది.భూమిపై రెండు తాత్కాలిక షెడ్లు నిర్మించడంతో పాటు ఒక గదిని కూడా ఏర్పాటు చేసినట్లు అధికారులు గుర్తించారు. అంతేకాకుండా మొత్తం 5 ఎకరాల స్థలాన్ని చుట్టుముట్టేలా రేకుల షీట్లతో ప్రహరీ నిర్మాణం చేపట్టినట్లు తేలింది. ఈ భూమిని తమ సొంత ఆస్తిగా చూపిస్తూ ఇతరులను అటువైపు రానీయకుండా అడ్డుకుంటున్న పరిస్థితి నెలకొన్నట్లు సమాచారం.రెవెన్యూ శాఖ ఫిర్యాదు మేరకు హైడ్రా బృందాలు మంగళవారం అక్కడికి చేరుకుని ఆక్రమణల తొలగింపు చర్యలు చేపట్టాయి. తాత్కాలిక షెడ్లు, నిర్మించిన గది, ప్రహరీ నిర్మాణాలను తొలగించి భూమిని పూర్తిగా ఖాళీ చేయించాయి.ఆక్రమణల తొలగింపు అనంతరం భూమి చుట్టూ హైడ్రా ప్రత్యేక ఫెన్సింగ్ ఏర్పాటు చేసింది. భవిష్యత్తులో మరోసారి ఆక్రమణలు జరగకుండా జాగ్రత్తలు తీసుకుంది. అదేవిధంగా ఆ స్థలం ప్రభుత్వ భూమి అని స్పష్టం చేస్తూ హెచ్చరిక బోర్డులను కూడా ఏర్పాటు చేసింది.ఐటీ కారిడార్‌లో భూముల విలువలు భారీగా పెరిగిన నేపథ్యంలో ప్రభుత్వ ఆస్తులపై కన్నేసే ప్రయత్నాలు పెరుగుతున్నాయని అధికారులు పేర్కొంటున్నారు. ఇలాంటి ఆక్రమణలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని, ప్రభుత్వ భూముల పరిరక్షణకు కఠిన చర్యలు కొనసాగుతాయని వెల్లడించారు.ప్రభుత్వానికి చెందిన విలువైన ఆస్తులను కాపాడేందుకు హైడ్రా చేపడుతున్న చర్యలు కొనసాగుతాయని అధికారులు స్పష్టం చేశారు. ఖానామెట్‌లోని ఈ 5 ఎకరాల భూమిని రక్షించడం ద్వారా భారీ ప్రజా ఆస్తిని కాపాడినట్లయిందని పేర్కొన్నారు.



# యూఎన్ వేదికగా పాకిస్తాన్‌కు భారత్ స్ట్రాంగ్ కౌంటర్



- కశ్మీర్ మా అంతర్గత వ్యవహారం!
- ఐక్యరాజ్యసమితి సమావేశంలో కశ్మీర్ అంశాన్ని లేవనెత్తిన పాక్‌కు భారత్ బుద్ధి
- జమ్మూ కశ్మీర్, లడఖ్ ఎప్పటికీ భారత్‌లో అవిభాజ్య, అంతర్గత భాగాలేనని స్పష్టీకరణ

**ఇంటర్నెట్ డెస్క్,వెలుతురు జూన్ 24:**

ఐక్యరాజ్యసమితి వేదికగా జమ్మూ కాశ్మీర్ అంశాన్ని ప్రస్తావిస్తూ మరోసారి దుష్ప్రచారానికి ఒడిగట్టిన పాకిస్తాన్‌కు భారతదేశం దీటుగా సమాధానం ఇచ్చింది. జమ్మూ కశ్మీర్, లడఖ్ ప్రాంతాలు ఎప్పటికీ భారతదేశంలో అవిభాజ్య, అంతర్గత భాగాలేనని ఐక్యరాజ్యసమితిలో భారత ప్రతినిధి స్పష్టం చేశారు. పాక్ చేస్తున్న ఇటువంటి నిరాధారమైన, ద్వేషపూరితమైన వ్యాఖ్యలను భారత్ పూర్తిగా తిరస్కరిస్తోందని సభ ముఖంగా ప్రకటించారు.

ప్రపంచ శాంతి, భద్రతలకు సంబంధించిన ముఖ్యమైన ఐక్యరాజ్యసమితి సమావేశాలను పాకిస్తాన్ తన స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం, భారత్‌పై తప్పుడు ప్రచారం కోసం నిరంతరం దుర్వినియోగం చేస్తోందని భారత ప్రతినిధి మండిపడ్డారు. ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తూ, సరిహద్దుల గుండా ఉగ్రవాదులను ఎగదోస్తున్న చరిత్ర కలిగిన ఒక దేశం.. అంతర్జాతీయ వేదికలపై మానవ హక్కుల గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు.

భారతదేశానికి సంబంధించిన ఏవైనా భౌగోళిక మార్పులు లేదా నిర్ణయాలు పూర్తిగా తమ అంతర్గత విషయాలని, అందులో జోక్యం చేసుకునే హక్కు ఏ ఇతర దేశానికి లేదని భారత్ తేల్చి చెప్పింది. పాకిస్తాన్ మొదట తన దేశంలోని అంతర్గత సమస్యలపై, తీవ్రవాద నిర్మూలనపై దృష్టి పెట్టాలని హితవు పలికింది. ద్వైపాక్షిక సంబంధాలు మెరుగుపడాలంటే పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో అక్రమ ఆక్రమణలను తొలగించడంతో పాటు, సరిహద్దు ఉగ్రవాదానికి పూర్తిగా స్వస్తి పలకాలని డిమాండ్ చేసింది. భారత సార్వభౌమాధికారాన్ని, ప్రాంతీయ సమగ్రతను ప్రతి ఒక్కరూ గౌరవించాల్సిందేనని ఈ సందర్భంగా భారత్ ఘాటుగా స్పష్టం చేసింది

# పాకిస్తాన్ గగనతలంలోకి ఎయిర్ ఇండియా విమానం

## దర్యాప్తునకు డీజీసీఏ ఆదేశం

**అమృత్‌సర్, వెలుతురు జూన్ 24:**



ఢిల్లీ నుంచి అమృత్‌సర్ వెళ్తున్న ఎయిర్ ఇండియా విమానం పొరపాటున కొద్దిసేపు పాకిస్తాన్ గగనతలంలోకి ప్రవేశించింది. అమృత్‌సర్ లోని శ్రీ గురు రామ్‌దాస్ జీ అంతర్జాతీయ విమానాశ్రయంలో ల్యాండింగ్ కావాల్సిన సమయంలో రన్‌వేపై సాంకేతిక ఇబ్బంది తలెత్తడంతో గాల్లోనే చక్కర్లు కొడుతూ (గో–అరౌండ్) విమానం పాక్ సరిహద్దు దాటింది. జూన్ 22న జరిగిన ఈ ఘటనపై విమానయాన నియంత్రణ సంస్థ డీజీసీఏ బుధవారం రాత్రి ఒక ప్రకటన విడుదల చేస్తూ, దీనిపై అంతర్గత దర్యాప్తునకు ఆదేశించినట్లు పేర్కొంది. భారత్–పాక్ సరిహద్దుకు అత్యంత సమీపంలో అమృత్‌సర్ ఎయిర్‌పోర్ట్ ఉండటంతో ఈ పరిస్థితి ఎదురైంది.

జూన్ 22న ఎయిర్ ఇండియాకు చెందిన ఎయిర్‌బస్ A321 విమానం ఢిల్లీ నుంచి అమృత్‌సర్ చేరుకుంది. అయితే సరిగ్గా విమానం ల్యాండ్ అయ్యే సమయానికి అమృత్‌సర్ రన్‌వేపై ఒక పక్షి ఢీకొనడంతో అధికారులు తనిఖీలు చేపట్టారు. దీంతో విమానాన్ని ల్యాండ్ చేయకుండా గాల్లోనే వేచి ఉండాలని (హోల్డింగ్ ప్యాటర్న్) పైలట్లకు సూచించారు. ఈ క్రమంలో రడార్ వెక్టరింగ్ ద్వారా విమానం గాల్లో చక్కర్లు కొడుతున్న సమయంలో స్వల్పంగా పాకిస్తాన్ గగనతలంలోకి వెళ్ళింది. ఈ విషయాన్ని వెంటనే పాకిస్తాన్ ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ అధికారులతో సమన్వయం చేసుకోవడంతో ఎలాంటి ముప్పు జరగలేదు. అనంతరం ఆ విమానాన్ని తిరిగి ఢిల్లీకి మళ్లించగా, అక్కడ సురక్షితంగా ల్యాండ్ అయింది.

ఈ తీవ్రమైన ఘటనపై సమాచారాన్ని సకాలంలో ఉన్నతాధికారులకు నివేదించనందుకు గానూ అమృత్‌సర్‌కు చెందిన ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్‌తో పాటు సదరు విమాన ఆపరేటింగ్ సిబ్బందిపై డీజీసీఏ ప్రాథమిక చర్యలు తీసుకుంది. ప్రయాణికులు, సిబ్బంది భద్రతకే తమ మొదటి ప్రాధాన్యతని, ఈ ఘటనపై అంతర్గత విచారణ జరుపుతున్నామని ఎయిర్ ఇండియా స్పష్టం చేసింది. 2025 ఏప్రిల్‌లో పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత భారత్–పాక్ మధ్య విమాన గగనతల ఆంక్షలు తీవ్రంగా ఉన్న నేపథ్యంలో, తాజా ఘటన రెండు దేశాల విమానయాన వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

# దౌత్య పర్యటనలో జైశంకర్



- సియోల్‌లో దక్షిణ కొరియా విదేశాంగ మంత్రితో కీలక భేటీ
- వాణిజ్యం, రక్షణ, క్లీన్ ఎనర్జీ రంగాల్లో భాగస్వామ్యంపై విస్తృత సమీక్ష
- గత ఏప్రిల్‌లో భారత్‌లో మోడీ-లీ జే-మ్యుంగ్ భేటీ నిర్ణయాల అమలుపై చర్చ
- ఐదేళ్ల ప్రత్యేక వ్యూహాత్మక భాగస్వామ్య రోడ్‌మ్యాప్ బలోపేతమే లక్ష్యం
- మంగోలియా పర్యటన ముగించుకుని కొరియా చేరుకున్న భారత విదేశాంగ మంత్రి

**ఇంటర్నెట్ డెస్క్,వెలుతురు జూన్ 24:**

భారత విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ తన నాలుగు రోజుల అధికారిక దౌత్య పర్యటనలో భాగంగా బుధవారం దక్షిణ కొరియా రాజధాని సియోల్ చేరుకున్నారు. రెండు రోజుల ఉన్నత స్థాయి పర్యటన నిమిత్తం అక్కడకు వెళ్లిన ఆయన, రాక పూర్తయిన వెంటనే కొరియా విదేశాంగ మంత్రి చో హ్యున్‌తో భేటీ అయ్యారు. రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలను మరింత విస్తరించడం, వివిధ రంగాలలో పరస్పర సహకారాన్ని పటిష్టం చేసుకోవడంపై ఇరు దేశాల నేతలు సుదీర్ఘంగా చర్చించారు.

గత ఏప్రిల్ నెలలో దక్షిణ కొరియా అధ్యక్షుడు లీ జే–మ్యుంగ్ భారతదేశంలో పర్యటించినప్పుడు ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో జరిగిన భేటీ ఫలితాల కొనసాగింపుగానే ఈ సమావేశం జరిగింది. భారత్–దక్షిణ కొరియా దేశాల ప్రత్యేక వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని రాబోయే ఐదేళ్ల కాలానికి (2026–2030) మరింత ముందుకు తీసుకెళ్లేందుకు ఉమ్మడి వ్యూహాత్మక దార్శనికతపై నాటి భేటీలో అంగీకారం కుదిరింది. ఫ్రాన్స్‌లోని ఎవియాన్‌లో జరిగిన జీ7 సదస్సు వేదికగా కూడా మోదీ, లీ జే–మ్యుంగ్‌లు భేటీ అయి భవిష్యత్ రంగాల్లో సహకారంపై చర్చించిన విషయాన్ని ఈ సందర్భంగా ఇరు దేశాల విదేశాంగ మంత్రులు ప్రస్తావించారు.

సమావేశం అనంతరం కేంద్ర మంత్రి జైశంకర్ సామాజిక మాధ్యమం ఎక్స్ ద్వారా భేటీ వివరాలను పంచుకున్నారు. "కొరియా విదేశాంగ మంత్రి చో హ్యున్‌ను కలవడం సంతోషంగా ఉంది. మా చర్చలు అధ్యక్షుడు లీ జే–మ్యుంగ్ భారత పర్యటన ఫలితాల ఆధారంగా సాగాయి. రాజకీయం, నౌకానిర్మాణం (షిప్ బిల్డింగ్), వాణిజ్యం, పెట్టుబడులు, రక్షణ, సాంకేతికత, క్లీన్ ఎనర్జీ, సంస్కృతి, ప్రజల మధ్య సంబంధాల విభాగాలలో మా సహకారాన్ని సమీక్షించాము. అలాగే స్టార్టప్‌లు, ఫిన్‌టెక్, బహుపాక్షిక వేదికలలో లభించే అవకాశాలతో పాటు ఆయా ప్రాంతీయ, అంతర్జాతీయ పరిణామాలపై ఇరుపక్షాల అభిప్రాయాలను పంచుకున్నాము" అని ఆయన పేర్కొన్నారు.

ఈ నాలుగు రోజుల దౌత్య పర్యటనలో భాగంగా దక్షిణ కొరియాకు రాకముందు జైశంకర్ సోమవారం మంగోలియాలో పర్యటించారు. ఉలాన్‌బాతర్‌లో మంగోలియా అధ్యక్షుడు ఖురెల్‌సుఖ్ ఉఖ్నాను కలిసి భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధానమంత్రి నరేంద్ర మోడీల తరపున అధికారిక శుభాకాంక్షలు అందజేశారు. గత ఏడాది మంగోలియా అధ్యక్షుడు భారత్‌లో పర్యటించినప్పుడు కుదిరిన ద్వైపాక్షిక ఒప్పందాల ప్రగతిని సమీక్షించారు. ఇరు దేశాల మధ్య ఉన్న వ్యూహాత్మక, ఆధ్యాత్మిక బంధాన్ని మరింత ముందుకు తీసుకెళ్లడమే లక్ష్యంగా ఈ పర్యటనలు సాగాయని విదేశాంగ శాఖ వెల్లడించింది.




# ప్రెగ్నెన్సీపై స్పష్టత ఇచ్చిన సమంత

ప్రస్తుతం తాను గర్భిణి అన్న విషయాన్ని అగ్ర కథానాయిక సమంత ధ్రువీకరించారు. ఈ క్రమంలో సినిమాలకు కాస్త విరామం తీసుకుంటున్నట్లు తెలిపారు. దీంతో గత కొద్ది రోజులుగా సామాజిక మాధ్యమాల వేదికగా వస్తున్న వార్తలకు స్పష్టత ఇచ్చినట్లు అయింది. సామ్ కీలక పాత్రలో నందినిరెడ్డి దర్శకత్వంలో రూపొందిన తాజా చిత్రం 'మా ఇంటి బంగారం'. ఇటీవల ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద రూ.50కోట్లకు పైగా వసూళ్లు సాధించింది. చాలా కాలం తర్వాత సమంత కమ్ బ్యాక్ మూవీగా అలరించింది.




బుధవారం నిర్వహించిన థాంక్స్ మీట్‌లో సమంత, రాజ్ నిడిమోరు, నందినీరెడ్డి, శ్రీముఖి, దిగంత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా తాను గర్భిణి అన్న విషయాన్ని ధ్రువీకరించడంతో పాటు, ప్రస్తుతం మెటర్నిటీ లీవ్ తీసుకుంటున్నట్లు చెప్పారు. ఈ విషయంలో తాను చాలా సంతోషంగా ఉన్నానని చెప్పారు. సినిమాలకు ఈ ఒక్క విరామం తీసుకుని, మళ్లీ ముందుకు వస్తానని అన్నారు.

**ఈ సినిమా నాకు బోనస్: సమంత..**

''రిస్క్ తీసుకోకపోతే, ఒక సర్కిల్‌లో పరిమితం అయిపోతాం. ఇలాంటి పాత్ర చేయడం నిజంగా ఒక ఛాలెంజ్. ఈ విషయంలో మా టీమ్ చాలా సహకరించింది. అందుకే నావంతు బెస్ట్ ఇవ్వగలిగాను. ఇక చిరంజీవిగారు ప్రశంసించడం మాకు పెద్ద ప్రోత్సాహం. మా టీమ్‌తో గంటకుపైగా మాట్లాడారు.మన కెరీర్ మన చేతిలో ఉంటుంది. కొన్ని రిలేషన్‌షిప్‌లు సంక్లిష్టంగా ఉంటాయి. అవి మన చేతుల్లో ఉండవు. ఇద్దరి చేతుల్లో ఉంటాయి. ఒక మహిళకు తనపై తనకు నమ్మకం ఉండాలి. అప్పుడే సరైన వ్యక్తిని గుర్తించగలదు. లేకపోతే, తప్పులు జరుగుతాయి. రిలేషన్‌షిప్‌లో ఉన్న వాళ్లకు నేను ఒక సలహా ఇస్తున్నా. ఎదుటి వ్యక్తి మీకు సంపూర్ణత్వం తీసుకురావాలని చూడకండి. మొదట మిమ్మల్ని మీరు పరిపూర్ణ వ్యక్తిగా మార్చుకోండి. ఒకప్పుడు నేను నటించిన సినిమాలు ఏడాదికి మూడు వచ్చేవి. అలాంటిది నా ఆరోగ్య పరిస్థితి నేపథ్యంలో మూడేళ్లు విరామం తీసుకోవాల్సి వచ్చింది. ఈ సినిమా నాకు బోనస్. లేడీ సూపర్‌స్టార్ నయనతార. నేను కేవలం సమంత. నా చుట్టు పక్కన ఉన్న మహిళలు నాలో స్ఫూర్తినింపుతూ వచ్చారు'' అని సమంత అన్నారు.

## రామ్ కెరీర్‌లోనే అత్యధిక బడ్జెట్‌తో కొత్త సినిమా!

రామ్ పోతినేని ప్రధాన పాత్రలో నటిస్తూ తొలిసారి మెగా ఫోన్ చేపట్టి తెరకెక్కిస్తున్న చిత్రం '#రాపో23'(వర్కింగ్ టైటిల్). రాపో సినిమాటిక్స్ బ్యానర్‌పై కృష్ణ పోతినేని నిర్మాణంలో ఈ సినిమాను భారీ స్థాయిలో ప్రతిష్ఠాత్మకంగా రూపొందించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. రామ్ కెరీర్లోనే అత్యధికంగా దాదాపు రూ.100 కోట్ల వ్యయంతో దీన్ని నిర్మించనున్నట్లు తెలుస్తోంది. అత్యున్నత సాంకేతిక విలువలతో, ఓ విభిన్న నేపథ్యంలో తెరకెక్కించనున్న ఈ సినిమా కోసం జాతీయ స్థాయిలో పేరుగాంచిన టెక్నీషియన్లను ఎంపిక చేసుకున్నారు. జాతీయ అవార్డు గ్రహీత అయిన తిరు ఈ సినిమాకు ఛాయాగ్రాహకుడిగా ఉన్నారు. ఈ చిత్రంలో పోరాట ఘట్టాలకు అత్యంత ప్రాధాన్యం ఉంటుందట. ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని పంచేలా ప్రముఖ యాక్షన్ కొరియోగ్రాఫర్ పీటర్ హెయిన్ నేతృత్వంలో వాటిని చిత్రీకరించనున్నారు. అనుభవజ్ఞుడైన ప్రొడక్షన్ డిజైనర్ ఎ.ఎస్.ప్రకాశ్ ఈ సినిమా కోసం హైదరాబాద్ శివారులో పలు సెట్లను ప్రత్యేకంగా తీర్చిదిద్దుతున్నట్లు సమాచారం.






ఇందులో వీర అనే పాత్రలో రామ్ స్టైలిష్‌గా కనిపించబోతున్నారు. ఆయన పాత్రకు సంబంధించి ఇప్పటికే విడుదల చేసిన లుక్‌కు మంచి స్పందన వచ్చింది. ఈ భారీ చిత్రంలో రామ్ సరసన నటించే నాయికను ఖరారు చేయాల్సి ఉంది. ఆ పాత్ర ఎవరిని వరిస్తుందో చూడాలి.



## తెరుచుకోనున్న డీమాంటీ కాలనీ తలుపులు

అజయ్ జ్ఞానముత్తు దర్శకత్వం వహించిన 'డిమాంటీ కాలనీ' ఫ్రాంచైజీలో భాగంగా తెరకెక్కుతున్న హారర్ థ్రిల్లర్ చిత్రం 'డిమాంటీ కాలనీ 3'. కథానాయకుడు అరుళ్‌నితి, ప్రియాభవానీ శంకర్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. ఈ నేపథ్యంలో చిత్రబృందం ''ఈ ప్రదేశం గురించి ఆలోచిస్తే భయమేస్తుంది, పీడకలలు వస్తాయి. చీకటి కోసం సిద్ధంగా ఉండండి..డిమాంటీ కాలనీ తలుపులు తెరుచుకోబోతున్నాయి' అనే క్యాప్షన్‌తో ఈ చిత్ర విడుదల తేదీని అధికారికంగా సామాజిక మాధ్యమాల్లో ప్రకటించింది. సెప్టెంబరు 11న ప్రేక్షకుల ముందుకు రానున్నట్లు తెలిపింది. అరుళ్ హీరోగా 'డిమాంటీ కాలనీ' సినిమా రెండు భాగాలు బాక్సాఫీస్ వద్ద మంచి విజయం సాధించాయి.




## నా వైపు నుంచి పూర్తి స్వేచ్ఛ ఉంటుంది

**రిషభ్ పంత్ రీ-ఎంట్రీపై కెప్టెన్ అక్షర్ పటేల్**

ఇండియన్ ప్రీమియర్ లీగ్ చరిత్రలోనే ఒక భారీ ట్రేడింగ్ ప్రక్రియ ద్వారా స్టార్ వికెట్ కీపర్ బ్యాటర్ రిషభ్ పంత్ తిరిగి తన పాత ఫ్రాంచైజీ ఢిల్లీ క్యాపిటల్స్ గూటికి చేరుకున్నాడు. లక్నో సూపర్ జెయింట్స్ కెప్టెన్‌గా ఉన్న రిషభ్ పంత్‌ను ఢిల్లీ క్యాపిటల్స్ ట్రేడ్ చేసుకోగా, ప్రతిగా ఢిల్లీకి చెందిన స్టార్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్‌ను లక్నో ఫ్రాంచైజీ దక్కించుకుంది. రూ. 27 కోట్ల రికార్డు ధరతో గతంలో లక్నోకు వెళ్లిన పంత్.. ఇప్పుడు రూ. 15 కోట్ల సవరించిన ఫీజుతో తిరిగి ఢిల్లీలోకి అడుగుపెట్టాడు. మరోవైపు కుల్దీప్ యాదవ్ రూ. 13.50 కోట్ల పాత ధరతోనే లక్నో జట్టులో చేరాడు.




రిషభ్ పంత్ రాకను స్వాగతిస్తూ ఢిల్లీ క్యాపిటల్స్ కెప్టెన్ అక్షర్ పటేల్ ఇన్‌స్టాగ్రామ్‌లో ఒక ప్రత్యేక వీడియోను పంచుకున్నాడు. ఈ సందర్భంగా అక్షర్ మాట్లాడుతూ.. "గతంలో పంత్ ఇక్కడ ఉన్నప్పుడు అతడే నా కెప్టెన్, నన్ను ముందుండి నడిపించాడు. మా మధ్య ఎప్పుడూ 'నేనే కెప్టెన్‌ను, నేను చెప్పిందే వినాలి' అనే భావన లేదు. ఇద్దరం పరస్పర అవగాహనతోనే పనిచేశాం. తను సీనియర్, నేను కూడా సీనియర్ ప్లేయర్‌ను అనే గౌరవం మా మధ్య ఉంది. ఏ పరిస్థితిలో ఎవరు ఎలా రాణించగలరో మాకు బాగా తెలుసు" అని పేర్కొన్నాడు.

పంత్‌పై ఎలాంటి అదనపు ఒత్తిడి ఉండబోదని అక్షర్ స్పష్టం చేశాడు. "ఒక స్నేహితుడిగా, కెప్టెన్‌గా నేను అతనికి చెప్పేది ఒక్కటే.. ఫ్రాంచైజీ నుంచి గానీ, నా నుంచి గానీ ఎలాంటి ఒత్తిడి లేదు. ఢిల్లీ అనేది అతని సొంత ఇల్లు, ఇక్కడే ఎన్నో ఏళ్లు ఆడాడు. కాబట్టి అతనికి నేను కొత్తగా చెప్పాల్సింది ఏమీ లేదు. నా వైపు నుంచి అతనికి మైదానంలో పూర్తి స్వేచ్ఛ ఉంటుంది. ఫామ్ అనేది తాత్కాలికం, క్లాస్ అనేది శాశ్వతం. పంత్ ఆ రెండో రకానికి చెందిన ఆటగాడు. ఎలాంటి ఆందోళన లేకుండా తన సహజసిద్ధమైన ఆటను ఆడుతూ ఆనందించడమే పంత్ ముందున్న లక్ష్యం" అని అక్షర్ పటేల్ ఆ వీడియోలో ముగించాడు. 2016లో ఢిల్లీతోనే ఐపీఎల్ కెరీర్ ప్రారంభించిన పంత్.. రెండు సీజన్ల విరామం తర్వాత మళ్లీ సొంత జట్టులోకి రావడం గమనార్హం.

## మహిళల టీ20 ప్రపంచకప్

**సెమీస్ చేరాలంటే బంగ్లాదేశ్‌పై భారత్ 'గెలవాల్సిందే'!**

మహిళల టీ20 ప్రపంచకప్‌లో భాగంగా గ్రూప్ దశలో గురువారం జరగబోయే అత్యంత కీలకమైన మ్యాచ్‌లో బంగ్లాదేశ్‌తో భారత మహిళల జట్టు తలపడనుంది. ఈ టోర్నమెంట్‌లో ఇప్పటివరకు భారత్ మిశ్రమ ఫలితాలను సాధించింది. పాకిస్తాన్, నెదర్లాండ్స్‌లపై ఘన విజయాలు నమోదు చేసిన హర్మన్‌ప్రీత్ సేన.. సౌతాఫ్రికా చేతిలో ఓటమిని చవిచూసింది. ప్రస్తుతం సెమీఫైనల్ రేసు ఉత్కంఠభరితంగా మారిన నేపథ్యంలో, భారత్ నాకౌట్ చేరాలంటే బంగ్లాదేశ్‌పై ఖచ్చితంగా గెలవాల్సిన పరిస్థితి ఏర్పడింది. నెట్ రన్ రేట్ పరంగా మెరుగైన స్థానంలో ఉన్నప్పటికీ, ఈ మ్యాచ్ ఫలితమే సెమీస్ బెర్తును ఖరారు చేయనుంది.

మరోవైపు ఈ మ్యాచ్‌లో భారత్‌కు గట్టి పోటీనివ్వాలని బంగ్లాదేశ్ జట్టు భావిస్తోంది. ఆ జట్టు కెప్టెన్ నిగార్ సుల్తానా నేతృత్వంలో స్పిన్ బౌలింగ్‌ను నమ్ముకుని భారత బ్యాటర్లను కట్టడి చేయాలని వ్యూహాలు రచిస్తోంది. గత రికార్డుల పరంగా భారత్‌దే పైచేయి అయినప్పటికీ, ఈ మ్యాచ్ ఫలితం సెమీస్ రేసును నిర్ణయించనున్న నేపథ్యంలో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. ఇరు జట్ల మధ్య ఈ కీలక పోరు ఇంగ్లాండ్‌లోని ఓల్డ్ ట్రాఫోర్డ్ వేదికగా భారత కాలమానం ప్రకారం జూన్ 25 సాయంత్రం 7 గంటలకు ప్రారంభం కానుంది.

## సిరీస్ డిసైడర్ వేళ బెన్ స్టోక్స్ కీలక ప్రకటన




**నైట్‌క్లబ్ వివాదంపై జట్టుకు క్షమాపణలు!**

నైట్‌క్లబ్ వివాదం, కర్ఫ్యూ నిబంధనల ఉల్లంఘన కారణంగా ఇంగ్లాండ్ జట్టుకు తాత్కాలికంగా దూరమైన స్టార్ ఆల్‌రౌండర్ బెన్ స్టోక్స్ తిరిగి జట్టులోకి పునరాగమనం చేశాడు. లార్డ్స్ టెస్టులో న్యూజిలాండ్‌పై విజయం సాధించిన అనంతరం లండన్‌లోని ఒక నైట్‌క్లబ్‌లో అర్ధరాత్రి దాటిన తర్వాత కూడా గడపడం (కర్ఫ్యూ నిబంధనలను ఉల్లంఘించడం) వల్ల బెన్ స్టోక్స్, ఫాస్ట్ బౌలర్ గస్ అట్కిన్సన్‌లను రెండో టెస్టు జట్టు నుండి ఇంగ్లాండ్ అండ్ వేల్స్ క్రికెట్ బోర్డు తప్పించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో బుధవారం ట్రెంట్ బ్రిడ్జ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో స్టోక్స్ మొదటిసారి బహిరంగంగా స్పందిస్తూ, తన ప్రవర్తన వల్ల జట్టు ఇబ్బందుల్లో పడినందుకు సహచర ఆటగాళ్లకు క్షమాపణలు చెప్పినట్లు వెల్లడించాడు.

ఒక కెప్టెన్‌గా బాధ్యతాయుతంగా వ్యవహరించడంలో తాను విఫలమయ్యానని, తప్పు చేసినప్పుడు అందరి కళ్లలో కళ్లు పెట్టి క్షమాపణలు చెప్పే ధైర్యం ఉండాలని స్టోక్స్ పేర్కొన్నాడు. "ఈ పరిస్థితి కేవలం నా ఒక్కడినే కాకుండా తాత్కాలిక కెప్టెన్ జో రూట్, మొత్తం జట్టు, మరియు జట్టు వెలుపల ఉన్న సిబ్బందిని సైతం ప్రభావితం చేసింది. ముఖ్యంగా ఆ మ్యాచ్ ద్వారా టెస్ట్ అరంగేట్రం చేసిన యువ ఆటగాళ్లపై కూడా ఇది ప్రభావం చూపింది. అందుకే ఒక కెప్టెన్‌గా నేను చేయాల్సిన మొదటి పని ఇదే. నా తప్పుకు నేను పూర్తి బాధ్యత వహిస్తున్నాను" అని 35 ఏళ్ల స్టోక్స్ భావోద్వేగంగా మాట్లాడాడు. కాగా, స్టోక్స్ లేని లోటు స్పష్టంగా కనిపిస్తూ రెండో టెస్టులో ఇంగ్లాండ్ జట్టు 253 పరుగుల భారీ తేడాతో న్యూజిలాండ్ చేతిలో ఓటమిపాలైంది.

ప్రస్తుతం ఈ వివాదంపై ఈసీబీ, క్రికెట్ రెగ్యులేటర్ జరిపిన విచారణల అనంతరం ఇద్దరు ఆటగాళ్లకు కేవలం లిఖితపూర్వక హెచ్చరికలతో క్లియరెన్స్ లభించింది. దీంతో గురువారం నుండి నాటింగ్‌హామ్‌లో ప్రారంభం కానున్న సిరీస్ డిసైడర్ (మూడో టెస్ట్) మ్యాచ్‌కు వీరిద్దరూ తిరిగి జట్టులోకి వచ్చారు. హెడ్ కోచ్ బ్రెండన్ మెకల్లమ్‌తో తనకు ఎలాంటి విభేదాలు లేవని, తమ మధ్య ఉన్న బంధం కేవలం కోచ్-కెప్టెన్ పరిధిని దాటిన ఒక మంచి స్నేహమని స్టోక్స్ స్పష్టం చేశాడు. ప్రస్తుతం సిరీస్ 1-1తో సమంగా ఉన్నందున, గత రెండు వారాలుగా జరిగిన వివాదాలను పక్కన పెట్టి మూడో టెస్టులో విజయం సాధించి సిరీస్ కైవసం చేసుకోవడంపైనే తన పూర్తి దృష్టి ఉందని ఇంగ్లాండ్ కెప్టెన్ స్పష్టం చేశాడు.




Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com